ఈనాడు గుంటూరు

గురువారం 31 ఆగస్టు 2017 | 16 పేజీలు



అక్టోబరులో సీనియర్ వరల్డ్ ఛాంపియన్ షిప్‌కు ఎంపికై, దేశానికి పతకం తేవాలన్నదే నా లక్ష్యం.

అర్జున పురస్కారం తో..

అందరి ప్రోత్సాహంతో అర్జున

జ్యోతి సురేఖకు ఘన స్వాగతం

తాడేపల్లి, న్యూస్‌టుడే

అంతర్జాతీయ విలువిద్య క్రీడాకారిణి, అర్జున పురస్కార గ్రహీత వెన్నం జ్యోతిసురేఖకు కేఎల్ విశ్వవిద్యాలయం బుధవారం ఘన స్వాగతం పలికింది. విద్యార్థులు, ఆచార్యులు, గన్నవరం విమానాశ్రయం వద్దకు వెళ్లి ఆమెను ఊరేగిస్తూ విశ్వవిద్యాలయానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో జ్యోతి సురేఖ మాట్లాడుతూ అందరి ప్రోత్సాహంతోనే అర్జున దక్కిందన్నారు. తొలుత కేఎల్ ఈఎఫ్ అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు కె.రాజాహరీన్, ఉపకులపతి డాక్టర్ ఎల్ఎస్ఎస్ రెడ్డి ఆమెకు పూల బొకేలు అందజేశారు. రాష్ట్రపతి నుంచి అర్జున పురస్కారాన్ని అందుకున్న జ్యోతిసురేఖ మరిన్ని పతకాలు తేవాలని ఆకాంక్షించారు. ఆమె తమ విద్యార్థిని కావడం గర్వంగా ఉందన్నారు. అనంతరం జ్యోతిసురేఖ తండ్రి సురేంద్ర విలేకరులతో మాట్లాడారు. తన కుమార్తె కేఎల్‌యూలో కంప్యూటర్ ఇంజనీరింగ్ పూర్తిచేశారని, ప్రస్తుతం ఎంబీఏ ఇక్కడే కొనసాగిస్తారన్నారు. ఉపకులపతి మాట్లాతుతూ జ్యోతిసురేఖ అర్జున్ అందుకోవడం తమ విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. కాంపౌండ్ కేటగిరిలో అర్జున అవార్డు దక్కడం దక్షిణ భారతంలోనే తొలిసారన్నారు. నవ్యాంధ్రకూ అర్జున రావడం మొదటిసారన్నారు. 11వ ప్రపంచ విశ్వవిద్యాలయాల విలువిద్య ఛాంపియన్‌షిప్‌లో తను బంగారు పతకం సాధించిందని, ఆమెకు వంద శాతం ఉపకార వేతనం ఇచ్చామని వెల్లడించారు. ముఖ్యమంత్రిని కలవడం జరిగిందని, సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఆయన వెంట ఆచార్యులు డాక్టర్ హబీబుల్లాఖాన్, ఉమామహేశ్వరరావు, హరికిషోర్ తదితరులున్నారు.

ఖజానాకు ఆర్టీసీ కుచ్చుటోపీ!

విధులు వదిలి.. సొంత పనులకు కదిలి..

వసతి గృహ పిల్లలకూ పాసుల జారీ

మాచర్ల డిపో పరిధిలో ఉద్యోగుల లీలలు

న్యూస్‌టుడే, మాచర్ల

రాష్ట్ర విభజన తర్వాత అసలే అప్పులతో సతమతమవుతున్నామని ఇప్పటికీ సీఎం చంద్రబాబు బహిరంగంగా చెబుతున్నారు. ఉన్న బడ్జెట్‌ను ఆచితూచి ఖర్చు పెడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వరంగ సంస్థలే ఖజానాకు చిల్లు పెడుతున్నాయి. అలాంటి సంఘటనలే ప్రగతి చక్రంగా పిలుచుకునే ఆర్టీసీలోని మాచర్ల డిపోలో సాగుతున్నాయని తెలుస్తోంది. తప్పుడు లెక్కలతో ఏటా ప్రభుత్వం నుంచి రూ.లక్షలు దండుకుంటుండడమే కాకుండా నిర్వర్తించాల్సిన విధులు నిర్వర్తించకుండా కొందరు ఉద్యోగులు సొంత పనులు చక్కబెట్టుకుంటున్నారు. ఇందుకు పెద్దఎత్తున మిగతా 15లో



ఈ సందేహం తీరనిది



కొనసాగుతున్న గందరగోళం

అవగాహన లేక వ్యాపారుల ఆందోళన

సహాయ కేంద్రాల్లోనూ లభించని పరిష్కారం

ఈనాడు-గుంటూరు, న్యూస్‌టుడే-పట్నంబజారు

గుంటూరు నగరంలో పట్నంబజారుకు చెందిన సురేష్ కొన్నేళ్లుగా పేపర్‌ప్లేటు, గ్లాసులను టోకుగా విక్రయించే వ్యాపారం చేస్తున్నారు. జీఎస్‌టీ రాకతో వ్యాట్ నుంచి జీఎస్‌టీలోకి మారి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. జూలై నెలలో రూ.11లక్షల సరకును విక్రయించారు. ఇందుకు సంబంధించి తాత్కాలిక రిటర్ను జీఎస్‌టీఆర్--3బీ కింద రిటర్ను దాఖలు చేశారు. అయితే పొరపాటున అమ్మకాలులో చూపించాల్సిన రూ.11లక్షల మొత్తాన్ని కొనుగోలు విభాగం కింద నమోదుచేశారు. వెంటనే రూ.1.10లక్షల పన్ను ఇన్‌పుట్‌గా వచ్చినట్లు నమోదయింది. వాస్తవంగా జూలై నెలలో కొనుగోలు చేసిన సరుకు మిగతా 15లో

స్థలం కేటాయించరేం?

నరసరావుపేటలోని జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం-కాకినాడ(జేఎన్టీయూ-కె) ఇంజినీరింగ్ కళాశాల జిల్లాకే మణిహారం. మరి అలాంటి దానికి స్థల కేటాయింపులో జరుగుతున్న తాత్సారం అటు కళాశాలను, ఇటు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. రెవెన్యూ శాఖాపరంగా అధికారులు అన్ని లాంఛనాలు పూర్తి చేసి సంబంధిత దస్త్రాన్ని జిల్లా పాలనాధికారి కార్యాలయానికి పంపి కూడా చాలా రోజులైంది. అయితే మోక్షం ఎప్పుడు కలుగుతుందనేది ఎవరూ చెప్పలేకపోతుండగా కళాశాల మాత్రం ఇక్కడ కాకపోతే అక్కడ, అక్కడ కాదంటే ఇక్కడ అనే చందాన అద్దె భవనాల్లో నడుస్తోంది.

ఏడాదికిపైగా తాత్సారం

అద్దె భవనాలకు వెంపర్లాట

ఇదీ.. జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల దుస్థితి

సీఎం గారూ.. స్పందించరూ!




ప్రస్తుతం కళాశాల నడుస్తోంది ఇక్కడే..

న్యూస్‌టుడే, నరసరావుపేట

నరసరావుపేటలో గత ఏడాది జూన్ 11న జేఎన్టీయూ-కె కళాశాలను నరసరావుపేటలో ప్రారంభించారు. అంతకుముందు పురపాలక సంఘం శతాబ్ది ఉత్సవాలకు వచ్చినప్పుడు దీనిని నరసరావుపేటకే మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ప్రకటించారు. ఈ అంశాన్ని శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు ప్రతిష్టగా తీసుకొని కళాశాల మంజూరుకు సంబంధించిన జీవోను సాధించుకువచ్చారు. అంతవరకు బాగానే ఉన్నా స్థలం కేటాయింపు విషయంలోనే ప్రభుత్వం వైపు నుంచి స్పందన కనిపించటం లేదు.

84 ఎకరాలు: నరసరావుపేట మండలం కాకాని వద్ద 84 ఎకరాల స్థలాన్ని కళాశాలకు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించగా ఆ మేరకు మండల రెవెన్యూ అధికారులు నివేదిక తయారు చేసి జిల్లా పాలనాధికారికి పంపారు. కళాశాల అధికారులూ తాము భవనాలు నిర్మించేందుకు సిద్ధంగా మిగతా 15లో

ముఖ్యమంత్రి ఆశయం : ఆంధ్రప్రదేశ్‌లో వ్యాయామ అక్షరాస్యతను సాధించి తద్వారా గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులను మెరుగైన క్రీడాకారులుగా తయారు చేసి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలి. వ్యాయామ విద్య నిర్బంధ విద్యగా మార్చి కార్యాచరణ రూపొందించారు. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా చూడాలన్న లక్ష్యంతో రాష్ట్రంలోని 3 వేల పాఠశాలల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలని తలంచారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 13 జిల్లాల్లో క్రీడా ప్రాంగణాల ఏర్పాకు నిధులు మంజూరు చేస్తూ ఉపాధి పథకాన్ని జోడించారు.



ఆటకు గ్రహణం



కారంపూడి ఉన్నత పాఠశాలలో క్రీడా ప్రాంగణానికి ఎంపిక చేసిన ప్రాంతం

అటకెక్కిన ఆట స్థలాల అభివృద్ధి

జిల్లాలో 220 పాఠశాలలు ఎంపిక

ఒక్కో క్రీడా ప్రాంగణ ఏర్పాటుకు ₹ 5 లక్షలు

కారంపూడి, న్యూస్‌టుడే.

ఆసక్తి, సామర్థ్యం ఉన్నా వసతుల లేమి, మెరుగైన శిక్షణ లేక గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులు మరుగున పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనువైన గ్రామాలలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి మెరుగైన క్రీడాకారులను తయారు చేయాలని ప్రాంగణాల అభివృద్ధికి నిధులు కేటాయించింది.. ఇందులో భాగంగా జిల్లాలో 220 గ్రామాలలో క్రీడా ప్రాంగణాలను జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ ఎంపిక చేస్తూ ఒక్కో దాని అభివృద్ధికి ₹ 5 లక్షలను మంజూరు చేస్తూ అనుమతులిచ్చింది. ఈ బాధ్యతలను ఉపాధి పథకం నిధులను వెచ్చించాలంటూ ఆయా మండలాల్లోని సిబ్బందికి ఆదేశాలు జారీ చేసింది.. ఇందుకు ఆగస్టు నెలాఖరును గడువుగా నిర్ణయించినా ఎక్కడా ఒక్క ప్రాంగణం పనులు పూర్తి కాలేదంటేనే అధికారుల పనితీరు అర్థమవుతోంది.

గ్రామ స్థాయిలోనే మెరికలైన క్రీడాకారులను తయారు చేసి వారిని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లి దేశంలోనే ఆంధ్ర రాష్ట్రాన్ని అగ్రపథాన నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాయామ విద్యను ప్రతి పాఠశాలలో నిర్బయంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈక్రమంలోనే పంచాయతీల పరిధిలో 2 ఎకరాల భూములున్న ప్రాంతాలను క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి ఎంపిక చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో 240 దరఖాస్తులు వివిధ గ్రామాల నుంచి అందుకున్న అధికారులు 220 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలున్న ప్రాంగణాలను అభివృద్ధి చేసేందుకు ఎంపిక చేశారు. ఒక్కో దాని అభివృద్ధికి ₹ 5 లక్షల చొప్పున నిధులను కేటాయిస్తూ పనులను ఉపాధి పథకం ద్వారా నిర్వహించాలని ఆదేశాలు అందించారు. దీంతో అభివృద్ధి పనులకు భూమిపూజ మాత్రమే నిర్వహించిన పాలకులు క్రీడా ప్రాంగణాల అభివృద్ధి మాట మరిచారు. మరో పక్క కాలం కరిగి నిర్ణీత సమయం ముగుస్తున్నా అధికారుల్లో చలనం కరవైంది. దీంతో జిల్లాలోని ఒక్కటంటే ఒక్క ప్రాంగణం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందలేదు. 30 నుంచి 40 చోట్ల పనులు జరుగుతున్నట్లు సమాచారం. ఇక మిగిలిన ప్రాంతాలలో కనీసం తట్టమట్టి పోయలేదు.

ఎంపికలే.. అభివృద్ధి లేదు

జిల్లాలో 220 పాఠశాలల్లో క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి ప్రభుత్వం ఉపాధి పథకాన్ని జోడిస్తూ ₹ 11 కోట్లు మంజూరు చేసింది. ముందుగా క్రీడా ప్రాంగణాల్లో చదును వంటి పనులను కూలీలతో చేయించి మిగిలిన పనులను మెటీరియల్‌తో నిర్వహించాల్సి ఉంది. కాని ఏఒక్క మండలానికి సామగ్రి చేరక, వీటి ఏర్పాటుపై విధి, విధానాలు వెలువడలేదు. ఏమేరకు పనులు నిర్వహించాలో తెలియజేయలేదు. మరో పక్క ఎంపిక చేసిన ప్రాంతాలలో ఆగస్టు నెలాఖరుకల్లా పనులు పూర్తి చేయాలని నిబంధనతో ఆయా పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులు ప్రాంగణాలు ఏర్పాటవుతాయన్న ఆనందం ఆవిరవుతోంది.

మండలంలో పరిస్థితి

కారంపూడి మండలంలో కారంపూడి, పెదకొదమగుండ్ల, ఒప్పిచర్ల, మిరియాల గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి ఎంపిక చేశారు. జులై నెలాఖరులో భూమిపూజ నిర్వహించారు. ఇక తర్వాత అభివృద్ధి పనులను గాలికొదిలేశారు. ఇదే పరిస్థితి పల్నాడు ప్రాంతంలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో దర్శనమిస్తోంది. ఉపాధి పథకంలోని కూలీల ద్వారా చేయించే పనులు తక్కువ మొత్తంలో ఉండగా మెటీరియల్ వినియోగమే ఎక్కువ అవసరముంది. ఇందుకు సంబంధించిన పరికరాలు జిల్లా కేంద్రం నుంచి అందక స్థానిక అధికారులు ప్రాంగణాల అభివృద్ధిపై ఆసక్తి చూపటం లేదు.



మొక్కుబడి పనులు జరిగిన ప్రాంతం

ప్రాంగణాల ఏర్పాటు నిరంతర ప్రక్రియ

పంచాయతీలలో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు నిర్ణీత సమయ మంటూ లేదు. అభివృద్ధి కార్యక్రమాలు నిరంతర ప్రక్రియ. ప్రస్తుతం జిల్లాలో అత్యవసరమైన సిమెంట్ రోడ్లు, అంగన్‌వాడీ భవనాలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై దృష్టి సారించాం. క్రీడా ప్రాంగణాల ఏర్పాటులో కూలీల పనులు తక్కువ మొత్తంలో ఉంటాయి. ఇదే క్రమంలో మెటీరియల్ ఎక్కువగా వినియోగించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఆ పరికరాలు అందుబాటులో లేవు. ఈ ఏడాది జిల్లాలో 10 ప్రాంగణాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అవి పూర్తి చేశాక మిగిలిన వాటిపై ఆలోచిస్తాం. **- పులి శ్రీనివాస్, డ్వామా పీడీ**



ఎన్టీఆర్ క్రీడా మైదానంలో సంతకాల సేకరణ చేపడుతున్న ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు

బీమా ప్రీమియంపై జీఎస్టీ ఉపసంహరించాలి

మల్లికార్జునపేట, న్యూస్‌టుడే: పాలసీదారులు చెల్లించే బీమా ప్రీమియంపై 18 శాతం పన్నును ఉపసంహరించాలని కోరుతూ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం ఉదయం స్థానిక బృందావనగార్డెన్స్ ఎన్టీఆర్ క్రీడా మైదానంలో సంతకాల సేకరణ నిర్వహించారు. ప్రీమియం చెల్లించే పాలసీదారులపై పన్ను విధింపు భారం మోపటమే అవుతుందని, దీనిని ఉపసంహరించేందుకు జీఎస్‌టీ కౌన్సిల్ పరిశీలించాలని కోరారు. సేకరించిన సంతకాలను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి పంపనున్నట్లు యూనియన్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే జంగా కృష్ణమూర్తి, ప్రొఫెసర్ ఎం.వెంకటేశ్వరరావు, తెదేపా మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్.లాల్‌వజీర్, ఎల్ఐసీ అధికారులు పి.ప్రభాకర్, వి.నాగార్జునరావు, బి.వై.వి.ఆర్.రెడ్డి, ఉద్యోగుల సంఘం తరపున వి.వి.కె.సురేష్, ఎస్.బంగారుబాబు, ఎం.రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

48 గంటల్లో తప్పిపోయిన బాలల ఆచూకీ

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : గుంటూరులో అదృశ్యమైన బాలలు కోల్‌కతాలో ప్రత్యక్షమయ్యారు. తల్లిదండ్రులను మస్కాకొట్టి ఇంటి నుంచి వెళ్లిపోయిన ఇద్దరు బాలలను పోలీసులు 48 గంటల్లో గుర్తించారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బాలల అదృశ్యం కేసు వివరాలను ఆయన చెప్పారు. గుంటూరు దాసరిపాలెంకు చెందిన 9వ తరగతి విద్యార్థులు విజయకుమార్ (13), చౌడవరంకు చెందిన బిస్వజిత్‌లు (13)లు ఈ నెల 25న రాత్రి 10-30 గంటలకు వినాయకచవితి విగ్రహాలను చూసి వస్తామని చెప్పి ఇంటి నుంచి వచ్చారు. తిరిగి ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు వెతికినా వారి ఆచూకీ లేదు. దీంతో 26వ తేదీన విజయకుమార్ తల్లి సుజాత నల్లపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. డీఎస్పీ బి.శ్రీనివాసరావు, సీఐ శ్రీనివాస్, హెచ్‌సీ విజయబాబు, పీసీ షరీఫ్, ఐటీకోర్ పీసీ బాలాజీలు బాలల కోసం గాలింపులు చేపట్టారు. ఈ ఇద్దరిలో సర్వజిత్ వద్ద సెల్‌ఫోన్ ఉందని, విజయకుమార్ వద్ద రూ.1500లు నగదు ఉన్ననట్లు తల్లిదండ్రులు పోలీసులకు తెలిపారు. వారు సెల్‌ఫోన్ కాల్‌డేటా ఆధారంగా పరిశీలిస్తే వారు కోల్‌కతాలో ఉన్నట్లు తేలింది. వీరిద్దరికి గౌతమ్‌తో స్నేహితుడు ఉన్నాడు. ఆ బాలుడు ప్రస్తుతం కోల్‌కతాలో ఉంటున్నాడు. రోజూ సర్వజిత్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ కోల్‌కతాకు రమ్మని చెప్పేవాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు గుంటూరులో ఉన్న గౌతం తండ్రి సుధీర్‌ను తీసుకొని పోలీసు బృందాలు కోల్‌కతాకు వెళ్లారు. అక్కడ భవానీపూర్, జగ్గుబజార్‌లో స్నేహితుడు గౌతంతో కలిసి గదిలో ఉన్నట్లు గుర్తించి వారి పట్టుకున్నారు. బుధవారం గుంటూరు తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. సమావేశంలో ఏఎస్పీ సుబ్బరాయుడు, డీఎస్పీ శ్రీనివాసరావు, ఎస్సై అమీర్ పాల్గొన్నారు.

పారదర్శకంగా సేవలందించేందుకే ఈ-నామ్

మిర్చియార్డు, న్యూస్‌టుడే: రైతులకు పారదర్శకంగా సేవలు అందించేందుకే ప్రభుత్వం ఈ-నామ్‌ను ప్రవేశపెట్టిందని ఈ-నామ్ ఏపీ మేనేజర్ చంద్రశేఖర్ తెలిపారు. మిర్చియార్డులోని సమావేశ మందిరంలో యార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావు అధ్యక్షతన ఈ-నామ్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ-నామ్ ద్వారా మిర్చి క్రయవిక్రయాలు జరిగే తీరును చంద్రశేఖర్ స్లైడ్స్ ద్వారా వివరించారు. దేశవ్యాప్తంగా 7,320 మార్కెట్ యార్డులు ఉన్నాయని, ఇందులో 5085 యార్డులను ఈ-నామ్ కిందకు తీసుకువచ్చామన్నారు. రాష్ట్రంలో 22 మార్కెట్ యార్డుల్లో దీనిని ప్రవేశపెట్టగా గుంటూరు జిల్లాలో నాలుగు మార్కెట్ యార్డుల్లో ప్రవేశపెడుతున్నామని వెల్లడించారు. కొనుగోలుదారులు దేశవ్యాప్తంగా ఏ మార్కెట్ యార్డులో అయినా మిర్చిని ఆన్‌లైన్ ద్వారా వేలం వేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. వ్యాపారులు అన్ని మార్కెట్లలో చెల్లుబాటయ్యేలా బుక్ లైసెన్స్ విధానం అమలవుతుందన్నారు. నాణ్యతను పరిశీలించేందుకు ప్రయోగశాలలు ఏర్పాటు చేస్తారని, దీనివల్ల ఎగుమతులు మరింతగా పెరిగే అవకాశం ఉంటుదని తెలియజేశారు. మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ గుంటూరు మిర్చియార్డును మోడల్ మార్కెట్‌గా ప్రకటించారని తెలిపారు. జిల్లాలో గుంటూరు, దుగ్గిరాల, తెనాలి, పిడుగురాళ్ళ యార్డుల్లో ఈ-నామ్‌ను ప్రభుత్వం ప్రవేశపెడుతుందన్నారు. ఎగుమతి, దిగుమతి వ్యాపారులు ఈ-నామ్‌కు సహకరించాల్సిందేనని స్పష్టం చేశారు. వ్యాపారుల ఏకఛత్రాధిపత్యం తగ్గుతుందని, మార్కెట్ ఫీజు ఒకేచోట వసూలు చేస్తారని వివరించారు. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరక్టర్ శ్రీనివాసరావు, కార్యదర్శి దివాకర్, వైస్‌ఛైర్మన్ కొత్తూరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డీసీ రాజాబాబు

జీఎస్టీ విధానంపై తెలుగులో పుస్తకం

పట్నంబజారు, న్యూస్‌టుడే: జీఎస్టీ పన్నుల విధానంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని వాణిజ్యపన్నుల శాఖ గుంటూరు-1 డిప్యూటీ కమిషనర్ రాజాబాబు అన్నారు. జిన్నాటవర్ సెంటర్‌లోని ఆశాఖ కార్యాలయంలో బుధవారం అనంతపురం డివిజన్ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ సిద్ధార్థి సుభాష్ తెలుగులోకి అనువదించిన జీఎస్టీ ట్యాక్స్ పుస్తకాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజాబాబు మాట్లాడుతూ నూతనంగా అమలులోకి వచ్చిన ఈ విధానంపై వ్యాపారవర్గాల్లో సరైన అవగాహన లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తెలుగులోకి అనువదించిన ఈ పుస్తకం వల్ల వ్యాపారవర్గాలకు ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. గుంటూరు-2 డిప్యూటీ కమిషనర్ రాంబాబు మాట్లాడుతూ వ్యాపారవర్గాల్లో అధికశాతం మంది ప్రాథమిక స్థాయి చదువులేనని వారు రిటర్న్స్‌ను ఏ ఫారాల్లో పూరించాలి..? వాటిని ఆన్‌లైన్‌లో ఏ విధంగా దాఖలు పరచాలి..? అనే విషయాలపై అవగాహన లేక ఇక్కట్లకు గురవుతున్నారన్నారు. తెలుగులోకి అనువదించిన ఈ పుస్తకం ద్వారా రిటర్న్స్ దాఖలు పరిచే విధానం తేలికవుతుందన్నారు. జీఎస్టీలో ఉన్న సందేహాల్ని తీర్చుకొనేందుకు ఇప్పటికే సి.టి.శాఖ కార్యాలయంలో ప్రత్యేక సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. తెలుగులోకి అనువదించిన పుస్తకాన్ని సైతం వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆశాఖ అధికారులు ప్రకాశరావు, నీరజ తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో సెప్టెంబర్ 17న డైవర్సీ/విడో/విడోవర్ వధూవరుల వివాహ పరిచయ వేదిక

డైవర్సీ/విడో/విడోవర్ కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడుపెళ్లిపందిరి.నెట్ మచిలీపట్నంలో సెప్టెంబర్ 17న పరిచయ వేదిక నిర్వహిస్తుంది.

వేదిక : హోటల్ ఆర్.కె. ప్యారడైజ్, బస్టాండ్ ఎదురుగా, మచిలీపట్నం.

వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం.

వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును.

ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నెంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.

ఈనాడుపెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ. 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును.

పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.

రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ. 1900/-.

రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునపుడు వధువు/వరుడుల ఐ.డి.ప్రూఫ్ (ఆధార్ కార్డ్/పాస్‌పోర్ట్/డ్రైవింగ్ లైసెన్స్/ఓటర్ కార్డ్) తీసుకురావాలి.

ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొనేవారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేది : 07-09-2017.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు 40-5/6-8/1, ఇబ్రాయిల్‌పేట, 1వ లైను, పి అండ్ టి క్వార్టర్స్ ఎదురుగా, విజయవాడ. ఫోన్స్ : 9100058128, 8008003509, 0866-2494979, గుంటూరు : 9100058125, 8008551137, కాకినాడ : 8008550135, భీమవరం : 8008550136, తాడేపల్లిగూడెం : 8008551136, ఏలూరు : 7995002796, ఒంగోలు : 8008550216, రాజమహేంద్రవరం : 8008551135.

వరుడు లేదా వధువులకు సంబంధించిన కార్డ్ సైజ్ ఫోటో తప్పక వెంట తీసుకురావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరువారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజీలు కూడా లభ్యమవుతాయి.

రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు.
www.eenadupellipandiri.net

భూ సమీకరణతో అదనపు పరిహారం చెల్లింపు



మాట్లాడుతున్న కలెక్టరు కోన శశిధర్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి భూ సమీకరణ విధానంలో ప్రభుత్వం భూములు తీసుకున్న రైతులకు అదనపు పరిహారం చెల్లిస్తుందని జిల్లా కలెక్టరు కోన శశిధర్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సీఆర్‌డీఏ రూపొందించిన రాజధాని ప్రాంత మాస్టర్ ప్లాన్ పరిధిలోని లింగాయపాలెం, కొండమరాజుపాలెం, పెనుమాక గ్రామాల్లో స్వచ్ఛంధ భూసేకరణకు అంగీకరించని రైతుల భూములను సేకరించటంపై సీఆర్‌డీఏ అధికారులు, గ్రామ కమిటీల సభ్యులతో సమీక్షించారు. కలెక్టరు మాట్లాడుతూ స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతులకు ఏ రాష్ట్రంలో లేని విధంగా భూసేకరణ చట్టం కంటే అధిక లబ్ధి చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించిన విషయాన్ని రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. న్యాయమైన నష్ట పరిహారం పొందే హక్కు, పారదర్శకమైన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపన చట్టం-2013 ప్రకారం నిర్వాసితులకు పరిహారం చెల్లిస్తామని వివరించారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టరు క్రితికా శుక్ల, ట్రైనీ కలెక్టరు స్వప్నిల్, అధికారులు పాల్గొన్నారు.

పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం : రూరల్ ఎస్పీ

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : పోలీసు శాఖలో పనిచేస్తూ మృతి చెందినవారి కుటుంబాలకు ఎటువంటి ఆపద వచ్చినా అధికారులుగా తాము అండగా ఉంటామని రూరల్ ఎస్పీ అప్పలనాయుడు అన్నారు. ఏఎస్సైగా పనిచేసిన సయ్యద్ ఇస్మాయిల్ గత యేడాది జూన్ 1వ తేదీన అనారోగ్యంతో మృతి చెందారు. అతనికి భద్రతా పథకం కింద రూ.4 లక్షల నగదు మంజూరయ్యాయి. బుధవారం ఎస్పీ తన కార్యాలయంలో మృతుని కుటుంబ సభ్యులకు రూ. ఈ చెక్కును అందజేశారు. డీఎస్పీ సీహెచ్ శ్రీనివాసరావు, పోలీసు అసోసియేషన్ రూరల్ అధ్యక్షులు పూర్ణచంద్రరావు, డీపీఓ ఉద్యోగి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న రూరల్ ఎస్పీ అప్పలనాయుడు

జీఎస్‌టీ అమలుతో ప్రజలకు మేలు

అరండల్‌పేట(గుంటూరు), న్యూస్‌టుడే: దశాబ్దాల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్న పన్నుల విధానం పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు, వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యల నుంచి ఏకీకృత పన్నుల విధానం అమలు ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని సహాయ కమిషనర్ ఆఫ్ సెంట్రల్ ట్యాక్స్ వి.నాగేంద్రరావు తెలిపారు. స్థానిక అరండల్‌పేటలోని చిల్లీస్ సమావేశ మందిరంలో ఏపీఎస్‌పీడీసీఎల్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'అవేర్‌నెస్ అండ్ ఔట్‌రీచ్ ప్రోగ్రామ్ ఆన్ జీఎస్‌టీ' అనే అంశంపై బుధవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వి.నాగేంద్రరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వం పన్నులపై తిరిగి పన్నులు విధించే అలవాటు నూతన జీఎస్‌టీ పన్ను విధానం స్వస్తి పలికిందన్నారు. రూ.20 లక్షల వ్యాపార పరిధి దాటిన ప్రతి ఒక్కరు జీఎస్‌టీ లైసెన్స్ తీసుకోవాల్సి ఉంటుందని, ప్రభుత్వ పనులు చేసే కాంట్రాక్టర్లకు టీడీఎస్ పన్ను చెల్లించాల్సి ఉంటుందన్నారు. జీఎస్‌టీ చట్టంలోని సెక్షన్ 35, 36 ప్రకారం లెడ్జర్లు రోజువారి ఖాతా పుస్తకాలు నిర్వహించాల్సి వస్తుందని వివరించారు. వినియోగదారులు జీఎస్‌టీ చట్టాలను మరింత పూర్తి స్థాయిలో అర్థం చేసుకునే వరకు తమ అధికారులు అవగాహన కల్పిస్తారని తెలిపారు. డివిజన్ స్థాయిలో సేవా కేంద్రాలు ఏర్పాటు చేశామని, వారి ద్వారా కావాల్సిన సమాచారాన్ని నేరుగా పొందవచ్చని, లేదా ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. ఏపీఎస్‌పీడీసీఎల్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ సంక్షేమ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఆనంద్‌రావు మాట్లాడుతూ కేంద్రపన్నుల విధానం అమలులోకి వచ్చి రెండు నెలలు గడిచినా విద్యుత్తు శాఖ అధికారులు తమకు సరైన అవగాహన కల్పించలేకపోయారని, జిల్లా శాఖ నాయకత్వం చొరవ తీసుకుని అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. సభకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వి.నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. సెంట్రల్ ట్యాక్స్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు ఎల్‌వీఎల్ సుధీర్‌బాబు, ప్రధాన కార్యదర్శి వి.సత్యనారాయణ, కె.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వి.నాగేంద్రరావు

ఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు దరఖాస్తు

జిల్లాపరిషత్తు(గుంటూరు): భారత రైల్వేశాఖ రైల్వే ప్రొటక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) కానిస్టేబుల్ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తుందని జిల్లా యువజన సేవలు-శిక్షణ ఉపాధిక కల్పన సంస్థ సీఈవో హబీబ్‌బాషా ప్రకటనలో తెలిపారు. 19,952 పోస్టులకు ప్రకటన విడుదల చేసిందన్నారు. అభ్యర్థులు పదో తరగతి ఉత్తీర్ణులై 1, జులై 2017 నాటికి వయసు 18-25 ఏళ్ల మధ్య ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 5, ఓబీసీ అభ్యర్థులకు 3ఏళ్ల సడలింపు ఉంటుందన్నారు. ఇతర వివరాలు www.indianrailways.gov.in వెబ్‌సైట్‌లో ఉన్నాయన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను అక్టోబరు 14 లోపు పంపాలని సూచించారు. అభ్యర్థులను రాత పరీక్ష, శారీరక దారుఢ్య, మౌఖిక, వైద్య పరీక్షలు నిర్వహించి ఎంపిక చేస్తారని వివరించారు.

పాలిటెక్నిక్ కోర్సుల కౌన్సెలింగ్‌లో 750 సీట్ల భర్తీ

జిల్లాపరిషత్తు(గుంటూరు): వ్యవసాయ విద్య పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహిస్తున్న రెండో విడత కౌన్సెలింగ్‌లో 750 సీట్లు భర్తీ అయ్యాయని ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలిటెక్నిక్ కోర్సుల సమన్వయకర్త డాక్టరు సునీల్‌కుమార్‌బాబు తెలిపారు. బుధవారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాం ఫాం ఆడిటోరియంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆంధ్రా, శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయాల పరిధిలోని విద్యార్థులు, స్థానికేతర విద్యార్థులు హాజరయ్యారు. ఇంకా 150 సీట్లు మాత్రమే మిగిలాయని సునీల్‌కుమార్‌బాబు వెల్లడించారు.

సమన్వయంతో లక్ష్యాలను పూర్తి చేయాలి

ఏపీఎంఐపీ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ పద్మావతి



మాట్లాడుతున్న ఏపీఎంఐపీ జిల్లా పీడీ పద్మావతి

వినుకొండ, న్యూస్‌టుడే: క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఈ ఏడాది వినుకొండ నియోజకవర్గంలో రెండు వేల ఎకరాలలో పండ్లతోటలు వేయించాలని ఏపీఎంఐపీ జిల్లా ఉపసంచాలకులు పద్మావతి చెప్పారు. వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో బుధవారం ఏపీఎంఐపీ, ఉద్యాన, డ్వామా, వెలుగు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు కేవలం 0.80 ఎకరాల్లో మాత్రమే మొక్కలు నాటారని ఇంత తక్కువగా ఉండటానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. వెలుగు ద్వారా కాకుండా సొంతంగా మొక్కలు తెచ్చుకునేందుకు రైతులు ఇష్టపడుతున్నారని ఎంపీఈఓలు చెప్పగా ఉద్యానశాఖ గుర్తించిన నర్సరీలలో మొక్కలు తెచ్చుకుంటే పొలం యజమానికి నేరుగా డబ్బు చెల్లిస్తామని వెలుగు ఏరియా కోఆర్డినేటర్ హనుమానాయక్ తెలిపారు. గ్రామంలో జాబ్‌కార్డు ఉన్న వారితో పొలంలో గుంతలు తీయించుకోవాలని కోరారు. నియోజకవర్గంలో పండ్లమొక్కలు వేసుకునేందుకు పేర్లు రిజిస్టర్ చేయించుకున్న 1500 మంది రైతులకు సన్న,చిన్నకారు రైతు సర్టిఫికెట్‌లు ఇవ్వకపోవడంతో ఏపీఎంఐపీలో వారి పేర్లు నమోదు కాలేదని సిబ్బంది తెలిపారు. ఈ అంశం ఎమ్మెల్యే దృష్టికి తేవాలని అధికారులు నిర్ణయించారు. ఉద్యానశాఖ ఎంపీఈఓలు చొరవ తీసుకుని గ్రామాల వారీగా తిరిగి అన్నిశాఖల సిబ్బందిని సమన్వయం చేసుకోవాలని పీడీ ఆదేశించారు. సెప్టెంబర్ ఆఖరుకు లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో ఏపీఎంఐపీ ఏపీడీ చంద్రబాబు, ఉద్యానశాఖాధికారి దయాకర్‌బాబు ఏఐడీసీ రవికిరణ్ ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

సూదిమందు ఇవ్వడంలో నిర్లక్ష్యం.. బాలుడికి అనారోగ్యం

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: సూదిమందు వేయడంలో నిర్లక్ష్యం వల్ల ఓ బాలుడికి తీవ్ర అనారోగ్యం బారిన పడాల్సిన దుస్థితి ఏర్పడింది. గత నెల రోజుల్లో ఇటువంటివి వరుసగా సర్వజనాసుపత్రికి మూడు కేసులు రావడం గమనార్హం. ప్లాస్టిక్ సర్జరీ విభాగం సహాయ ఆచార్యులు సుమితా శంకర్ వారికి మెరుగైన చికిత్స అందజేయడం వల్ల పూర్తి స్వస్థత చేకూరింది. ఆమె తెలిపిన వివరాలివే.. గుంటూరు నగరానికే చెందిన అబ్దుల్ రహీమ్‌కు ఇటీవల జ్వరం రావడంతో అతని ఇంటి వద్దే సూదిమందు వేయించుకున్నాడు. ఆ తర్వాత అక్కడ గడ్డ ఏర్పడింది. అనంతరం పుండు ఏర్పడి చీము తయారైంది. నిర్లక్ష్యం చేయడంతో పుండు చుట్టూ ఉండే కణజాలం(టిష్యూ) కుళ్లిపోయి గ్యాంగ్రిన్‌గా మారింది. వినుకొండ సమీపంలోని నూజెండ్ల గ్రామానికి చెందిన రామయ్య, మరో గ్రామానికి చెందిన మస్తాన్‌వలీలు ఇదే రకమైన సమస్యతో వచ్చారని తెలిపారు. వీరంతా ఇన్ఫెక్షన్ అదుపులోకి రాక, ఇబ్బందిగా మారిన పరిస్థితుల్లో జీజీహెచ్‌కు వచ్చారని తెలిపారు. వారిని వార్డులో చేర్చుకుని చికిత్స అందించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆ పుండుకు శరీరంలోని ఇతర భాగం నుంచి సేకరించిన కండరం ముక్కను తీసుకొచ్చి అతికించినట్లు తెలిపారు. సూదిమందు రకాన్ని బట్టి కండరంలోకి, కండరంపైకి ఇలా రకరకాలుగా ఇవ్వాల్సి ఉంటుందన్నారు. దీనికి ఎంతో అనుభవం అవసరమన్నారు. అదేవిధంగా స్టెరైల్ చేసిన సూదులు వాడకపోయినా, నాణ్యమైనవి కాకపోయినా, చేసే వ్యక్తి చేతులు పరిశుభ్రంగా లేకపోయినా ఇటువంటి సమస్యలే వస్తాయన్నారు. అందువల్ల సూదిమందు వేయించుకునే ముందు వారికి సరైన అనుభవం ఉందో లేదో తెలుసుకోవడం చాలా ముఖ్యమన్నారు. సూదిమందు వేయించుకున్న తర్వాత ఏదైనా గడ్డ, వాపు కనిపిస్తే వెంటనే నిపుణులైన వైద్యుల సలహాలు, సూచనలతో చికిత్స పొందితే ఇటువంటి సమస్యలు రాకుండా నివారించవచ్చన్నారు.



జీజీహెచ్‌లో బాలుడు

మాచర్ల

సాగర్ నీటిమట్టం 500.00 అడుగులు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే : నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం మంగళవారం 500.00 అడుగులకు చేరింది. ఇది 115.31 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 800 క్యూసెక్కులు వదులుతున్నారు. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి 800 క్యూసెక్కులు చేరుతోంది. శ్రీశైలం నీటిమట్టం 786.00 అడుగులకు పెరిగింది. ఇది 22.54 టీఎంసీలకు సమానం. జూరాల, రోజా నుంచి వచ్చే నీటిచేరిక పూర్తిగా నిలిచింది.

సస్యరక్షణ చర్యలపై అవగాహన

అడిగొప్పల (దుర్గి), న్యూస్‌టుడే : మండల పరిధిలోని అడిగొప్పలలో బుధవారం పంచాయతీ కార్యాలయం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. కార్యక్రమంలో ఆ శాఖ ఏడీఏ కబ్బిరెడ్డి రైతులకు పత్తి పంటలో సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం పత్తి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. మండల వ్యవసాయ అధికారిణి ఎమ్.సంధ్యారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

వంతెన ఉన్నా ప్రయోజనం సున్నా

రహదారి వేయక అలంకారం

ఏళ్ల తరబడి పూర్తికాని పనులు

మాచర్ల, న్యూస్‌టుడే

ఒకటి, రెండు కాదు.. ఏకంగా ఐదేళ్లుగా పనులు చేసినా ఆ వంతెన అలంకారంగా మారింది. నిధులు కరిగినా ఉపయోగం లేదు. పట్టణంలోని చంద్రవంక వాగుపై రూ.1.40 కోట్లతో వంతెన నిర్మించినా దానికి రెండువైపులా అప్రోచ్ రోడ్డు వేయలేదు. మరోవైపు నివాస ప్రాంతాల వైపు పనులు చేసిన ప్రాంతంపై కోర్టులో కేసులు నడిచి పరిష్కరించుకున్నారు. రహదారి ఏర్పాటుకు రూ.70 లక్షలు అవసరం. ఇవి మంజూరైతే పనులు జరిగి వంతెన అందుబాటులోకి వస్తుంది. పట్టణంలో నెహ్రూనగర్ వైపు వెళ్లేందుకు సురక్షిత రహదారి ఏర్పడుతుంది. 4 వార్డుల ప్రజల రాకపోకలకు వెసులుబాటు లభించనుంది.



చంద్రవంక వాగుపై నిర్మించిన వంతెన ఇదే

ఈ పనులకు 2012లో పనులకు శ్రీకారం చుట్టారు. నిర్ణీత సమయంలోపు పూర్తి చేయలేదు. 2015లో వంతెన అందుబాటులోకి రావాలి. అయితే సమయం ముగియడం, నిధులు చాలక అలాగే ఉంచారు. శ్రీశైలం ఐటీడీఏ కింద గిరిజనులకు సౌకర్యం పేరుతో ఈ పనులకు శ్రీకారం చుట్టారు. వంతెన నుంచి నెహ్రూనగర్ వైపు అప్రోచ్ రోడ్డు వేసే విషయంలో అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. కొందరు



అప్రోచ్ రహదారి వేయాల్సిన ప్రాంతం

కోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం అప్రోచ్ రహదారి వేసేందుకు రూ.70 లక్షలతో అధికారులు ప్రతిపాదనలు పంపారు. ఇవి వస్తేనే పనులు చేపట్టేందుకు అవకాశం ఉంటుంది. ఈ పనులు పూర్తయితే 1,2,3,29 వార్డుల ప్రజలు రాకపోకలు సాగించవచ్చు. రెండేళ్లుగా అప్రోచ్ రోడ్డు కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. ప్రస్తుతం తాత్కాలిక రహదారిపై రాకపోకలు సాగుతున్నాయి. వర్షాలు వస్తే దీనిపైనే రాకపోకలు నిలిచి పోవాల్సిందే. శివారు కాలనీలకు తాగునీటి తరలించే ట్యాంకర్లు ప్రమాదాలు మధ్య రాకపోలకు సాగించాల్సిందే.

స్వచ్ఛభారత్ లక్ష్యసాధనకు కృషి



మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి

మాచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే : గ్రామాల్లో స్వచ్ఛభారత్ లక్ష్యాలను చేరుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి కోరారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణంలో జాప్యం అవుతోందని, ప్రజలకు స్వచ్ఛభారత్ ఆవశ్యకతను వివరించి వందశాతం లక్ష్యాలు చేరేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నవత, పంచాయతీ కార్యదర్శులు సుబ్బారావు, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, మల్లికార్జునరావు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాస మెరుగుతో ఉన్నత స్థానం



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ వెంకట్రామయ్య

మాచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే : యువత విద్యార్థి దశలోనే తమ వ్యక్తిత్వ వికాస మెరుగుదల చర్యలతో జీవితంతో ఉన్నత స్థానాలకు చేరుతారని ఎస్వీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వై.వెంకట్రామయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్వీఆర్ డిగ్రీ కళాశాలలో ఏపీఎస్ఎస్‌డీసీ సంస్థ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం, సమాచార మెలకువలు అంశాలపై నిర్వహించిన శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. చదువులు అయిపోయాక కొలువుల సాధనలో ఈ శిక్షణ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. శిక్షకుడు కుషాల్ ఘోష్ పలు అంశాలను ప్రొజెక్టర్‌పై చూపుతూ వివరించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పాతూరి శ్రీనివాసరావు, అజేయ్‌చౌదరి, సతీష్, రమేశ్ పాల్గొన్నారు.

మహా లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న జడ్జి సులోచనరాణి

మాచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే : సెప్టెంబర్ 9న మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో నిర్వహించే మహా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తి సులోచనారాణి కోరారు. బుధవారం కోర్టులో న్యాయవాదులు, పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. రాజీ పడే కేసులు ఉంటే వాటిపై అవగాహన కల్పించి లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునేలా చూడాలని ఆమె సూచించారు. సమావేశంలో అర్బన్, గ్రామీణ సీఐలు కైలాష్‌నాథ్, శివశంకర్, ఎస్ఐలు లోకేశ్వరరావు, సుబ్బనాయుడు, రవికృష్ణ, వాసు, ఏజీపీ గాదె వెంకటేశ్వర్లు, న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు గొర్రె వెంకటేశ్వర్లు, శీలం వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, నాగిరెడ్డి, కెనడి, గట్ల సత్యనారాయణరెడ్డి, కేళం శ్రీనివాసరావు, గాలీబ్ పాల్గొన్నారు.

సరకుల పంపిణీలో లోపాలొద్దు

మాచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే : పేదలకు అందించే సరకుల్లో లోపాలు లేకుండా చూడాలని తహశీల్దారు వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో నిర్వహించిన ఆహార సలహా సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి నెలా సరకులు రేషన్ డీలర్లు ఎంఎల్ఎస్ పాయింట్‌కు వెళ్లి తెచ్చుకోవాలని, ఈ పాస్ యంత్రం ద్వారా పంపిణీ చేస్తారని చెప్పారు. కిరోసిన్ సరఫరా లేనందున దీపం పథకం ద్వారా తెల్లకార్డు ఉన్న పేదలు గ్యాస్ కనెక్షన్ కోసం అర్జీ పెట్టుకోవాలన్నారు. సమావేశంలో సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు గోపిరెడ్డి, సీఎస్‌డీటీ ఆజాద్, సభ్యులు రవి, మాధవి పాల్గొన్నారు.

విద్యార్థినులకు దంత వైద్య పరీక్షలు

మాచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే : లయన్స్ క్లబ్ ఆఫ్ పల్నాడు ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులకు ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. తెదేపా నియోజకవర్గ బాధ్యుడు కొమ్మారెడ్డి చలమారెడ్డి శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. పేదలకు సాయం అందించడంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పల్నాడు చేస్తున్న సేవ ప్రశంసనీయమన్నారు. విద్యార్థినులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఓరుగంటి చెన్నకేశవరావు, జేబీ ఉల్లా, ముల్లా శ్రీనివాస్ యాదవ్, కంభంపాటి అనిల్, వేముల దుర్గారావు, పార్వతి, శ్రీనివాసరావు, రంగాసత్యం, పాఠశాల హెచ్ఎం ఐవీ నాగమణి, గాలీబ్, నాగార్జునరాజు పాల్గొన్నారు.



పరీక్షలు చేస్తున్న వైద్యులు

శాఖా గ్రంథాలయం ప్రారంభం



గ్రంథాలయం ప్రారంభిస్తున్న సర్పంచి చినరాములు

అడిగొప్పల (దుర్గి), న్యూస్‌టుడే : మండల పరిధిలోని అడిగొప్పల గ్రామానికి జిల్లా గ్రంథాలయ సంస్థ శాఖా గ్రంథాలయాన్ని మంజూరు చేసింది. బుధవారం స్థానిక ఎస్సీకాలనీలో ఓ గృహాన్ని అద్దెకు తీసుకుని నడిపేందుకు గ్రామస్థులు ముందుకు రాగా.. బుధవారం సర్పంచి వలపా చినరాములు దీన్ని ప్రారంభించారు. ఇక నుంచి దినపత్రికలు, వారపత్రికలు అందుబాటులో ఉంటాయని, అవసరమైనవి దుర్గి గ్రంథాలయం నుంచి తీసుకు వస్తారని సర్పంచి పేర్కొన్నారు. విద్యావంతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మేకల సురేష్‌ను పర్యవేక్షకునిగా నియమించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు మేకల శిరీష, గ్రామపెద్దలు బండ్ల బ్రహ్మయ్య, మేకల అనిల్, మేకల దాసు, మోటమర్రి శివయ్య పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటుపరం చేయవద్దు

రెంటచింతల, న్యూస్‌టుడే : మధ్యాహ్న భోజనం పథకం అమలు బాధ్యతను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడాన్ని సీఐటీయూ వ్యతిరేకిస్తోందని మండల కార్యదర్శి తిక్కా నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్రంలో 19,794 పాఠశాల్లో 15,41,172 మంది పిల్లలకు భోజనం అందించే బాధ్యత 25 వేల డ్వాక్రా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిందన్నారు. వీరిని తొలగిస్తే మహిళల ఉపాధికి గండి పడుతుందన్నారు. నెలకు రూ.1000 జీతం సరిపోనప్పటికీ మహిళలు సకాలంలో వంట తయారు చేసి చిన్నారులకు వడ్డిస్తున్నారని, వీరి స్థానంలో ప్రైవేటు వ్యక్తులు వస్తే వేడి భోజనం సరఫరా కాదన్నారు. అందువల్ల ప్రభుత్వ పథకాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలనే ఆలోచన మానుకోకపోతే సీఐటీయూ పోరాడుతుందని చెప్పారు.

'ధరలు పెంచారు'

రెంటచింతల : ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు పెంచేందుకు ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసే నిర్వాహకులకు ఇచ్చే ధరలు పెంచుతూ బుధవారం విద్యాశాఖ నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు స్థానిక ఎంఈఓ గంధ్రకోట వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రాథమిక పాఠశాలలకు ఒక్కో విద్యార్థికి రూ.4.13, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల వారికి రూ.6.18 చొప్పున ఇస్తారని వెల్లడించారు. ఇప్పటికే వంట గదుల నిర్మాణం, గ్యాస్, కోడిగుడ్డు, బియ్యం సరఫరా చేయటంతో పథకం అమలులో ఉన్న ఆటంకాలన్నీ తొలగినట్లేనని నిర్వాహకులు భావిస్తున్నారు.

సినిమాలు

వెంకటేశ్వర- వివేకం
నాగార్జున - అర్జున్‌రెడ్డి
శ్రీరామా - పైసావసూల్

ధరవరలు

పట్టణంలో కూరగాయల ధరలు(నిన్నటివి) : కిలో.రూ.: టామోటా 40, బంగాళాదుంప 15, వంకాయ 30, క్యాబేజీ 40, బెండకాయ 20, దొండకాయ 20, కాకర 15, దోసకాయ 20, పచ్చిమిర్చి 20, గోరుచిక్కుడు 15, బీరకాయ 10, క్యారెట్ 80, బీట్‌రూట్ 100, ఉల్లిగడ్డలు 30, అల్లం(కేజీ)40, వెల్లుల్లి 70, సొరకాయ(ఒక్కటి)20, మునగకాయ(ఒక్కటి)5, ఆకుకూరలు (కట్ట-రూ.) పాలకూర 5, పెరుగుతోటకూర 5, కొయ్యతోట కూర 5, గోంగూర 5, కొత్తిమీర 10, పొదిన 10, చుక్కకూర 5 : మాంసం ధరలు(కేజీ-రూ.) చికెన్ 140, చికెన్ స్కిన్‌లెస్ 160, పొట్టేలు మాంసం 460, మేకపోతు 450, చేప 160, కోడిగుడ్డు సుమారు రూ.5. **-న్యూస్‌టుడే, మాచర్ల గ్రామీణ**

మాచర్ల

భూ సమస్యల పరిష్కారానికే గ్రామసభ

రెంటాల (రెంటచింతల), న్యూస్‌టుడే : గ్రామాలలో వివాదాలకు మూలమైన భూ సమస్యల పరిష్కారానికే గ్రామ సభ ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ జి.లెవీ అన్నారు. బుధవారం రెంటాలలో నిర్వహించిన రైతుసేవలో రెవెన్యూ శాఖ సదస్సులో ఆయన పాల్గొన్నారు. పది మంది అన్నదాతల నుంచి అర్జీలు స్వీకరించినట్లు వెల్లడించారు. అందులో ఐదు చుక్కల భూములపై మరో ఐదు అడంగల్‌లో పేరు మార్చాలని కోరినట్లు తెలిపారు.

ఆ ఆశ ఇక ఆవిరే



ఆధునికీకరించిన సూరమ్మ చెరువు

మాచర్ల, న్యూస్‌టుడే

నాగార్జున సాగర్ నిర్మాణం తర్వాత కుడికాలువ ద్వారా రాష్ట్రంలో 11 లక్షల ఎకరాలకు సాగు నీరందిస్తున్నారు. సాగర్ నుంచి బుగ్గవాగు రిజర్వాయర్ వరకు 17 మైళ్ల దూరం వరకు పలుచోట్ల కాలువ నుంచి ఊటనీటి రూపంలో నీరు బయటకు వస్తుంది. ఇలా వస్తున్న నీరు 1200 క్యూసెక్కులుగా 2006లో గుర్తించారు. ఈ నీటి నియంత్రణకు ప్రపంచబ్యాంకు నిధులతో పనులు చేపట్టారు. ఆధునికీకరణ పేరుతో కాలువ కట్టలు పటిష్ట పరిచారు. ఊటనీరు ద్వారా 17 మైళ్ల దూరం పరిధిలో 3 వేల ఎకరాల వరకు సాగు జరుగుతుంది. సాగర్ ప్రాజెక్టుకు దగ్గరలో ఉన్న తాళ్లపల్లి సమీపంలోని సూరమ్మచెరువుకు మొదట కుడికాలువ నీరు చేరుతుంది. చెరువు నిండాక దిగువకు సాగర్ జలాలు వెళ్తుంటాయి. సూరమ్మ చెరువు నుంచి బయటకు వచ్చే ఊటనీటి ద్వారా ఏటా 3 పంటలు ఇక్కడ పండిస్తుంటారు. ప్రస్తుతం పరిస్థితులు తారుమారయ్యాయి. ఏటా వరినాట్లు పూర్తయ్యి, కూలీలతో సందడిగా ఉండే భూములు పశువుల మేత కోసం తిరుగుతున్నాయి. 500 ఎకరాల పరిధిలో అరకొరగా వరికోసం సాగుతున్న పనులు కనిపిస్తున్నాయి.

ఊటనీటికి అడ్డుకట్ట

సాగుపై రైతుల సందిగ్ధం

కుడి కాలువకు నీరు వచ్చినా..

కుడికాలువకు నీటి విడుదల చేసినా ఊటనీరు బయటకు నామమాత్రంగానే వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆధునికీకరణ వల్ల చాలావరకు రావడం లేదు. చెరువు వద్ద బయటకు వచ్చే నీరు కొంతవరకు ఉండవచ్చని రైతులు ఆశ పడుతున్నారు. మరో వైపు చెరువు సమీపంలో ఒక గేటు ఉంది. దీని ద్వారా నీరు విడుదల చేస్తేనే రైతులకు ప్రయోజనం ఉంటుంది. లేదంటే కష్టకాలం తప్పదని వారు చెబుతున్నారు.



బోసిపోతున్న పొలాలు

మారిన పరిస్థితులు

సాగర్ కుడికాలువ ద్వారా నీటి విడుదల జరక్కపోయినా సూరమ్మ చెరువులో ఉండే నీరు ఊటనీటి రూపంలో ఏడాది పొడవునా కాలువ బయటకు వస్తుంది. చెరువులో నీరు అడుగంటుతున్నా తాగునీటికి కాలువకు విడుదల చేసే నీటితో చెరువుకు తిరిగి నీరు నిండుతుంది. దీంతో ఊటనీటికి డోకా ఉండదు. దీంతో ఊటనీటిపై ఆధారపడిన వారు ఏళ్ల తరబడి ఇబ్బందులు లేకుండా సాగుపై దృష్టి సారిస్తుంటారు. ఏటా 3 పంటలు పండిస్తున్న రైతులు ఇక్కడ ఉన్నారు. ఈ ఏడాది సూరమ్మ చెరువు కట్టలు ఆధునికీకరించారు. ప్రపంచ బ్యాంకు నిధులతో చేపట్టిన ఈ పనుల వల్ల ఊటనీరు బయటకు రాదు. మరోవైపు చెరువులోని నీటిని ఇతర ప్రాంతాలకు మోటర్ల సాయంతో తరలించారు. ప్రస్తుతం ఊటనీటి నియంత్రణ నేపథ్యంలో 1967 నుంచి ఈ నీటి ద్వారా సాగు చేపట్టిన రైతు కుటుంబాలకు కష్టాలు ప్రారంభమవుతున్నాయి. ఎన్నడులేని విధంగా రైతులు పొలాల వైపు చూడటం లేదు. కొంత మంది బోర్లు వేయించి పత్తితో పాటు, ఇతర ఆరుతడి పంటల సాగు చేపట్టారు.

కలసి మెలసి జీవనం సాగించండి

కంచరగుంట (దుర్గి), న్యూస్‌టుడే : గ్రామస్థులంతా కలసి మెలసి జీవనం సాగించాలని తహశీల్దార్ కె.శివన్నారాయణమూర్తి సూచించారు. బుధవారం స్థానిక ఎస్సీకాలనీ సమీపంలోని పంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు పౌర హక్కుల దినం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్క పౌరుడూ సమానమేని.. ఎవరినీ ఎవరూ కులవివక్షత పరంగా చిన్నచూపు చూడకూడదని సూచించారు. సహజీవనం సాగిస్తూ పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తూ.. గ్రామాభివృద్ధికి ముందుకు సాగాలన్నారు. అనంతరం కాలనీవాసులు, గ్రామస్థులు గ్రామంలో వీధులన్నీ మురుగుతో ఉన్నాయని, ప్రధాన నీటి ట్యాంకు వద్ద అధ్వానంగా ఉందని ఆయన్ను తీసుకు వెళ్లి చూపించారు. స్పందించిన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వీటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వీఆర్వో కోటేశ్వరరావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంలో ముగ్గురు మహిళలకు గాయాలు



గాయపడ్డ ప్రవల్లిక, భేరి విజయ, కళ్ల వరలక్ష్మి

ఆత్మకూరు(దుర్గి), న్యూస్‌టుడే : విద్యుదాఘాతంలో ప్రమాదవశాత్తు ముగ్గురు మహిళలు గాయపడ్డారు. మండల పరిధిలోని ఆత్మకూరులో బుధవారం వినాయక విగ్రహ నిమజ్జన సందర్భంగా ఊరేగింపు చూసేందుకు వీరు డాబాపైకి ఎక్కారు. డాబాకు ఆనుకుని వెళుతున్న 11 కేవీ విద్యుత్తు తీగల ప్రభావం వల్ల వర్షానికి డాబా తడిగా ఉండటంతో విద్యుత్తు షార్టుసర్క్యూట్ జరిగి గ్రామానికి చెందిన బృంగా ప్రవల్లిక, భేరి విజయ, కళ్ల వరలక్ష్మి దూరంగా పడ్డారు. వీరికి గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు వాహనంలో మాచర్ల ప్రభుత్వ వైద్యశాలక తరలించారు. ప్రవల్లికను మెరుగైన చికిత్సకు గుంటూరు తీసుకు వెళ్లారు. మిగిలిన ఇద్దరూ మాచర్లలో చికిత్స పొందుతున్నారు. ఎవరికీ ప్రాణాపాయం లేదని వైద్యులు చెప్పారు. ఎస్సై బత్తిన సుబ్బానాయుడు సంఘనా స్థలం పరిశీలించి, కేసు నమోదు చేశారు.

ఆత్మకూరులో రెవెన్యూ గ్రామసభ

ఆత్మకూరు(దుర్గి), న్యూస్‌టుడే : మండల పరిధిలోని ఆత్మకూరులో బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు గ్రామసభ నిర్వహించారు. పలువురు రైతులు సమస్యలకు చెందిన అర్జీలు తహశీల్దార్ కె.శివన్నారాయణమూర్తికి అందజేశారు. రైతుల సమస్యలు సత్వరం పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ గ్రామసభలు ఏర్పాటు చేసిందని అన్నారు. కార్యక్రమంలో ఉప తహశీల్దార్ తులసీరామ్, ఆర్ఐ ప్రభాకర్, ఏఎస్ఓ నాగ శ్రీనివాసరావు, వీఆర్వో రామకృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా గణేష్ విగ్రహ నిమజ్జనాలు



ఊరేగింపులో సభ్యులు

మాచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే : వినాయకుని వేడుకల్లో భాగంగా నిర్వహించే గణేష్ విగ్రహ నిమజ్జన ఊరేగింపు మాచర్లలో బుధవారం పట్టణంలో ఉత్సాహంగా చేశారు. పలు ప్రాంతాల్లో విగ్రహాలను ప్రధాన రహదారిలో ఊరేగింపు చేశారు. పీడబ్ల్యూడీ కాలనీలో మాజీ కౌన్సిలర్ కొండూరి లెనిన్‌బాబు ఆధ్వర్యంలో వాహనాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు నృత్యాలు చేస్తూ, గులామ్‌లు చల్లుకుంటూ సందడి చేశారు. కార్యక్రమంలో దండి రామారావు, పోలా నాగేశ్వరరావు, శేఖర్, లింగేశ్వరరావు, అబ్దుల్లా, అనిల్, రాంబాబు, జీవన్, రమేశ్, దుర్గయ్య పాల్గొన్నారు.

కారంపూడి : వినాయక నవరాత్రుల్లో భాగంగా బుధవారం మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన చవితి పందిళ్లలోని వినాయక విగ్రహాలకు నిమజ్జనం నిర్వహించారు. ఈక్రమంలో స్థానిక ఇందిరాగాంధీ బొమ్మ కూడలిలో కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా ఏర్పాటు చేసిన అన్నదానం ఏఎస్సై ఫైంబర్ ప్రారంభించారు. లడ్డూ వేలం పాటలో ₹ 86 వేలకు ఎన్.నరసింహారావు సొంతం చేసుకున్నాడు. అనంతరం స్వామి వారి విగ్రహాన్ని మేళతాళాల నడుమ నిమజ్జనం నిర్వహించారు.

CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING,FLOORINGS, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURIERS, DRIVING SCHOOLS, TAILORING, HOMEO, PAINTS, BABY CARE CENTERS, FURNITURE FOR SALE, SWEETS, HOME DELIVERY, HOME APPLIANCES, GIFTS, LOSS & FOUND, CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS, ELECTRICAL

AUTOMOTIVE

VEHICLES FOR SALE

TATA Ace, TATA Magic, Ape పాసింజర్, మోడల్, 10, 11, 12, 13, 14, 15, 16, వెహికల్స్ అమ్మకం. ✆ 99495 58181, 99488 37166.

BUSINESS SERVICES

Export-Import Business Training Classes (Batch-122) @ Vijayawada from 8th-10th Sep. Book before 1st Sep. Call: 8106649400

BUSINESS OFFER

గ్లోబల్ శిక్షణ: పేపర్ ప్లేట్, కాండిల్, LED తయారు చేసి ఇంటి నుండి రోజు Rs.2,000- 5000 సంపాదించండి. ముడి పదార్థం ఉచితం. తిరిగి కొనుగోలు ✆ 07210009389, 09818729366.

ప్లాస్టిక్ పరిశ్రమ - మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ ప్రై॥ ✆ 82978 57458.

శ్రీవాసవి క్యాండిల్స్ మార్కాపురం కొవ్వొత్తుల తయారీ ద్వారా రోజుకు 700/- సంపాదన. అచ్చు మైనము అమ్ముతాము. తయారైన క్యాండిల్స్ కొంటాము. ✆ 8367554858.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైన సరుకు మేమే కొంటాం. అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. Cont: సాయివిగ్నేష్ ఏజెన్సీస్. ✆ 98483 43452.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) చేయండి. తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. రాజమండ్రి, సెల్: 90302 68788.

ప్రముఖ కంపెనీ Health, న్యూట్రినల్ ప్రొడక్టులకు జిల్లా స్థాయిలో Stock పాయింట్ కావలెను. మార్కెటింగ్, సేల్స్ అవసరం లేదు. పెట్టుబడి 3 లక్షలు. ✆ 97058 99295.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

మద్యపానం మానేయడంఎలా? బరువు పెరగడానికి / తగ్గడానికి, జాయింట్ పెయిన్స్‌కు. గుటూరు: TVL తెనాలి వెంకటేశ్వర్లు లాడ్జ్, ఆర్.టి.సి. కాంప్లెక్స్ ఎదురుగా, ప్రతీనెల 1, 15 తేదీల్లో.

PROFESSIONAL SERVICES

NUMEROLOGY

పేరులో చిన్న మార్పు సంతకం ద్వారా అదృష్టం విద్యా, వివాహ, ఉద్యోగ సమస్యలకు పరిష్కార మార్గం. ✆ 99497 21882, తెనాలి.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీలలితా హోమ్ కేర్ & నర్సింగ్ సర్వీసెస్, వృద్ధులకు, బెడ్ పేషంట్లకు 24 గం॥లు మీ ఇంటి వద్దనే అన్ని రకముల సేవలు, ఆయాలు, నర్సులు, అటెండర్లను పంపబడును. ✆ 96032 49911/22

గాయత్రి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96038 53355, 91337 03355.

REAL ESTATE

FLAT FOR SALE

Super Luxury 3BHK 4Flats for Sale one Flat in each floor (2150 sft) Ready to occupy 1st lane, Vidhya nagar exten, 3rd lane Vysya Bank Colony, Guntur. Contact: 77026 88899.

గుంటూరు శ్యామలానగర్‌లో Park Ville Projects వారి లక్ష్మీనిలయం అపార్ట్‌మెంట్ నందు 2 & 3 BHK గ్రేటెడ్ కమ్యూనిటీలో 120 ఫ్లాట్స్ కలవు. ✆ 99633 88996.

PLOT FOR SALE

ముద్ర రిసార్ట్స్ రూ 1818/-లకే చ॥గ॥ హైదరాబాద్ చౌటుప్పల్ టోల్ ప్లాజా దగ్గర శ్రీగంధం మొక్కలతో ఫాం ప్లాట్లు & రిసార్ట్స్‌లో మెంబర్‌షిప్ ఫ్రీ 8074605815, 8885675511

CONSULTANCY

గుంటూరులో ఇళ్ళు/షాపులు/ఆఫీసులు/ బ్యాచిలర్ రూమ్స్/హాస్టల్స్/అపార్టుమెంట్స్ అద్దెకు ఇవ్వాలన్నా/కావాలన్నా & అమ్మాలన్నా/కొనాలన్నా సంప్ర: 88857 77631, 80745 47520.

TO-LET

D.J.Ratnam Towers 6/13B Brodipet Guntur 3 bed room, 2200 sft prefer Christians. Contact: 94400 19201.

గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్డు రైల్వే గేటు దగ్గర దివ్యశ్రీ అపార్ట్‌మెంట్‌లో సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాటు అద్దెకు కలదు. ✆ 98485 89855, 0863-2359080.

COMMERCIAL

800 sft of commercial space for offices available in 1st floor, Surya Towers, 3rd lane, Pattabhipuram, Gnt. ✆ 94400 89617.

గుంటూరు నగరాలు టెలికాంనగర్ 1వ లైనులో 750 చ॥అ॥ గ్రౌండ్, 750 చ॥అ॥ 1వ ఫ్లోర్ మరియు రాజేంద్రనగర్ 1వ లైను Pine wood అపార్ట్‌మెంట్ Flat no.1B 2150 చ॥అ॥ ఆఫీసులకు, బ్యాంకులకు, హస్పిటల్స్, అన్ని కమర్షియల్స్‌కు అద్దెకు కలదు. ✆ 96520 17171.

JOBS

Wanted DRA field Executives and telecallers for Bank Collections good Salary + Incentives + Petrol ✆ 95427 87787, 83400 64428.

Wanted Fresh Graduates Male Below 25. Fluent in English for Post of Medical Rep: Salary+Allowances 18000/-. Venue on 02-09-2017. 10AM to 1PM At Hotel Central Inn, Beside Naaz Theatre, Station Road, Guntur. ✆ 92464 21550, 98490 91550

Wanted Sales Executives for Well Renowned Company Pioneer Auto World Gnt Pvt Ltd. ✆ 88855 46828 Email:hr@pioneermahindra.net

Walk-in- Interviews/ Faculty. Branches: Mechanical, Civil. Cont: 90107 00081, 82. Diviseema Polytechnic, Avanigadda, Krishna Dist.

Wanted Personal Assistant (P.A. MAIL) VIP in Guntur, Q. Any Degree/PG with (5y exp) in Any Field and about to do Any Type of Work. Cont. 88851 33399

Wanted Mother Teachers for I to V Class. High School P.S.Teacher, An Experienced Vice Princi pal with Min 10yrs Teaching Experience. English Fluency is must. ✆ 99635 08004.

Stericure Pharmacy Pvt Ltd. Wanted Sales Representatives Qlf: Any Degree. Cont: 76749 48648, 72073 74459

AADHAR Enrollment Work: Required Qualified Operators/ Supervisors in A.P & T.S ✆ 9334395471/ 9608247907. Mail: aadhaarutl@gmail.com

Wanted Experienced Faculties to Teach M.S.Office, Tally , ERP9, C, C++, Java, .NET, Autocad, Staad Pro, REVIT, CATIA. ✆ 73311 94359.

Wanted Science Teachers IV to VIII Class (BZC) Katuri Public School, Lalpuram. 94901 14496.

WANTED AREAWISE Dealers for Indian Govt. Technology Product in Krishna, Guntur Districts. Accured Income. 98663 86402.

స్పాట్ జాయినింగ్ ! వెల్‌నెస్ సోల్యూషన్స్ సంస్థనందు B.Tech, M.B.A, డిగ్రీ అభ్యర్థులకి మీ అర్హతకి తగిన విధంగా P/T, F/T అవకాశాలు. ✆ 76759 76103, 91213 45970.

మీ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్ వైజర్స్, ఇన్‌చార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 17000/- + O.T లు, భోజనం+రూమ్ Q. 5th-Degree ✆ 8142900853/ 8297786201

అన్నపూర్ణ మ్యారేజెస్ గుంటూరు హెడ్ ఆఫీస్ మరియు తెనాలి బ్రాంచి ఆఫీస్ నందు Team Leaders, Branch Incharges గా వర్క్ చేయుటకు స్త్రీ అభ్యర్థులు కావలెను. Q: B.Tech/MBA. Age: 25 పైన సంప్ర॥ అరండల్‌పేట 7వ లైను, గుంటూరు. 96406 33359.

శ్రీలక్ష్మి రాఘవేంద్ర హోమ్ కేర్ సర్వీస్ 24 గం॥ వృద్ధులకు, పెషెంట్లకు సర్వీస్, ఇంటి/వంట/పిల్లలకు పనివారిని పంపగలము. సంప్ర: 90523 20665, 96423 52665.

రైతు & రైతుబిడ్డలకు మాత్రమే తమ ఊరిలోనే ఉంటూ WHO సర్టిఫైడ్ ఆర్గానిక్ గ్రోత్‌బూస్టర్ (అన్ని రకముల పంటలకు బలం మందు) ప్రమోటర్స్ కావలెను. అర్హత: 8వ తరగతి ఆపైన, జీతం: 8 నుండి 16 వేలు + T.A 90003 98053, 98857 10105.

ఉద్యోగాలు మా సంస్థలో మీ సొంత మండలాల్లో D.O ఉద్యోగాలకై 7th to డిగ్రీ స్త్రీ/పు జీతం 10000/- ఫోన్/మీ పూర్తి అడ్రస్ SMS చేయండి. Cont: 7893866238

గుంటూరులోని ప్రముఖ స్కూల్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ (డేటాఎంట్రీ తెలుగు, హిందీ, ఇంగ్లీష్ వచ్చి ఉండవలెను) ప్రైమరీ క్లాసులకు తెలుగుటీచర్, 6th to 10th క్లాసులకు Maths, P.S & N.S, Social టీచర్లు కావలెను. Cont: 83320 45297.

గుంటూరులోని ప్రముఖ స్కూల్ నందు పనిచేయుటకు మేల్ వార్డెన్ వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్రదించండి: 0863-2359755, 83320 45297.

SSC/ఇంటర్(పాస్/ఫెయిల్) ఐన 18 మంది (స్త్రీ/పు) మా సంస్థలో ఉద్యోగాలు కలవు. జీతం: 9000/- + బోనస్ + ఫ్రీరూమ్. 29 సం॥లోపు వారు సంప్ర॥ సింధూ ప్రమోషన్, 14/3 అరండల్‌పేట, గుంటూరు. 90006 86861.

కొత్తగా ప్రారంభించిన కంపెనీలలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్, టీమ్‌లీడర్స్, అసిస్టెంట్స్ కావలెను. జీతం: 17,000+ OT కలదు. రూం.+ భోజనం ఫ్రీ. Cell: 86881 38695.

గుంటూరు, ప్రకాశం జిల్లాలలో ఉద్యోగ అవకాశములు. అర్హత 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. జీతం ట్రైనింగ్‌లో 5 వేలు- 8 వేలు, తరువాత 20 వేలు- 25 వేలు+ బైక్. Cont: 7093886898.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్, టీమ్‌లీడర్స్, ఇన్‌ఛార్జీలు కావలెను. జీతం: 17,000+ OT కలదు. బోనస్ 2000, రూం+ భోజనం ఫ్రీ. Cell: 81253 05238, 98661 87561.

పార్ట్ / ఫుల్‌టైం (ఇంట్లో ఉంటూ) MLM కంపెనీకి వర్క్‌చేస్తూ వారం వారం అధిక ఆదాయం (నిరుద్యోగులు, గృహిణిలు, విద్యార్థులు) ✆ 8142004925, 7799899869.

ప్రముఖ మ్యారేజ్‌బ్యూరో నందు ఆఫీస్ స్టాఫ్ మరియు మండలాల వారిగా పనిచేయుటకు మార్కెటింగ్‌లో అనుభవం ఉన్నవారు Pro's (M/F)గా కావలెను. ✆ 83330 55051, 91608 03575.

ప్రైవేట్ LTD కం॥లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, ఆఫీస్ బాయ్స్, ఇన్‌చార్జ్, హెల్పర్స్ అర్జెంటుగా కావలెను. జీ: 15800/- OTతో అదనం. రూం+ భోజనం ఫ్రీ. Q: 5th - డిగ్రీ. సంప్ర: 8125286478, 7842422290.

ప్రముఖ కాలేజీలో పనిచేయుటకు Male Marketing Team Leaders,Qualification Inter/ Degree Two Wheeler must Salary+ Ta, Da ఇవ్వబడును మరియు Campus Incharges కావలెను. వెంటనే సంప్రదించండి. Cell. 89781 80847

ప్రముఖ బ్యాంక్ పర్సనల్ లోన్స్ చేయుటకు గుంటూరు & అన్ని పట్టణాల్లో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qly. ఇంటర్/డిగ్రీ, sal. 10వేలు+Inc. ✆ 91601 82188

గైనిక్ హాస్పిటల్ నందు పనిచేయుటకు ANM/GNM నర్సింగ్ స్టాఫ్ కావలెను. వసతి సౌకర్యం కల్పించబడును. ✆ 0863-2356074, 79939 13224.

మా సంస్థ నరసరావుపేట బ్రాంచ్ నందు పనిచేయుటకు అనుభవం కల్గిన (1-2 సం॥) Blood Sample తీసే వ్యక్తులు (M-1, F-1) కావలెను. నరసరావుపేట వారికి ప్రాధాన్యత Konacc Diagnostics, నరసరావుపేట 79972 17217, 84990 94614, 70952 20088.

ప్రముఖ కాల్‌సెంటర్‌లో పనిచేయుటకు స్త్రీ/ పు 90 మంది కావలెను. అర్హత: 10th - PG. జీతం: 9000/- (P.M) సంప్ర: Dial Institutions. ✆ 94947 86411.

ప్రముఖ కం॥లో సూ॥వైజర్స్, పాకర్స్, హెల్పర్స్, ITI ఆల్ ట్రేడర్స్ కావలెను. జీ॥ 16 వేలు OT తో ఆపైన. రూం + భో ఫ్రీ. Q: 5th ఆపైన. 9014721651, 8142085478

4/1 బ్రాడీపేట శంకరవిలాస్‌లో బిల్‌రైటర్స్, క్యాషియర్స్, సూపర్‌వైజర్స్, రిసెప్షనిస్ట్‌లు కావలెను. సంప్ర. ✆ 12.00 to 3.00 pm, ✆ 0863-2232760.

మీ ఇంటివద్దనే ఉంటూ రికార్డ్ రైటింగ్ వర్క్స్ రాస్తూ అధికంగా సంపాదించుకోండి. వారం వారం పేమెంట్స్. Qul: 10th+ VJA. ✆ 79938 21967, 88977 64285.

Male House Keeping Incharge కావలెను. Experie nce ఉండవలెను. Master Minds 3/11 Brodipet, Guntur. Cell. 89784 80429

ఆఫీస్‌బాయ్స్ -2 కావలెను. అర్హత 10th/ఇంటర్, శాలరీ 7000/- స్వంత సైకిల్ కలిగిన లోకల్ అభ్యర్థులకు ప్రాధాన్యత. అర్హత, ఆసక్తి కలవారు మధ్యాహ్నం 2pmకి ఆఫీస్ నందు సంప్రదించగలరు. విజయసాధన స్టడీసర్కిల్ 2/7 బ్రాడీపేట, గుంటూరు. Ph. 92931 77737

అర్జెంట్‌గా కావలెను: SSBS కంపెనీనందు పనిచేయుటకు సూపర్‌వైజర్లు, సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కం॥ ఆపరేటర్స్, హెల్పర్స్. జీతం: 18 - 24 వేలు. ✆ 72860 55526, 70953 08439.

శ్రీ రవిమెడికల్స్ A/c 4/1 అరండల్‌పేటలో పనిచేయుటకు అనుభవం గల పురుష అభ్యర్థులు లోకల్ వారు కావలెను. సంప్ర: 92467 79511.

ప్రముఖ లి॥ కంపెనీలలో సూపర్‌వైజర్లు, హెల్పర్స్, ప్యాకర్స్ వెంటనే కావలెను. జీతం: 13,500/- రూం+ భోజనం ఫ్రీ, Qul: 5th to డిగ్రీ. ✆ 93921 66894, 93921 08176.

గుంటూరు సిటీ ప్రముఖ A/c హోటల్ నందు హౌస్ కీపింగ్ లేడీస్, కాఫీ కేఫ్‌గరల్స్, రూమ్‌బాయ్స్, రెస్టారెంట్ క్లీనింగ్ లేడీస్ కావలెను. ✆ 85200 01199

తేజ ఆటో కంపెనీ తెనాలి, బాపట్ల, మంగళగిరి నందు మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహమైన యువకులు కావలెను. 2 వీలర్ తప్పనిసరి. జీ. 7k-9k. అ:డిగ్రీ. ✆ 79974 92222

ప్రముఖ మల్టీనేషనల్ వెహికల్ ఫైనాన్స్ కంపెనీలో అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ గుంటూరులో పనిచేయుటకు కావలెను. అ. డిగ్రీ, జీ. 18k . ✆ 70951 38844

గుంటూరు ప్రముఖ మిల్క్ డైయిరీ పార్లర్ నందు పనిచేయుటకు యువతీ, యువకులు కావలెను. ✆ 92904 68212.

గుంటూరులోని ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు B.Sc ANM, GNM నర్సులు మరియు నర్సింగ్‌స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. ✆ 96767 77588, 96767 77861

గుంటూరులోని ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు ఎనస్తీస్ట్ డాక్టర్ (ICUలో చేయుటకు) కావలెను. ✆ 96767 77861, 96767 77588

షిప్‌పై ఉద్యోగం 10th పాస్ అయినా యువకులు మర్చంట్ నేవీలో చేరండి మంచి ఉద్యోగం ఉత్తమ జీతము వయస్సు 17.5-25 సం॥లు Ph: 09632455221

మర్చంట్ నేవీలో ఉద్యోగావకాశం. 10th పాస్ లేదా ఫెయిల్, వయస్సు: 17-29 సం॥లు మంచి జీతం, chouguleshippingservice@gmail.com 09206221409.

మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్, కలెక్షన్ చేయుటకు ఆసక్తి గలవారు సంప్ర॥ ✆ 96521 41122, 91541 20555.

SECURITY GUARDS

ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు పనిచేయుటకు అనుభవం గల గార్డ్స్ 50 కావలెను. ఆకర్షణీయమైన జీతం. Q.10th, భోజన సదుపాయం కలదు. ✆ 76808 82465

TOURS & TRAVELS

కావేరి పుష్కర యాత్ర ది.20/9/17, 4రో॥ 12 క్షే॥ A.C బస్సు 4,500/- N/A.C బస్సు 3,500/- రూ. 1 పూ॥భో॥, 2 పూ॥ టిఫిన్ (కాణిపాకం, శ్రీరంగం, చిదంబరం మొ॥) ✆ 94917 28869.

ఆచూకీ తెలిపితే రూ.30 వేల బహుమానం



అదృశ్యమైన విద్యార్థి చిత్రాన్ని చూపుతున్న పోలీసులు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : అదృశ్యమైన విద్యార్థి ఆచూకీ కోసం ఐదు పోలీసు బృందాలను రంగంలోకి దించామని అర్బన్ ఎస్పీ విజయరావు తెలిపారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అదృశ్యమైన విద్యార్థిని వివరాలు తెలిపారు. తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన దీప్తి ఓ కళాశాలలో బీటెక్ చదువుతుంది. ఈ నెల 15వ తేదీ నుంచి ఆమె కనిపించడం లేదని తండ్రి నాగమురళీకృష్ణ ఫిర్యాదు చేశారు. ఆమె కోసం పోలీసులు పలు ప్రాంతాల్లో వెతుకుతున్నారని తెలిపారు. ఆ విద్యార్థిని ఆచూకీ తెలిసిన వాళ్లు గుంటూరు అర్బన్ ఎస్పీ సెల్ నెంబర్ 9491067800, మంగళగిరి డీఎస్పీ 9440796205, మంగళగిరి రూరల్ సీఐ 9440796216 నంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. ఆచూకీ తెలిపిన వారికి రూ. 30 వేల బహూమానం ఇస్తామని ఎస్పీ చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఫొటోలు, గోడప్రతులను విడుదల చేశారు. కార్యక్రమంలో ఏఎస్పీ సుబ్బరాయుడు, డీఎస్పీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సామాజిక సేవలో విద్యార్థుల పాత్ర కీలకం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : సామాజిక సేవలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని అర్బన్ ఎస్పీ విజయరావు అన్నారు. ఎస్పీ తన కార్యాలయంలో స్టూడెంట్ పోలీసు క్యాడెట్ విభాగంపై సమీక్షించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీసుశాఖ ఆధ్వరంలో విద్యార్థులు సామాజిక సేవ చేసేలా జాతీయ స్థాయిలో స్టూడెంట్ పోలీసు క్యాడెట్ విభాగాన్ని కేంద్ర హోంశాఖ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోని పాఠశాలల్లో 8, 9వ తరగతి చదివే విద్యార్థులను పోలీసుశాఖ ఆధ్వర్యంలో సామాజిక సేవ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లా నుంచి 10 మంది స్వచ్ఛంద సేవలకులను పోలీసుశాఖ ద్వారా ఎంపిక చేసి వారికి ప్రత్యేక శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. ఆ విధంగా శిక్షణ తీసుకున్నవారిచే ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాల్లోని 8వ, 9వ తరగతి విద్యార్థులను ఉత్తేజపరచి సమాజ సేవ చేయటానికి ముందుకు వచ్చిన బాల, బాలికలచే అవసరమైనప్పుడు పోలీసుశాఖ ద్వారా సమాజానికి సేవ అందించటానికి కసరత్తు చేసినట్లు తెలిపారు. గుంటూరు అర్బన్ పోలీసు శాఖచే గుర్తించిన 10 మంది స్వచ్ఛంద సహాయకుల వివరాలను ఎంపిక చేసి ఏపీ నోడల్ అధికారి ఐజీ సంజయ్‌కు పంపించామన్నారు. ఇటువంటి కార్యక్రమాల వలన పిల్లల్లో దేశభక్తి, సామాజిక స్పృహ, కష్టంలో ఉన్నవారిని ఆదుకునే గుణం అలవర్చుకుంటారని తెలిపారు. సమావేశంలో ఏఎస్పీ వైటీ నాయుడు, స్టూడెంట్ పోలీసు క్యాడెట్ గుంటూరు అర్బన్ నోడల్ అధికారి డీఎస్పీ సరిత, ఎస్బీ డీఎస్పీ వెంకటరెడ్డి, స్వచ్ఛంద సంస్థలు, విశ్రాంత అధికారులు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేడు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం జిల్లాలో పర్యటించనున్నారు. తాడేపల్లి మండలం కే.ఎల్.విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న ఓపెన్ ఇన్నోవేషన్ ఫోరం కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారని కలెక్టర్ కోన శశిధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 9.45 గంటలకు ముఖ్యమంత్రి నివాసం నుంచి బయలుదేరి 10 గంటలకు విశ్వవిద్యాలయానికి చేరుకుంటారన్నారు. ఓపెన్ ఇన్నోవేషన్ ఫోరం -ఇండియా నిర్వహించు సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామీణా ఆర్థికాభివృద్ధి లక్ష్యం సదస్సులో పాల్గొని పలు అంశాలపై జరిగే చర్చ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమం అనంతరం క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారని తెలిపారు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అవయవ మార్పిడికి ఐదు దరఖాస్తులు ఆమోదం

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: కిడ్నీ మార్పిడి చేయాల్సిన అవసరమున్న రోగులు పెట్టుకున్న దరఖాస్తులను సూపరింటెండెంట్ రాజునాయుడు అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ సభ్యులు బుధవారం పరిశీలించారు. మూత్రపిండాలను దానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చిన వారిని పిలిపించి వారి వివరాలను కమిటీ సభ్యులు తనిఖీ చేశారు. రోగులతో వారికున్న బంధుత్వాన్ని అడిగి తెలుసుకున్నారు. నిబంధనల ప్రకారం ఉన్న ఐదు దరఖాస్తులను ఆమోదించారు. ఈ కమిటీ అనుమతించిన దాతల నుంచి మాత్రమే మూత్రపిండాలు తీసుకుని రోగులకు అమర్చాల్సి ఉంటుంది. ఈ కమిటీలో గుంటూరు వైద్య కళాశాల ప్రధాన ఆచార్యులు సుబ్బారావు, జనరల్ మెడిసిన్ విభాగం అధిపతి మోహనరావు, యూరాలజీ విభాగం అధిపతి ప్రకాశరావు, నెఫ్రాలజిస్ట్ వాణి, జనరల్ సర్జన్ వెనిగళ్ల బాలభాస్కరరావు ఉన్నారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 92, రిటైల్ ధర - 107, చికెన్ విత్ స్కిన్ - 150, చికెన్ స్కిన్‌లెస్ - 177.
కృష్ణా జిల్లాలో: బ్రాయిలర్ ఫారం ధర - 92, రిటైల్ ధర - 107, చికెన్ విత్ స్కిన్ -150, చికెన్ స్కిన్‌లెస్ - 177.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర - 98, 106, 117, చికెన్ విత్ స్కిన్- 188, చికెన్ స్కిన్‌లెస్- 198.

నెక్ కోడిగ్రుడ్ల ధర

విజయవాడ జోన్
రైతు ధర రూ. 3.59 పై॥.
నెక్ విజయవాడ ఆఫీస్: Ph: 0866 - 6582559.

మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మార్పులు చేస్తోంది. ఇప్పటి వరకు ఏ పాఠశాలలో భోజన పథకం అక్కడే అమలవుతుండగా మరింత నాణ్యంగా.. రుచికరంగా భోజనం అందించేందుకు సమీకృత భోజనశాలల్ని ఏర్పాటు చేయబోతోంది. దీనికి సంబంధించిన బిడ్లను ఆహ్వానిస్తూ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నుంచి తాజాగా మార్గదర్శకాలు అందాయి. అక్టోబరు 4వ తేదీలోగా బిడ్లను స్వీకరించి భోజనశాల నిర్వహణ సమర్థంగా జరిపే సత్తా ఉన్న వారికి ఆ బాధ్యతల్ని అప్పగించనున్నారు. ఈ మార్పుతో ప్రస్తుత ఏజెన్సీలకు ఉపాధిపరంగా వచ్చే నష్టమేమీ ఉండదని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు.



మధ్యాహ్న భోజనం..

ఇక మరింత రుచిగా..


2771 బడుల్లోని 2.34 లక్షల మందికి లబ్ధి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

గుంటూరు జిల్లాలో 3598 పాఠశాలల్లో, కృష్ణాలో 3195 బడుల్లో ఈ పథకం అమలవుతుంది. ఒకటి నుంచి పదో తరగతి చదివే విద్యార్థులకు ప్రతి రోజు భోజనాన్ని అందిస్తున్నారు. ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటే భోజనం చేస్తున్న వారి సంఖ్య చాలా తక్కువగా ఉంటోంది. ఇందుకు చాలా కారణాలున్నప్పటికీ ప్రధానంగా భోజనం రుచికరంగా ఉండట్లేదు.. నాణ్యమైన బియ్యంతో వంటకాలు జరగట్లేదనే విమర్శలున్నాయి. దీన్ని అధిగమించేందుకే సమీకృత భోజనశాలల ఆలోచనను ప్రభుత్వం చేసింది. గుంటూరు జిల్లాలో 3.23 లక్షల మంది విద్యార్థులు బడుల్లో నమోదైతే వారిలో మధ్యాహ్న భోజనం తింటున్న వారు కేవలం 1.12 లక్షల మంది మాత్రమే. అదే కృష్ణాలో 2.56 లక్షల మంది విద్యార్థులకు 83 వేల మంది మాత్రమే భోజనం చేస్తున్నారు.

ప్రస్తుత ఏజెన్సీలతో వడ్డన..

ప్రస్తుతం పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని డ్వాక్రా మహిళలు, స్థానికంగా నివసించే మహిళల ద్వారా అమలు చేస్తున్నారు. ఏజెన్సీలే తమ సొంత నగదు వెచ్చించి బియ్యం తప్పించి మిగిలిన వస్తువులన్నీ కొనుగోలు చేసి పథకాన్ని అమలు చేస్తున్నాయి. దీనికిగాను వారికి విద్యార్థికి లెక్కకట్టి



మధ్యాహ్న భోజన పథకం లోగో

బిల్లులు చెల్లిస్తున్నారు. ఈ బిల్లులు నెలనెలా అందక వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో సమీకృత భోజనశాలలతో వారికి పెట్టుబడి భారం తగ్గనుంది. భోజన పథకంలో పాల్గొనే ఏజన్సీ బాధ్యురాలు, సహాయకులకు ప్రభుత్వం గౌరవ వేతనాన్ని అందజేస్తుంది. సమీకృత భోజనశాల నుంచి పాఠశాలలకు ఆహారం సరఫరా అయినా వీరే ఆ భోజనాన్ని విద్యార్థులకు వడ్డిస్తారు. దీంతో వారు ఉపాధి కోల్పోయే సమస్య ఉండదని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు.

రుచికర భోజనానికి లెక్క..

ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు రోజుకు 175 గ్రాముల భోజనం అందులో 480 క్యాలరీలు, 13 ప్రొటీన్లు ఉండాలి. ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు రోజుకు 262.5 గ్రాముల భోజనం అందిస్తారు. అందులో 720.5 క్యాలరీలు, 20.6 ప్రొటీన్లు ఉండాలి.

సోమవారం అన్నంతో సాంబారు, కోడిగుడ్డు.. మంగళవారం కూరగాయలు.. బుధవారం సాంబారు, కోడిగుడ్డు.. గురువారం పప్పు, ఆకు కూరలు, శుక్రవారం కూరగాయలు, కోడిగుడ్డు, శనివారం పప్పు, ఆకుకూరలు వండించాల్సి ఉంటుంది.

విద్యా డివిజన్‌కు ఒకటి చొప్పున సమీకృత భోజనశాలను ఏర్పాటుచేసి వాటి ద్వారా సమీప మండలాల్లోని బడులకు పంపించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నారు. నవ్యనగరి ప్రాంత పరిధిలోని 10 మండలాల్లో నమూనాగా ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. భోజనశాల ఎంపికచేసే క్లస్టర్.. వాటి పరిధిలోకి వచ్చే పాఠశాలలు, విద్యార్థుల వివరాలిలా..

గుంటూరు జిల్లాలో..

క్లస్టర్ కేంద్రం	మధ్యాహ్న భోజనం అందించే పాఠశాలలు	ఎంపికైన బడుల్లో నమోదైన విద్యార్థులు
సత్తెనపల్లి	230	22,100
బాపట్ల	354	21,200
గుంటూరు	253	23,400
నరసరావుపేట	293	27,200
తెనాలి	302	24,600
మొత్తం	1432	1,18,500

కృష్ణా జిల్లాలో..

క్లస్టర్ కేంద్రం	మధ్యాహ్న భోజనం అందించే పాఠశాలలు	ఎంపికైన బడుల్లో నమోదైన విద్యార్థులు
నందిగామ	209	20,964
మచిలీపట్నం	351	23,209
గుడివాడ	334	19,598
విజయవాడ	187	31,726
నూజివీడు	258	20,692
మొత్తం	1339	1,16,189

సేవాభావంతో పనిచేసే సంస్థలకు అప్పగింత

ఎన్జీఓలు, ట్రస్టులు, సొసైటీలకు సమీకృత భోజనశాలల నిర్వహణ బాధ్యతల్ని అప్పగించనున్నారు. ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ఉండి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో సగటున రోజుకు రెండు వేల మందికి భోజనం సరఫరా చేసిన సంస్థలకు అవకాశం కల్పించనున్నారు. ఆడిట్ రిపోర్టులు, అగ్నిమాపకశాఖ నుంచి ఎన్ఓసీని ఆయా సంస్థలు సమర్పించాల్సి ఉంటుంది. అక్టోబరు 4వ తేదీ వరకు దాఖలైన బిడ్లను పరిశీలించి అర్హులకు బాధ్యతల్ని ఒక విద్యా సంవత్సర కాలానికి అప్పగించనున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వం సమీకృత భోజనశాలలను ఏర్పాటు చేయబోతున్నట్లు గుంటూరు, కృష్ణా జిల్లాల విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు.

తల్లిని చంపిన కేసులో ఇద్దరికి జీవిత ఖైదు

నరసరావుపేటలీగల్, న్యూస్‌టుడే: ఆస్తి వివాదం నేపథ్యంలో మహిళను చంపిన కేసులో ఇద్దరికి జీవిత ఖైదు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ 13వ అదనపు జిల్లా జడ్జి బుధవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. వినుకొండ పట్టణానికి చెందిన మాకినేని సత్యశ్రీని ఆమె కుమారుడు మాకినేని సందీప్, కోడలు శ్రావణ్యలు ఆస్తి వివాదం నేపథ్యంలో 23-5-2016న ఇంట్లో ఉన్న సత్యశ్రీపై దాడి చేసి గొంతునులిమి చంపారు. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. సాక్షులను విచారించిన న్యాయమూర్తి నిందితులు సందీప్, శ్రావణ్యలపై నేరం రుజువు కావడంతో జీవిత ఖైదు, రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

వివాహితపై అత్యాచారయత్నం

పిట్టంబండ(వినుకొండ పట్టణం),న్యూస్‌టుడే: వివాహితపై ఓ వ్యక్తి అత్యాచారానికి యత్నించాడు. ఈ సంఘటన మండలంలోని పిట్టంబండలో మంగళవారం వేకువన చోటుచేసుకుంది. ఎస్సై బి.శివరామయ్య తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వివాహిత(22) తన తల్లిదండ్రుల ఇంటి వద్ద ఉంటుంది. మంగళవారం వేకువన మూత్ర విసర్జన కోసం ఆమె బయటకు రాగా అదే గ్రామ అల్లుడు, చిలకలూరిపేటకు చెందిన మణి అనే వ్యక్తి సదరు వివాహితపై అత్యాచారానికి యత్నించాడు. దీంతో ఆమె కేకలు వేయడంతో పారిపోయాడు. సంఘటన గురించి బాధితురాలు, తన తల్లితో కలిసి బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాగర్ సందర్శించిన ప్రపంచ బ్యాంకు ప్రతినిధి

విజయపురిసౌత్, న్యూస్‌టుడే : నాగార్జున సాగర్ కుడి కాలువను, డ్యాంను ప్రపంచ బ్యాంకు ప్రతినిధి జె.పరమేశ్వర్ బుధవారం సందర్శించారు. ప్రపంచ బ్యాంకు నిధుల నుంచి కుడి కాలువపై చేసిన మరమ్మతు ఆధునికీకరణ పటిష్టతను క్వాలిటీ కంట్రోల్ పైన పరిశీలించారు. నాగార్జున సాగర్ కుడి కాలువ, మేజర్లపై, సాగర్డ్యాంలో జరిగిన పనులను విజయపురిసౌత్‌లోని ఫిల్టర్‌హౌస్ పనులను, సీసీ రోడ్లను తిలకించారు. గురువారం కుడి కాలువను, నరసరావుపేట నుంచి ప్రకాశం జిల్లా అద్దంకి బ్రాంచి కెనాల్ వరకు పరిశీలించనున్నట్లు పరమేశ్వర్ తెలిపారు. ఆయన వెంట ఎస్ఈ వెంకటరమణ, క్వాలిటీ కంట్రోల్ ఎస్ఈ ప్రసాద్, ఈఈ జబ్బార్, డీఈలు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, ఖదీర్‌బాషా, జేఈలు కేశవరావు, లక్ష్మీనారాయణ ఉన్నారు.

జీజీహెచ్ సుపీరియర్ ఉద్యోగుల సంఘ కార్యవర్గం ఎన్నిక

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: సర్వజనాసుపత్రి సుపీరియర్ ఎంప్లాయిస్ పరపతి సంఘం కార్యదర్శిగా తిరుపతమ్మ, అధ్యక్షురాలిగా సుశీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తిరుపతమ్మ బలపరచిన ప్యానల్‌లోని ఐదుగురూ గెలుపొందడంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు బుధవారం తొలి సమావేశం నిర్వహించారు. ధనలక్ష్మి, నగరాజకుమారి, సంపూర్ణ డైరెక్టర్లుగా కొనసాగనున్నారు. ఉద్యోగ విరమణ చేసిన సహకార శాఖ సహాయ రిజిస్ట్రార్ హనుమయ్య ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. వీరు ఐదేళ్లపాటు ఈ పదవిలో కొనసాగనున్నారు.

మిర్చి అదనపు ధర పథకం

చేతివాటంపై పోలీసుల విచారణ

కమీషన్ ఏజెంట్లతో పాటు తప్పు చేసిన వారిపై కేసులు

మిర్చియార్డు, న్యూస్‌టుడే: కష్టాల్లో ఉన్న మిర్చి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన అదనపు ధర పథకం చేతివాటంపై పోలీసులు విచారణ ప్రారంభించారు. వినుకొండ నియోజకవర్గం ఈపూరు మండలంలో మూడు గ్రామాల్లో మిర్చి పంట సాగు చేసిన రైతుల కంటే అధికంగా వందలాది మందికి సాగు ధ్రువీకరణ పత్రాలు ఇచ్చిన వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు, మిర్చి సాగు చేయకపోయినా సాగు ధ్రువీకరణ పత్రాలు తీసుకునేలా ఉద్దేశపూర్వకంగా రైతులను ప్రోత్సహించిన కమీషన్ ఏజంట్లపై నల్లపాడు ఠాణాలో కేసులు నమోదయ్యాయి. మిర్చియార్డు పాలకవర్గం ఈమేరకు అర్బన్ ఎస్పీ విజయరావుకు ఫిర్యాదు చేసింది. మిర్చి అదనపు ధర పథకం చేతివాటంపై విచారణ జరిపించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరింది. దీనితో ఆయన కేసులు నమోదు చేసి దర్యాప్తు చేయాలని నల్లపాడు పోలీసులను ఆదేశించారు. కేసులు నమోదు చేసిన పోలీసులు విచారణ ప్రారంభించారు. 224 మంది రైతులకు సాగు ధ్రువీకరణ పత్రాలు వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు జారీ చేశారు. ఇందులో 146 మంది రైతులు 36 మంది కమీషన్ ఏజెంట్ల వద్ద మిర్చిని విక్రయించారు. ఇందులో అయిదుగురు కమీషన్ ఏజెంట్లపై ఎక్కువసార్లు మిర్చిని విక్రయించినట్లు తేలింది. ఆ అయిదుగురు ఉద్దేశపూర్వకంగా రైతులను ప్రోత్సహించినట్లు పాలకవర్గం ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఇప్పటికే 62 మంది రైతులకు రూ.15 లక్షల మేర అదనపు ధర పథకం కింద రూ.1500లు వంతున వారి ఖాతాల్లో జమ చేశారు. పోలీసులు దర్యాప్తులో భాగంగా ముందుగా ఈ 62 మంది రైతులకు నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందుకున్న రైతులు బెంబేలిత్తిపోయి సంబంధిత నియోజకవర్గ ప్రజాప్రతినిధిని ఆశ్రయించారు. ఆయన కాకినాడ ఎన్నికల ప్రచారంలో ఉంటే రైతులు అక్కడకు కూడా వెళ్లి వచ్చినట్లు సమాచారం. పోలీసులు ఈపూరు మండలం తహసీల్దార్‌కు, వ్యవసాయ శాఖ జేడీఏకు ఆ మండలంలోని మూడు గ్రామాలు బుగ్గారం, చినకొండాయపాలెం, పెదకొండాయపాలెంలో ఎంత మంది రైతులు మిర్చి సాగు చేశారో వివరాలు ఇవ్వాలని పోలీసులు ఉత్తరాలు రాశారు. మిర్చి అదనపు ధర పథకం చేతివాటంపై పోలీసులు విచారణ ప్రారంభం కావడంతో ఈ వ్యవహారానికి సంబంధం ఉన్న వ్యవసాయ, ఉద్యాన, మార్కెటింగ్ శాఖల అధికారులతో పాటు కమీషన్ ఏజెంట్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి.

భరోసా.. భద్రత

అసలే వెనకబడిన ప్రాంతం..ఆపై నిరక్షరాస్యత ఎక్కువ. ఈ నేపథ్యంలో ఆడపిల్లల చదువు పట్ల గ్రామీణ తల్లిదండ్రుల్లో తెలియని భయాలు వెంటాడుతుంటాయి. బిడ్డలను బయటకు పంపించి చదివించాలంటే వెనకడుగు వేసే వారే ఎక్కువ. మాచర్ల పట్టణంలోని ఎస్‌కేబీఆర్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి 50 ఏళ్లు దాటినా ఇందులో అమ్మాయిల సంఖ్య తక్కువే. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. ప్రధానంగా విద్యార్థినులు పల్లె నుంచి పట్టణానికి వచ్చి చదువుకునేందుకు మౌలిక వసతులు లేకపోవడమే. ఈ నేపథ్యంలో తాజాగా మాచర్ల ఎస్‌కేబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మహిళా వసతి గృహం నిర్మాణానికి రూ.40 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో ఆడపిల్లల చదువుకు భరోసా ఏర్పడింది.



మాచర్లలో విద్యార్థినుల ప్రభుత్వ వసతి గృహం

రూ.4?0 లక్షలతో భవన నిర్మాణాలు



మాచర్ల ఎస్‌కేబీఆర్ డిగ్రీ కళాశాల

మాచర్ల, న్యూస్‌టుడే

పట్టణంలో ప్రస్తుతం దీని నిర్మాణం ప్రారంభమైంది. వచ్చే ఏడాదికి అందుబాటులోకి రానున్న నేపథ్యంలో పల్నాడు ప్రాంతంలోని పలు పల్లెలకు చెందిన పేద విద్యార్థులకు ఇది ఆసరాగా ఉండబోతోంది. దీంతో మాచర్ల కళాశాల విద్యార్థినులలో ఆనందం వ్యక్తం అవుతోంది. పల్నాడు ప్రాంతానికి ఇది కలిసి రానుంది. విద్యార్థినులు ఇంటర్ తర్వాత చదువు ఆపకుండా డిగ్రీ విద్య వైపు అడుగులు వేయనున్నారు. సహజంగా మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, కారంపూడి, రెంటచింతల, గురజాల వంటి ప్రాంతాల్లో చదివించే స్తోమత లేకపోవడం, రోజూ పల్లె నుంచి పట్టణాలకు ఆడపిల్లలను పంపలేక వివాహాలు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో ఈ వసతి గృహం విద్యార్థినుల పాలిట వరంగా మారనుంది. ఏటా పల్నాడు ప్రాంతంలో 3 వేల మంది వరకు విద్యార్థినులు ఇంటర్ చదువు పూర్తి చేస్తున్నట్లు అంచనా. అయితే డిగ్రీ ప్రైవేటు కళాశాలల్లో చదివే స్తోమత లేక ప్రతిరోజూ బస్సుల్లో డిగ్రీ కళాశాలకు రాలేక చదువు మానేస్తున్న వారు ఉన్నారు. ఈ పరిస్థితుల్లో వసతి గృహ నిర్మాణం ఇలాంటి వారికి కలిసొస్తుంది. మాచర్లలోనే కళాశాలకు అనుబంధంగా ఉండే వసతిగృహం, వారి భద్రతకు ఉపయోగపడుతుంది. ఇక్కడి నుంచి నేరుగా కళాశాలకు రావచ్చు. ఇలా ఉండటం వల్ల తల్లిదండ్రులు కూడా విద్యార్థినులను చదివించేందుకు ముందుకు వచ్చే అవకాశం ఉంది. మాచర్ల పట్టణానికి చుట్టూ ఉన్న వెల్దుర్తి, దుర్గి, కారంపూడి, రెంటచింతల మండలాలకు చెందిన విద్యార్థినులకు ఇది దోహద పడనుంది. గురజాల, వినుకొండ నియోజకవర్గాలకు చెందిన వారు ఇక్కడ వసతిగృహంలో చేరి చదువుకునేందుకు వీలుంది.

నిర్మాణాలు వేగవంతం

ప్రస్తుతం కళాశాల పక్కనే వసతి గృహ నిర్మాణం చేపట్టారు. రూ.20 లక్షలతో పనులు ప్రారంభించారు. ఈ పనులు పూర్తవగానే మరో రూ.20 లక్షలు మంజూరు కానున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని యూజీసీ నిధులు కేటాయించారు. విద్యావ్యవస్థను పటిష్టం చేసేందుకు, విద్యార్థినులను కళాశాల వైపు తీసుకు వచ్చేందుకు ఇది దోహదం చేయనుంది.



నిర్మాణంలో ఉన్న వసతి గృహం

కళాశాలకు ప్రయోజనం



వసతిగృహం వల్ల ఈ ప్రాంతానికి ఎంతో మేలు జరగనుంది. కళాశాలలో ఎక్కువమంది ఆడపిల్లలు చేరేందుకు వచ్చే ఏడాది ఉపయోగ పడుతుంది. తల్లిదండ్రులు తమ పిల్లలు వసతి గృహంలో ఉండి చదువుకునేందుకు ఇష్టపడతారు. ప్రతిరోజు ఇతర ప్రాంతాల నుంచి కళాశాలకు రావాలంటే ఆడపిల్లలకు ఇబ్బందులు ఉన్నాయి. ఈ సమస్యలు వసతి గృహం ద్వారా తీరనున్నాయి. **- ఆశీర్వాదం, తాత్కాలిక ప్రిన్సిపల్, ఎస్‌కేబీఆర్ డిగ్రీ కళాశాల, మాచర్ల**

చదువుకు ప్రాధాన్యం



ఆడపిల్లలకు వసతిగృహం ఉండటం వల్ల చదువుపై దృష్టి పెట్టేందుకు దోహదం చేస్తుంది. ప్రతిరోజు ఇతర ప్రాంతాల నుంచి కళాశాలకు వచ్చి వెళ్లడం వల్ల వ్యయ, ప్రయాస పడాలి. బస్సుల్లో వచ్చి వెళ్లేందుకు తల్లిదండ్రులు పలువురు ఇష్టపడటం లేదు. వసతి గృహంలో ఉంటే కళాశాల నుంచి నేరుగా వెళ్లిపోయి, చదువుపై ధ్యాస పెట్టి మంచి ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుంది. **- ప్రణతి, కామర్స్ డిపార్ట్‌మెంటు హెచ్‌ఓడీ, ఎస్‌కేబీఆర్ కళాశాల**

మాచర్లకు వరమే



మాచర్ల ఎస్‌కేబీఆర్ కళాశాలలో మహిళా వసతి గృహం రావడం నిజంగా వరం. కళాశాల ఊరికి చివరిగా ఉండటంతో విద్యార్థినులు చేరేందుకు ఇష్టపడటం లేదు. ప్రస్తుతం కళాశాలకు అనుబంధంగా వసతిగృహం రావడం కళాశాలలో విద్యార్థినుల సంఖ్య పెంచేందుకు దోహదం చేస్తుంది. **- ధనలక్ష్మి, డిగ్రీ విద్యార్థిని**



కళాశాలలో డిగ్రీ విద్యార్థినులు

ప్రత్యక్షంగా కష్టాలు చూస్తున్నా



వసతిగృహం లేక ఆడపిల్లలు పడే కష్టాలు నేను ప్రత్యక్షంగా చూస్తున్నా. ప్రతిరోజు నేను నడికూడి నుంచి మాచర్లకు వస్తున్నా. బస్సులో ఇబ్బందులు చాలానే ఉంటాయి. మాచర్లలో వసతి గృహం కోసం డిగ్రీ చేరే సమయంలో నేను, మా నాన్న వెతికాం. ఎక్కడా లేవు. ప్రస్తుతం మాచర్లలో వసతి గృహం వస్తోందంటే నాకన్నా సంతోషించేవారు ఎవరు ఉండరేమో. ఆడపిల్లల చదువుకు ప్రభుత్వ వసతి గృహం ఎంతో దోహదం చేస్తుంది. **- లక్ష్మి, డిగ్రీ విద్యార్థిని**

ఆ సందడంతా వారిదే

గణపతి ప్రథమ పూజ్యుడు.. విఘ్న వినాశకుడు ..విద్యలకు ఒజ్జ అయిన ఆయన్ను పూజించే వారికి కొండంత అండ. అందుకే ఏటా వినాయక చవితికి గణేష్ ఉత్సవాలు విద్యార్థులు, యువకులు, పెద్దలు వేడుకగా నిర్వహించటం పరిపాటి. వీరికి తీసిపోని విధంగా మహిళలు దశాబ్దంగా నిర్వహిస్తున్నారు. చందాలు వసూలు నుంచి పూజా కార్యక్రమాలు, అన్నదానం, విగ్రహ నిమజ్జనం దాకా మహిళలే నిర్వహిస్తున్నారు. వారే పిడుగురాళ్ల చెందిన పోస్టాఫీసు బజారు మహిళలు. వీటితో పాటు పలు ఉత్సవాలు, సేవా కార్యక్రమాలు చేస్తూ పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.

మహా గణపతికి మహిళలు పూజలు

దశాబ్దం నుంచి ఉత్సవాలు



గణేష్ విగ్రహ నిమజ్జనంలో మహిళలు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే

పిడుగురాళ్లలోని పోస్టాఫీసు బజారు, ఆపరసర బజారులో 50 దాకా కుటుంబాలు ఉన్నాయి. వీటిలో కొంతమంది మహిళలు షిర్డీ సత్సంగ్ బృందంగా ఏర్పడి ప్రతి గురువారం ఒకరి ఇంటిలో భజన నిర్వహిస్తున్నారు. 13 ఏళ్ల నుంచి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ బృందంలోని సభ్యురాలైన గుంటుపల్లి సుమతి మనం కూడా మగవారిలాగే గణేష్ ఉత్సవాలు చేస్తే బాగుంటుందని బృందంలోని సభ్యులతో చెప్పింది. అందరూ అంగీకారం తెలిపారు. ఈ బృందంలోని మహిళలు అందరూ ఎవరికి చేతనైనంత వారు చందాలు అందజేస్తారు. ఆ బజారులో ఉన్న ఇంటింటికీ వారు తిరిగి వసూలు చేస్తారు. ఇతర మహిళలను కూడా ఈ గణేష్ ఉత్సవ కమిటీలో ఉంటారు. అందరిలాగానే పందిరి ఏర్పాటు చేసి వేదిక మీద వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఆ బజారు మొత్తం కూడా విద్యుత్తు దీపాలు వేయిస్తున్నారు. వినాయక చవితి పండుగ నాడు గణేష్ విగ్రహానికి కుటుంబ సభ్యులతో సహా అందరూ అక్కడకు వచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. రాత్రికి భజన చేపడతారు. రెండోరోజు పిల్లలకు, పెద్దలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. మూడోరోజు అన్నదానం చేసి, లడ్డు వేలం నిర్వహించి ప్రత్యేక వాహనం మీద వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఊరేగింపులో మహిళలు భక్తిగీతాలు పాడుకుంటూ, భజన చేస్తూ ఊరేగించి గోవిందపురం వద్ద కృష్ణానదిలో నిమజ్జనం చేస్తారు. ఉత్సవాల్లో ఆది నుంచి అన్నీ మహిళలే నిర్వహిస్తారు. మూడు రోజుల పాటు సాగే కార్యక్రమంలో మహిళలు ఐక్యంగా ఉండి నిర్వహించటం విశేషం.

సీతారాముల కల్యాణం కూడా..


ఈ సభ్యులు నాలుగేళ్ల క్రితం ఆ బజారులో పందిరి ఏర్పాటు చేసి శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు. భర్తలతో పాటు పీటల మీద కూర్చుని కల్యాణం నిర్వహించారు. ఈ శ్రావణ మాసంలో కనకదుర్గమ్మ తల్లికి సుమారు 50 మంది మహిళలు బోనాలు తీసుకొని ఊరేగింపుగా వెళ్లి సమర్పించారు. బ్రాహ్మణపల్లి సమీపంలో ఉన్న సాయిబాబాకు బంగారు బొట్టుబిళ్ల, చెవిపోగులు చేయించారు. ఏటా జూన్ 2న సభ్యులు వార్షికోత్సవం చస్తారు. సాయి వృద్ధాశ్రమంలో వృద్ధులకు కూడా రూ.10వేలు ఆర్థికసాయం సభ్యులు చేశారు.

అందరికీ తీసిపోని విధంగా..



వినాయక చవితి పండుగకు ముందు నుంచి మహిళలం అందరం సమావేశమై చందాలు వేసుకుంటాం. విగ్రహాన్ని మగవాళ్లు తెస్తారు. పూజా కార్యక్రమాలు, అన్నదానం, నిమజ్జనం మేమే కలిసికట్టుగా నిర్వహిస్తాం. ఏటా ఒక్కరు విగ్రహాన్ని అందజేస్తున్నారు. మరొకరు అన్నదానం చేస్తారు. ఈ మూడు రోజులు జరిపే ఉత్సవాలు మాలో ఐక్యతను పెంపొందిస్తున్నాయి. **- నెల్లూరి ప్రభావతి**

గురువు స్ఫూర్తితో..



గురువు స్ఫూర్తితో కొంత మంది మహిళలం కలిసి బృందంగా ఏర్పడ్డాం. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి గురువారం ఒకరి ఇంటిలో సత్సంగ్ నిర్వహిస్తున్నాం. మగవాళ్లు నిర్వహించే గణేష్ ఉత్సవాల్లో మద్యం తాగటం, ఇతర కార్యక్రమాలు చేస్తారు. అలా కాకుండా మహిళలు కూడా భక్తిభావంతో గణేష్ ఉత్సవాలు చేయాలని అందరం అనుకున్నాం. ఐక్యం ఉండి దశాబ్దం నుంచి నిర్వహిస్తున్నాం. **- గుంటుపల్లి సుమతి**



ఉత్సవాల్లో మహిళలు

మాలో ఐక్యత పెరిగింది..



ఏటా గణేష్ ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. మూడు రోజులు స్వామికి పూజా కార్యక్రమాలు నిర్వహించి అక్కడకు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేస్తాం. ఏటా రూ.70వేల దాకా చందాలు వసూలు చేస్తాం. సీతారాముల కల్యాణాన్ని నిర్వహించాం. ఇంకా కొన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తున్నాం. సేవా కార్యక్రమాల్లో భాగం సాయి వృద్ధాశ్రమానికి సాయం చేశాం. ఇంకా సేవా కార్యక్రమాలు చేస్తాం. **- బండ్ల రాధారాణి**

భక్తిభావం..

ఆలయానికి రూపం

దాత చేయూతతో నిర్మాణం అందుబాటులోకి రానున్న వినాయకుని గుడి

అదో జిల్లా సరిహద్దు ప్రాంతం. ఆ గ్రామంలో ఇతర ఆలయాలు ఉన్నా విఘ్న వినాయకుని ఆలయం మాత్రం లేదు. తొలి పూజల అందుకునే గణనాథుని ఆలయం లేక ఆ గ్రామ ప్రజలు చింతించేవారు. ఇది గుర్తించిన ఆగ్రామ వాసి.. దేవునిపై భక్తిభావంతో రూ.20 లక్షలు వెచ్చించేందుకు ముందుకు వచ్చారు. తన సొంత స్థలంలో నిర్మాణం ప్రారంభించారు.

నిజాంపట్నం, న్యూస్‌టుడే

మండల కేంద్రమైన నిజాంపట్నంలో వినాయకుని గుడి లేదు. దీంతో ఓ దాత ముందుకు వచ్చి ప్రజలందరికి అందుబాటులో ఉండేలా తన స్థలంలోనే తన నిధులతో గుడి నిర్మించి భక్తుల ఆధ్యాత్మిక సమస్య పరిష్కరించనున్నారు. నిజాంపట్నంలో పాత సినిమా హాలు వద్ద గ్రామానికి చెందిన మోపిదేవి నాగరాజు (పల్సర్ నాగరాజు) తన స్థలంలో తన సొంత నిధులు సుమారు రూ.20 లక్షలు వెచ్చించి వినాయకుడు గుడి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ నిర్మాణం పూర్తి అయితే తీరప్రాంతంలో వినాయకుడి గుడి సమస్య తీరనుంది.. భక్తులకు వినాయకుని గుడి సమకూరనుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధునాతన హంగులతో గుడి నిర్మించి భక్తులకు అందుబాటులోకి తెస్తానని ఆలయ నిర్మాణదాత తెలిపారు. తన చిరకాల కోరిక వినాయక గుడి నిర్మాణం అని.. అది నిర్మించి తీరప్రాంత భక్తులకు తనవంతు ఆధ్యాత్మిక సమస్య పరిష్కారిస్తానని నాగరాజు పేర్కొన్నారు.



నిర్మాణంలో వినాయకుని గుడి

మీకు వద్దా ఆ ధీమా?


బీమాతో ఉపాధి కూలీలకు భరోసా

అవగాహన లేక పొందలేని వైనం



చిలకలూరిపేట గ్రామీణ న్యూస్‌టుడే

రాష్ట్ర ప్రభుత్వం కార్మికశాఖ ద్వారా కార్మికులకు అందిస్తున్న బీమా పథకాన్ని ఉపాధి హామీ కూలీలకు కూడా వర్తింప చేస్తున్నారు. దీనిపై అవగాహన లేక చాలామంది వినియోగించు కోలేదు. ఇప్పుడు అందరికీ చంద్రన్న బీమా పథకం ఉంది కదా అని చాలామంది సరిపెట్టుకుంటున్నారు. అయితే చంద్రన్న బీమాలో కొన్ని రాయితీలు మాత్రమే ఉండగా కార్మికశాఖ ద్వారా అమలు చేస్తున్న బీమాలో అదనపు అవకాశాలు ఉన్నాయి. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోంది. కూలీల కుటుంబాలకు భరోసా కల్పించేందుకు ప్రమాదవశాత్తు కూలీలు మరణించినా, అంగ వైకల్యం పొందినా వారి కుటుంబం వీధిన పడకుండా బీమా పథకాన్ని వర్తింపజేస్తోంది. భవన నిర్మాణ కార్మికులకు వర్తించే సౌకర్యాలను ఉపాధి కూలీలకు కూడా వర్తింపజేస్తూ వారికి లబ్ధిచే కూరేలా రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. చంద్రన్న బీమా పథకం ఉందన్న ధీమాతో ఈ పథకాన్ని కొందరు నిర్లక్ష్యం చేస్తున్నారు. జిల్లాలో మొత్తం ఉపాధి హామీలో 7.8 జాబ్‌కార్డుల్లో 6.5 లక్షల మందికి పైగా కూలీలు ఉన్నారు. సగటున ఏటా పనులకు వస్తున్న వారు 4.25 లక్షల మంది ఉన్నారు. వీరంతా ఈ పథకం ఉపయోగాలు తెలుసుకుని బీమా ప్రీమియం చెల్లిస్తే ప్రయోజనం పొందవచ్చు.



ఏం చేయాలంటే..

కార్మికుల బీమా పథకాన్ని ఉపాధి హామీ కూలీలు పొందాలంటే ఒక్కొక్కరికి సభ్యత్వ నమోదుకు రూ.50, నెలకు ఒక రూపాయి చొప్పున అయిదేళ్ల వరకు రూ.60 మొత్తం బీమా కోసం రూ.110 కార్మికశాఖ అందించే ఫార్మేట్ ప్రకారం చలానాను ఆంధ్రాబ్యాంకులో తీయాలి. అనంతరం ఉపాధి సిబ్బంది, కార్మికశాఖ అధికారులు కలిసి వారి వద్ద ఉన్న దరఖాస్తును పూరించి నిబంధనల ప్రకారం సంవత్సరంలో 50 పని దినాలు చేసినట్లు ఆన్‌లైన్ పత్రం, రెండు ఫొటోలు, రేషన్‌కార్డును జతచేసి సంబంధిత అధికారులకు లేదా నేరుగా కార్మికశాఖ కార్యాలయానికి వెళ్లి అందజేయాలి. దీని ద్వారా ఈ పథకంలో వారు నమోదవుతారు.

ఎవరు అర్హులు

భవన నిర్మాణ కార్మికుల బీమా పథకం ఉపాధి హామీ కూలీలకు కూడా వర్తించాలంటే ఉపాధి పథకంలో సంవత్సరంలో కనీసం 50 రోజులు పనిచేసి ఉండాలి. 50 రోజులు పనిచేసినట్లు తప్పనిసరిగా సంబంధిత ఏపీవో ద్వారా ఆన్‌లైన్ పత్రాన్ని కార్మికశాఖ కార్యాలయంలో అందజేయాలి. 18 నుంచి 59 ఏళ్ల వయస్సు కలిగినవారు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఇలా చేసుకున్న వారికి ప్రభుత్వం గుర్తింపు కార్డులను అందజేస్తుంది.

పొందే సాయం

దరఖాస్తు చేసుకుని గుర్తింపు కార్డు పొందిన వ్యక్తి సాధారణ మరణం పొందితే రూ.30 వేల ఆర్థికసాయం అందజేస్తారు. మహిళా కూలీలైతే ప్రసూతి సమయంలో కాన్పు ఖర్చు కోసం రూ.20 వేలు అందజేస్తారు. కూలీల కుమార్తెలకు వివాహం చేయాల్సి వస్తే అందుకు ఖర్చుల కింద రూ.10 వేలు, ప్రసూతి సమయంలో కూడా రూ.20 వేలు అందజేస్తారు. దరఖాస్తుదారులు అనారోగ్యంతో వైద్యశాలలో చేరితే రూ.9 వేలు ఖర్చుల కోసం ఇస్తారు. ఒకవేళ ప్రమాదంలో మరణిస్తే రూ.5 లక్షలు కుటుంబానికి ఇస్తారు.

అందే ప్రయోజనం

ప్రమాదంలో మరణిస్తే రూ.5 లక్షలు అందజేస్తారు. సాధారణ మరణం సంభవిస్తే రూ.30 వేలు చెల్లిస్తారు. అంగవైకల్యం కలిగితే రూ.3,62,500 అందజేస్తారు. 9,10, ఇంటర్ విద్యార్థులున్న వారికి ఏడాదికి రూ.1200 చొప్పున ఇద్దరు పిల్లలకు ఉపకార వేతనాలు అందజేస్తారు. (కార్మిక శాఖ అందించే ఇతర రాయితీలు చంద్రన్న బీమాలో లేవు). ఉపాధి కూలీలందరికీ ఈ పథకాలపై అవగాహన కల్పించి వారిని కార్మికశాఖ అందించే బీమాలో నమోదు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకుంటే ప్రభుత్వం అందించే పలు రాయితీలు పొందే వీలుంటుంది.

సద్వినియోగం చేసుకోవాలి



జిల్లాలో ఉపాధి జాబ్‌కార్డు కలిగి 50 రోజులు పని దినాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ ఈ పథకంలో చేరేందుకు అర్హులు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్క ఉపాధి కూలీ సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని అందరూ అందిపుచ్చుకోవాలి. ఇప్పటి వరకు 50 రోజులు పని దినాలు పూర్తి చేసుకున్న వారు జిల్లాలో 34,681 మంది ఉన్నారు. **- శ్రీనివాసరావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ సంచాలకుడు, గుంటూరు**

Junior Inter STUDY PLAN

Zoology

In IPE, the Zoology Paper is for 60 marks. Out of the 60 marks, 20 marks are allocated for Very Short Answer Questions [VSAQ : 10 questions × 2 marks], 24 marks are allotted for Short Answer Questions [SAQ : 6 questions × 4 marks] and 16 marks for Long Answer Questions [LAQ : 2 questions × 8 marks]. The syllabus of Zoology is divided into 8 Units. Weightage (approximate) of Marks for each unit is given below:

S. No.	Unit	Marks Allocated
I	Diversity of Living World	06
II	Structural Organisation in Animals	10
III	Animal Diversity - I (Nonchordates)	06
IV	Animal Diversity - II (Chordates)	06
V	Locomotion and Reproduction in Protozoans	08
VI	Biology in Human Welfare	14
VII	*Periplaneta americana* (Type Study)	12
VIII	Ecology and Environment	14

- As there is no choice for VSAQ, all questions should be answered. To answer these questions, all topics are to be understood clearly, read thoroughly and remember the subject matter. Answer for these questions must be direct and brief. For example...

Q. A person is suffering from bowel irregularity and abdominal pain. His stools contains blood and mucus. Based on these symptoms, name the disease and the causative organism.

Ans. a. Disease : Intestinal amoebiasis / Amoebic dysentery.

b. Causative organism: *Entamoeba histolytica*

- Eight SAQ will be given. One has to answer any six in 15-20 lines each. Some questions are related to drawing the diagram and labelling also. Answer for some SAQ may not be in 20 lines and for some, it may be more than 20 lines. Hence, do not count the number of lines. Write the perfect and complete answer. If diagram is asked, draw it with a sharply pointed pencil and label the parts towards right side. If space is not sufficient, write on left side also. Generally diagrams are asked from the units II and VII.
- Regarding LAQ, three questions will be given. You have to answer any two which are familiar to you. Each answer should be in 45-60 lines. Illustrations are also necessary for these questions. This type of questions are selected from the units II, VI, VII and VIII.

Important...

- *Generally for IPE, the questions for public examination are selected from the list of questions given at the end of each unit of BIE / Telugu Akademi Text Book.*
- *While preparing a unit, first read LAQ. They cover some SAQ and VSAQ.*
- *Then read remaining SAQ. They cover some VSAQ. Then read the remaining VSAQ.*

Generally, the aim of a student joined in Intermediate Bi. P. group is to secure a seat in a reputed Medical College to study M.B.,B.S. or other allied Medical Course. To get a seat in M.B.,B.S. one has to face the National Eligibility Entrance Test (NEET) and secure a good rank. Hence, while preparing for Intermediate Public Examination (IPE), critical, analytical and planned study is required.

ప్రతిభ

Tips to tap good score...



Writer:
K. Sreeramulu
Subject Expert

Syllabus and Questions

I. Zoology - Diversity of Living World

- Generally a two marks question will be given from this unit from branches of Zoology, species, nomenclature etc.
- Four marks question is generally given from basic concepts of classification, species concept and biodiversity.

II. Structural Organisation in animals

- From the topics symmetry-types, body cavity-types two and four marks questions are common. From animal tissues, two and four marks, diagram related questions and sometimes eight marks question may be asked.

III. Animal Diversity - I


- This unit is related to the characters and classification of non-chordates. Two and four marks questions are asked from this unit.
- To study the characters, classification; characters of different classes and examples - one has to prepare tables with the help of your text book. Hence, it becomes easy to remember the features and examples.

IV. Animal Diversity - II

- From this unit two and four marks questions are asked from the characters, classification and examples of chordates.
- As in unit III, prepare tables with the help of your text book. So that it becomes easy to remember the things.


V. Locomotion and reproduction in protozoans

- Generally two and four marks questions will be given from this unit.
- Prepare tables regarding locomotory organelles and examples of protozoans and study them.
- Study the mechanisms of locomotion.
- Practice the diagrams of *Euglena* and *Paramoecium*.
- Read the transverse and longitudinal binary fission and definition of conjugation.



Euglena

Send your feedback to
pratibhadesk@eenadu.net




Paramoecium

VI. Biology in Human welfare


- As more marks are allocated to this unit, concentrate much on this unit.
- Study the types of parasites, hosts, effects of parasites on their hosts thoroughly.
- Keep special attention on structure, life history and pathogenecity of *Entamoeba histolytica, Plasmodium, Ascaris* and *Wuchereria*.
- Also study the symptoms, causative organism and control of typhoid, Pneumonia, common cold and ring worm disease besides TDA abuse.
- All the three types of questions will be given in this unit.

VII. *Periplaneta americana* (Cockroach)

- This unit contains structure, locomotion and body systems of cockroach.
- From the body systems eight marks question may be asked.
- Practice all diagrams thoroughly for a four marks question.
- As this unit is also allocated by more marks, much attention is needed.



Salivary glands of Cockroach



Mouth parts of Cockroach

For Tenth, Intermediate Study material please visit...
www.eenadupratibha.net

VIII. Ecology and Environment

- Like units VI and VII, for this unit also more marks are allotted. At the same time, quantity of subject matter is also more.
- As all the topics are related the activities going on around us, understanding these topics is very easy and interesting also.
- Different definitions, abiotic factors in ecosystem and their effects on organisms; population interactions, adaptations, food chains, food web, energy flow, nutrient cycles, pollution etc. need special attention.
- All the three types of questions will be given in this unit.
- While reading concentrate your mind on the Lesson. Victory is yours.

Remember...

- ✓ You have to read more and more. To acquire good knowledge on particular topics you have to read more. Make note of points of what you read. Because it's all about Latin and Greek terms and terminologies in Zoology.
- ✓ Get the latest edition of Zoology Text Book Published by the Telugu Akademi / Board of Intermediate Education for reference and thorough study of the topics.
- ✓ You have to practice a much. Write the answers again and again. It seems laborious and old fashioned but one advantage through practice is you can improve your writing skills and your writing speed increases.
- ✓ An important aspect in Zoology is diagrams. Diagrams are the key factors during your exam preparation. If you study a topic straight, you might not understand it, but with diagram, the same concept can understood well. And during exams, one method which would more appropriate is, draw the diagram first, you can explain the concept easily referring to the diagram, chances of missing the points will be less.
- ✓ Develop patience. Every concept cannot be easily understood. If any concept is taking more time, leave it and begin with easy one. It will build your confidence and you can take on the earlier concept with ease.
- ✓ Start preparing as early as possible. Do not wait till the end. Opening the book at the last moment makes you panic and results in great disappointment.

భారతదేశంలోని ఆర్థిక సంస్కరణలను మూడు ప్రతిపాదనలకు సంబంధించిన అంశంగా పరిగణించాలి. అవి: ప్రయివేటీకరణ, సరళీకృత విధానాల అమలు, ప్రపంచీకరణ. ప్రయివేటీకరణ - ప్రభుత్వరంగ సంస్థలు, విధులను ప్రయివేటు రంగపరం చేయడాన్ని తెలుపుతుంది. సరళీకృత విధానాలు - ప్రభుత్వ ఆంక్షలు, నియంత్రణలను సడలించి పారిశ్రామిక, ద్రవ్య, విత్త, విదేశీ విధానం, విదేశీ పెట్టుబడుల్లో ఉదార వైఖరిని పాటించడాన్ని వివరిస్తాయి. ప్రపంచీకరణ - మూలధనం, సాంకేతిక విజ్ఞానం, వస్తుసేవలు, శ్రామిక గమనశీలతపై ఆంక్షలను తొలగించి స్వేచ్ఛా విధానం ద్వారా 'విశ్వ గ్రామానికి' మార్గం సుగమం చేయడాన్ని సూచిస్తుంది.

ప్రతిభ

ప్రపంచీకరణ అంటే ఏమిటి...?

జనరల్ స్టడీస్

ఇండియన్ ఎకానమీ



రచయిత
సీహెచ్. వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు

సంస్కరణలకు పూర్వం భారతదేశంలో వృద్ధిరేటు అల్పంగా, అసంతృప్తికరంగా ఉండేది. దీనికి కారణం ప్రభుత్వరంగ సంస్థల అసమర్థత, ప్రయివేటు రంగంపై నియంత్రణలు, విదేశీ మూలధనం, విదేశీ పెట్టుబడులపై ఉన్న ఆంక్షలు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో 1991 ప్రారంభంలో భారతదేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. 1980 దశకంలో భారత ప్రభుత్వం అమలు చేసిన సురక్షితంకాని స్థూల ఆర్థిక విధానాలే ఆర్థిక అసమతౌల్యానికి దారితీశాయి. 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 5.1 శాతంగా ఉన్న కోశలోటు 1990-91 నాటికి 7.8 శాతానికి చేరుకుంది. ఈ లోటు సర్దుబాటు కోసం ప్రభుత్వం దేశీయ రుణ సమీకరణ చేసింది. 1980-81 లో ఈ రుణం స్థూల దేశీయోత్పత్తిలో 30 శాతం కాగా, 1990-91 నాటికి 50 శాతానికి చేరింది. ఇంతేకాకుండా విదేశీ వ్యాపార చెల్లింపుల శేషపు కరెంట్ ఖాతా లోటు 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 1.39 శాతం లేదా 2 బిలియన్ డాలర్లు కాగా, 1990-91 నాటికి 3.9 శాతం లేదా 9.7 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఈ విపత్కర పరిణామాల కారణంగా భారత ప్రభుత్వ విదేశీ రుణం 1980-81 లో జీడీపీలో 12 శాతం ఉండగా, 1990-91 నాటికి 23 శాతానికి చేరింది. విదేశీ మారక నిధులు కేవలం ఒక వారానికి సరిపడే దిగుమతుల స్థాయికి పడిపోయాయి. ద్రవ్యోల్బణం 1980-81 లో 6.7 శాతం నమోదు కాగా 1990-91 నాటికి 10 శాతానికి చేరుకుంది. దీనికి తోడు 1990 ఆఖరి దశకంలో ఏర్పడిన గల్ఫ్ సంక్షోభం పెట్రోలు ధరల పెరుగుదలకు కారణమై ఆర్థిక సంక్షోభాన్ని మరింత తీవ్ర స్థాయికి చేర్చింది.

ఆర్థిక సంక్షోభాన్ని నివారించి అంతర్గత, బహిర్గత నమ్మకపు స్థాయిని నిలబెట్టుకోవడానికి అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావు, ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ చొరవతో 1991 లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టారు. అందుకే వీటిని 'రావు-మన్మోహన్ నమూనా' అని కూడా పిలుస్తారు. ఈ సంస్కరణల ఫలితంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థలో చెప్పుకోదగ్గ స్థాయిలో విధానపరమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వం ప్రపంచస్థాయిలో దేశం శీఘ్రతర ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ (LPG) విధానాన్ని అమలు చేసింది.

ఆర్థిక సంస్కరణల లక్ష్యాలు

ఎ) కోశ లోటును, రెవెన్యూ లోటును తగ్గించడం.
బి) ప్రభుత్వరంగ పరిధిని తగ్గించి, ప్రయివేటు రంగానికి అప్పగించడం.
సి) పారిశ్రామిక లైసెన్సులు ఎత్తివేయడం.
డి) విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడం, విదేశీ వ్యాపారంలో సుంకాలు, కోటాలు ఎత్తివేయడం.
ఇ) ఆర్థిక వృద్ధిరేటును పెంచడం.
ఎఫ్) సంపూర్ణ ఉద్యోగితను సాధించడానికి ఉపాధిని విస్తరించడం.
జి) పేద, ధనిక వర్గాల మధ్య వ్యత్యాసాలు తగ్గించడం.
హెచ్) దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభాను తగ్గించడం.
ఐ) ప్రాంతీయ అసమానతలు తగ్గించడం.

సంస్కరణల్లోని ముఖ్యాంశాలు

1980 వ దశకం మధ్యలో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం విదేశీ వర్తకం, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, విదేశీ మూలధనంపై ఆంక్షలను సడలించడానికి ప్రయత్నించినప్పటికీ, పూర్తిస్థాయి సంస్కరణలు మాత్రం 1991 లోనే జరిగాయి. ఈ నూతన ఆర్థిక సంస్కరణలను రెండు విధాలుగా చెప్పవచ్చు. 1) స్వల్పకాలానికి సంబంధించిన స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు, 2) దీర్ఘకాలానికి సంబంధించిన నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు.

స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు

ఆర్థిక వ్యవస్థలో వెంటనే సర్దుబాటు చేసేందుకు ఉపయోగించిన ఈ చర్యలనే డిమాండ్ నిర్వహణ చర్యలు అంటారు. దీనిలో భాగంగా ద్రవ్య సప్లయ్‌ని తగ్గించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం, కోశ సర్దుబాటు చర్యల్లో భాగంగా రాబడిని పెంచి, వ్యయాలను తగ్గించడం, విదేశీ చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు మూల్యహీనీకరణ లాంటి చర్యలను సూచించారు.

వీటిలో ప్రధానంగా పన్ను రాబడిని పెంచేందుకు 1991, 1998 లలో రాజా చెల్లయ్య కమిటీని, ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించేందుకు 2000 లో గీతాకృష్ణన్ కమిషన్‌ను నియమించారు. ఇవేకాకుండా పన్నేతర రాబడిని పెంచేందుకు నీటిపారుదల, విద్యుత్, రోడ్లు మొదలైన వాటిపై యూజర్ చార్జీలు విధించారు. కోశలోటును తగ్గించేందుకు భారత ప్రభుత్వం 2003 లో 'కోశ సంస్కరణల బడ్జెటరీ నిర్వహణ చట్టాన్ని' (FRBM) ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా అన్ని రాష్ట్రాలు రెవెన్యూ లోటును 2008–09 నాటికి 0 శాతానికి, కోశలోటును 3 శాతానికి తగ్గించగలగాలి. ఈవిధంగా తగ్గించిన రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుంది. విదేశీ వ్యాపార చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు 1991 జులై 1, 3 తేదీల్లో రెండుసార్లు మూల్యహీనీకరణ (18% నుంచి 19% మేరకు) చేశారు.

నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు

ఇవి దీర్ఘ కాలానికి చెందినవి. సప్లయ్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించినవి. దీనిలో భాగంగానే భారత ప్రభుత్వం సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ అనే మూడు విధానాలను ప్రవేశ పెట్టడానికి కృషిచేసింది.

సరళీకరణ (Liberalisation)

ప్రభుత్వం నియంత్రిత, కేంద్రీకృత ఆర్థిక వ్యవస్థకు స్వేచ్ఛను కల్పించడాన్ని 'సరళీకరణ' అంటారు. అంటే ప్రభుత్వ జోక్యం తగ్గించి, మార్కెట్ శక్తులకు స్వేచ్ఛను కల్పించడం. లైసెన్సులు, పెట్టుబడి లాంటి విషయాల్లో సరళీకరణ వైపు మొగ్గుచూపారు. సంస్కరణలకు పూర్వం ఏ పరిశ్రమ స్థాపించాలన్నా ప్రభుత్వం నుంచి లైసెన్సులు పొందాల్సి వచ్చేది. కానీ, 1991 ఆర్థిక సంస్కరణల్లో భాగంగా, సరళీకరణ విధానం ద్వారా 18 రకాల పరిశ్రమలు మినహా మిగతా వాటికి లైసెన్సులు ఎత్తివేశారు. ప్రస్తుతం వీటి సంఖ్యను ఆల్కహాలు, సిగరెట్లు, ప్రమాదకర రసాయనాలు, రక్షణ పరికరాలు, పారిశ్రామిక పేలుడు పదార్థాల్లాంటి 5 పరిశ్రమలకు పరిమితం చేశారు.

విదేశీ పెట్టుబడులపై పరిమితిని సవరించారు. 49 శాతం అనే పరిమితిని ఎత్తివేశారు. చాలా పరిశ్రమల్లో 74 శాతం వరకు, కొన్ని గుర్తించిన పరిశ్రమల్లో 100 శాతం విదేశీ పెట్టుబడులను ఆహ్వానించారు. గనులు, పోర్టులు, టూరిజం, తేయాకు, కాఫీ, రబ్బరు లాంటి తోట పంటలు, కొరియర్ సేవలు లాంటి వాటిలో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించారు.

ఏకస్వామ్యాల నియంత్రణ చట్టం (MRTP) పరిశ్రమల స్థాపన, విస్తరణకు అవరోధంగా మారిందని గుర్తించి సరళీకరణలో భాగంగా దీన్ని సవరించారు. మౌలిక రంగాలను ప్రభుత్వ రంగానికి పరిమితం చేసి, ఇతర పరిశ్రమల్లో ప్రయివేటు పెట్టుబడులను ప్రోత్సహించారు. పారిశ్రామిక తీర్మానాల్లో పరిశ్రమలను అత్యంత ప్రభావితం చేసిన వాటిలో 1991, జులై 24 న ప్రవేశపెట్టిన తీర్మానం ప్రధానమైంది. ప్రపంచీకరణ భావాలు దీనిపై ప్రభావం చూపాయి. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవడానికి విధానాలను సరళతరం చేశారు. 1991 నుంచి విదేశీ మారక నియంత్రణ చట్టాన్ని (FERA) సడలిస్తూ, విదేశాల్లో భారతీయులు జరిపే లావాదేవీల విషయంలో స్వేచ్ఛను పెంచారు. చివరకు FERA ను 1999 లో విదేశీ మారక నిర్వహణ చట్టం (FEMA) గా మార్చారు. FEMA ను 2000 జూన్ 1 నుంచి అమల్లోకి తెచ్చారు.

ప్రయివేటీకరణ (Privatisation)

గత రెండున్నర దశాబ్దాలుగా ఎంతో ప్రాచుర్యం పొందిన పదం ప్రయివేటీకరణ. దీనికి అర్థం ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేసే కార్యకలాపాల నుంచి ప్రభుత్వం వైదొలగి, మార్కెట్ వ్యవస్థను పటిష్ఠం చేయడం. పబ్లిక్ సంస్థల యాజమాన్యం, నిర్వహణ భారాన్ని ప్రయివేటుపరం చేసే ప్రయివేటీకరణ ప్రక్రియను 1969 లో ఆచార్య పీటర్ డ్రకర్ తన 'The Age of Discontinuity' లో ప్రస్తావించారు. 1980 లో మార్గరెట్ థాచర్ ఇంగ్లండ్‌లో పబ్లిక్ రంగ సంస్థలను ప్రయివేటు సంస్థలకు అప్పగించే ప్రక్రియ చేపట్టడంతో ఈ భావన ప్రాచుర్యంలోకి వచ్చింది.

1980 లలో మన దేశంలో కొన్ని రంగాల్లో ప్రయివేటీకరణ ప్రవేశ పెట్టినప్పటికీ ఆశించిన ఫలితాలనివ్వలేదు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ పరిణామాలు, దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం కారణంగా 1991 లో ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానం ప్రయివేటీకరణ ప్రక్రియకు పెద్దపీట వేసింది. పబ్లిక్‌రంగ సంస్థల యాజమాన్యం, ఆస్తులు ప్రయివేటుపరం చేయడం వల్ల సంస్థ యాజమాన్య సామర్థ్యం మెరుగుపడి, ఆర్థిక సమర్థత పెరుగుతుందన్న వాదం బలపడింది.

ప్రయివేటీకరణ ప్రక్రియను మన దేశంలో Disinvestment, ఇంగ్లండ్‌లో Denationalisation, ఆస్ట్రేలియాలో Prioritisations, బొలీవియాలో Industrial transition, బ్రెజిల్‌లో Destatisations, న్యూజిలాండ్‌లో Assets Sales Programme అనే భావనల ద్వారా అమలుచేస్తున్నారు.

1991 లో ప్రయివేటీకరణలో భాగంగా ప్రభుత్వానికి కేటాయించిన పరిశ్రమలను ప్రయివేటు రంగానికి అప్పగించారు. తద్వారా ప్రభుత్వ రంగానికి కేటాయించిన పరిశ్రమలను 8 కి తగ్గించారు. ప్రస్తుతం ఈ పరిశ్రమల సంఖ్యను 2 కి తగ్గించారు. అణుశక్తి, రైల్వే రవాణా మినహా మిగతా అన్ని పరిశ్రమలను ప్రయివేటు రంగంలో స్థాపించుకోవచ్చు.

ప్రయివేటీకరణలో భాగంగానే ప్రభుత్వరంగ సంస్థల్లోని పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని రూపొందించారు. ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రభుత్వానికి ఉన్న వాటాలను ప్రజలకు, సంస్థలకు, మ్యూచువల్ ఫండ్స్‌కు అమ్మివేయడాన్ని 'పెట్టుబడుల ఉపసంహరణ' (Disinvestment) అంటారు. వ్యూహాత్మకంకాని ప్రభుత్వరంగ సంస్థల్లో భారీగా పేరుకుపోయిన ప్రభుత్వ వనరులను సాంఘిక రంగం వైపు మళ్లించడం, మితిమీరుతున్న ప్రభుత్వ రుణ భారాన్ని తగ్గించే లక్ష్యంతో పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని ప్రవేశపెట్టారు. పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా వచ్చిన నిధులను 75 శాతం సాంఘిక సేవలపై, మిగిలిన 25 శాతం లాభాలు వచ్చే ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడులు పెడతామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

ప్రభుత్వం అనుసరించే సరైన పెట్టుబడుల ఉపసంహరణ వ్యూహాన్ని సూచించమని ప్రొఫెసర్ రంగరాజన్ అధ్యక్షతన 1992 లో కమిటీని నియమించారు. అదేవిధంగా దీర్ఘకాలంలో ఉత్తమమైన పెట్టుబడుల ఉపసంహరణ కార్యక్రమాన్ని సూచించేందుకు జి.వి.రామకృష్ణ అధ్యక్షతన 1996 లో పెట్టుబడుల ఉపసంహరణ కమిషన్‌ను నియమించారు. తర్వాత దీన్ని పునర్ వ్యవస్థీకరించి ఆర్.హెచ్.పాటిల్ అధ్యక్షతన కమిషన్‌ను నియమించారు. పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం 2000 లో పెట్టుబడుల ఉపసంహరణ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది.

ప్రపంచీకరణ (Globalisation)

వస్తుసేవలు, మూలధనం, సాంకేతిక విజ్ఞానం, శ్రామికుల ప్రవాహానికి ఎలాంటి అవరోధాలు ఏర్పడకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను అనుసంధానం చేసే ప్రక్రియను ప్రపంచీకరణగా వ్యవహరిస్తారు. ప్రపంచీకరణ నాలుగు అంశాల పరిధిలో జరుగుతుంది.

ఎ) వాణిజ్య అవరోధాలు తగ్గించి, వివిధ దేశాల మధ్య వస్తుసేవల ప్రవాహానికి ఉన్న ఇబ్బందులను తొలగించడం.
బి) సాంకేతిక విజ్ఞాన ప్రవాహానికి అనుకూల వాతావరణాన్ని కల్పించడం.
సి) మూలధన ప్రవాహానికి అనుకూల వాతావరణం కల్పించడం.
డి) శ్రామిక గమనశీలతను పెంచడానికి అనుకూలంగా ప్రోత్సహించడం.

ఆచార్య జగదీశ్ భగవతి 'దేశ ఆర్థిక వ్యవస్థను అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేసి వ్యాపారం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, స్వల్పకాల మూలధనం, మానవ వనరులు, సాంకేతిక విజ్ఞాన ప్రవాహాన్ని కొనసాగించడాన్ని స్వేచ్ఛా ఆర్థిక ప్రపంచీకరణ'గా నిర్వచించారు. 'దేశాల రాజకీయ సరిహద్దులను దాటి ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడమే ప్రపంచీకరణ' అని దీపక్ నాయర్ నిర్వచించారు.

ప్రపంచీకరణ లక్షణాలు

ఎ) అంతర్జాతీయ ద్రవ్య వ్యవహారాల్లో వేగవంతమైన వృద్ధి.
బి) వ్యాపార రంగంలో వృద్ధి వేగం సాధించడం, ప్రత్యేకించి బహుళజాతి సంస్థల వ్యాపార వృద్ధి.
సి) బహుళ జాతి సంస్థల ద్వారా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో పెరుగుదల.
డి) గ్లోబల్ మార్కెట్ల ఆవిర్భావం.
ఇ) రవాణా, కమ్యూనికేషన్ రంగాల శీఘ్రతర వృద్ధి వల్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించడం.

ప్రపంచీకరణ దిశగా చర్యలు

భారతదేశం ప్రపంచీకరణ దిశగా మూడు ముఖ్యమైన చర్యలను చేపట్టింది. i) రూపాయి బహిర్గత విలువ సవరణ, రూపాయి పరివర్తనం.
ii) దిగుమతుల సరళీకరణ.
iii) వివిధ దేశీయ ఉత్పత్తి రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం.

విదేశీ మారక ద్రవ్య మార్కెట్లో ప్రభుత్వ జోక్యం లేకుండా డిమాండ్, సప్లయ్ శక్తుల ద్వారా ద్రవ్యం విలువను నిర్ణయించడాన్ని ప్రపంచీకరణ ప్రక్రియలో అతి ముఖ్యమైన చర్యగా పరిగణిస్తున్నారు. 1991 లో నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన తర్వాత రూపాయిని పరివర్తనం చేసే ప్రయత్నం జరిగింది. ఈ దిశగా భారత ప్రభుత్వం రెండు దశల్లో జులై 1, 3 తేదీల్లో రూపాయి విలువను 18-19 శాతం వరకు తగ్గించి, మూల్యహీనీకరణ చేసింది.

ఆ తర్వాత సంపూర్ణ పరివర్తనం (Full Convertability) లక్ష్యాన్ని చేరుకునే ప్రయత్నంలో పురోగమన చర్యలు చేపట్టింది. 1992-93 బడ్జెట్‌లో పాక్షిక పరివర్తనం ద్వారా ద్వంద్వ మారకరేటు విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ పద్ధతిలో 40 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను అధికార రేటు వద్ద, మిగిలిన 60 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద ఎగుమతిదారులు పరివర్తనం చేసుకున్నారు. 1993-94 బడ్జెట్‌లో వాణిజ్య ఖాతా లావాదేవీల ద్వారా పొందిన మారకపు ద్రవ్యాన్ని సంపూర్ణంగా (మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద) పరివర్తనం చేసుకునే అవకాశం కల్పించింది. 1994 ఆగస్టు 19 న వర్తమాన ఖాతా లావాదేవీలకు సంపూర్ణ పరివర్తనాన్ని ప్రవేశపెట్టింది.

బాలింతలకు బసవతారకం కిట్

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రభుత్వాసుపత్రుల్లో జన్మనిచ్చే తల్లులకు సకల సౌకర్యాలు సమకూర్చేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు ఎప్పటికప్పుడు తీసుకుంటోంది. ఈ క్రమంలో బిడ్డలకు జన్మనిచ్చిన తల్లులకు కిట్‌ను అందజేయబోతున్నారు. బాలింతలకు 'బసవతారకం' పేరుతో అందజేసే ఈ కిట్‌లో పలు రకాల వస్తువులు ఉంటాయి. అందులో శానిటరీ నాప్‌కిన్స్ ఏవిధంగా ఉంటే గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే వారికి అనువుగా ఉంటాయో తెలుసుకునేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అదనపు సంచాలకులు నీరద బుధవారం సర్వజనాసుపత్రికి వచ్చారు. పలువురు నర్సులతో చర్చించారు. ఒక నమూనాను తయారు చేయించుకుని తీసుకుని వెళ్లారు. పుట్టిన బిడ్డల ఆరోగ్య సంరక్షణను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 'బేబి కిట్'ను అందజేస్తోంది. వైద్య సేవలు పొందిన అనంతరం తల్లీ బిడ్డలను వారి ఇళ్ల వద్ద వదిలేందుకు తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ పేరుతో ప్రభుత్వం నుంచి సేవలు అందుతున్నాయి. ప్రస్తుతం శిశువులకు అందజేసే కిట్ ద్వారా కనిపించిన ప్రయోజనాల్ని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం తాజాగా తల్లులకు కిట్‌ను అందజేయాలని నిర్ణయించారు. ఈ నూతన కార్యక్రమాన్ని వచ్చే నెలలో ప్రారంభించేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.

రైలు కింద పడి యువతి మృతి

నూజండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని ఐనవోలు-గుండ్లకమ్మ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో యువతి రైలు కింద పడి మృతిచెందింది. ఈ సంఘటన బుధవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. నరసరావుపేట రైల్వే హెడ్ కానిస్టేబుల్ పీరా తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా కురిచేడు మండలం బయ్యారం గ్రామానికి



మృతిచెందిన రిబ్కా

చెందిన తానచింతల రిబ్కా (18) డోన్ నుంచి గుంటూరు వెళ్లే రైలు కింద పడి మృతిచెందింది. తండ్రి సుబ్బారావుకు మొత్తం ఆరుగురు సంతానం. వారిలో రిబ్కా పెద్దదని తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వాసుప్రతికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** శతక శంఖారావం ముగింపు మహోత్సవం... 06-30: **అన్నదాత,** 07-00: **ఈటీవీ న్యూస్,** 07-30: **శుభమస్తు:** విద్యాగణపతి ప్రత్యేకత ఏమిటి? వ్యాపారం పెరగడానికి గణేశ శ్రీవాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: **టాలీవుడ్ టైమ్,** 09-00: **ఈనాడు సినిమా: పాడుతా తీయగా...** (వినీత్, హీరా).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమ ఘుమలు 'వంకాయ బజ్జీ కూర', మీచేతి వంట 'పెసల పులావ్', **'మేథి క్యారెట్ ఫ్రై',** జస్ట్ ఎ మినిట్ **'బేసిన్ బర్ఫీ'** తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు** (విధి 2) (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్-2** (రిపీట్), 05-30: **ఆడాళ్లా మజాకా:** రావులపాలెం అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో..., 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్,** 09-30: **జబర్దస్త్:** మనసారా నవ్వుకోవడానికి మంచి సమయం..., 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డిజె రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డిజె
10:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)
బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30).
విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మిస్ 420 (అశ్విని నాచప్ప, రాజ్‌కుమార్), 10-00: మార్నింగ్ షో: రాధా కల్యాణం (రాధిక, చంద్రమోహన్), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: పోకిరి రాజా (వెంకటేశ్, రోజా), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఖబడ్దార్ (సాయికుమార్, భావన), రాత్రి: 7-00: ఫస్ట్ షో: బుద్ధిమంతుడు (ఏఎన్నార్), 10-00: యువ దర్శకుడు హను రాఘవపూడితో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: **బ్రేక్ ఫాస్ట్ షో** - ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో** – ఎగ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ చికెన్ నగ్గెట్స్, **ఉ.10.00:** **పిండివంటలు, ప్రసాదాలు** – చిట్టి చెగోడీలు & పులిహోర, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు** – స్వీట్ పన్నీర్ బుర్జీ, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ)** – డైజెస్టివ్ డ్రింక్, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - గన్ పౌడర్ & ఇడ్లీ, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** (తమిళనాడు క్యూసైన్) - డ్రై ఫ్రూట్స్ సుజీయాం, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్** – రామ్ లడ్డూ, **మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - బ్రేక్‌ఫాస్ట్ ఉప్మా, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - ప్రాన్స్ అండ్ బేబికార్న్ కట్‌లెట్, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మిక్స్డ్ క్యూసైన్)** – లాంబ్ స్కివర్స్ & జింజర్ గార్లిక్ ఆసియన్, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - చికెన్ మిర్చి బజ్జీ, **మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్** – పెరటి రుచులు, **మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్** – కొల్హాపూరి పన్నీర్, **మ.2.30: చోటా షెఫ్** – చికెన్ చీజ్, **మ.5.15: స్నాక్స్** - పన్నీర్ చీజ్ తవ రోటి.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **లాలిజో పాపాయి,** **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధివినాయక స్వామి మందిరం, ప్రభాదేవి, ముంబయి, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ అష్టవినాయక దర్శనం, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **లాలిజో పాపాయి,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 31-08-2017

SVBC TTD

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాధం + శ్రీనివాస గద్యం + లక్ష్మీనరసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - కర్నాటక, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం అశ్వమేధపర్వం.

భక్తి TV

ఉదయం: 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందే హాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శ్రీగణేశస్తోత్రం, 05-30 సాయి గీతామృతం, 06-00 సద్గురు స్తోత్రం, 07-00 భక్తివిశేషాలు, **రాత్రి:** 07-30 అమృతకలశం, 08-00 మహాగణపతిం(లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై..జై..గణేశా:, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు

ఉదయం: 07-30 శుభమస్తు, 08-00 సినిమా: త్రిపుర, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణ ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా:పంచాక్షరి.

మా

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: రాజా రాణి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: అందరివాడు, **సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI

ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ఇంగ్లీష్ పెళ్లాం ఈస్ట్ గోదావరి మొగుడు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: వీడే, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 09-30 సినిమా: జేమ్స్‌బాండ్.

అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు

1. పక్షుల బారినుంచి పంటలను కాపాడుకునే మార్గాలు
2. ప్రస్తుత వర్షాలకు పత్తి పంటలో యాజమాన్యం
3. మునగ సాగు విధానం

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు



జైకిసాన్‌లో... ఆంధ్రప్రదేశ్ నేటి సాయంత్రం 6.30 గంటలకు

1. వరిలో ఎలుకల నష్టం అపారం నియంత్రణ కాక బోరుమంటున్న ప.గో.రైతులు
2. 'ఈ క్రాప్' నమోదుపై సర్కార్ ప్రత్యేక దృష్టి పాడుపు మహిళలతో సేవలు

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

కంది సాగులో మెలకువలు

కందిని రబీలో కూడా సాగు చేయవచ్చని అనంతపురం జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సంపత్‌కుమార్ తెలిపారు. పత్తి, మిరప, పొగాకుతో పాటు ప్రత్యామ్నాయ పంటలైన పెసర, మినుము, సోయాచిక్కుడు, వేరుసెనగ వంటి పంటల్లో మిశ్రమ పంటగా సాగు చేయవచ్చు. రబీలో సెప్టెంబరు, ఆక్టోబరు మాసాల్లో ఏక పంటగా లేదా సహ పంటగా విత్తుకోవచ్చు. రబీలో చీడపీడల బెడద తక్కువ. 5-6 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. చౌడునేలలు, నీటి ముంపునకు గురయ్యే నేలలు పనికిరావు.

ఎరువులు: చివరి దుక్కిలో ఎకరాకు 2 టన్నుల పశువుల ఎరువు వేయాలి. ఖరీఫ్‌లో 8 కిలోలు, రబీలో 16 కిలోల చొప్పున నత్రజనిని అందించాలి. ఈ రెండు కాలాల్లోను 20 కిలోల చొప్పున భాస్వరం వేసుకోవాలి. అంతరపంటగా విత్తినప్పుడు, ఆయా పైరును బట్టి వేసే ఎరువు మోతాదు మారుతుంది. ప్రధాన పైరుకు అంతర పంటకు వేరువేరుగా ఎరువులు వేయాలి.

నీటి యాజమాన్యం: ఈశాన్య రుతుపవనాల ప్రభావం లేని ప్రాంతాల్లో రబీ కందికి 2 తేలికపాటి తడులు ఇవ్వాలి. ఈ తడులు మొగ్గ రాబోయే ముందు ఒకసారి, కాయదశలో మరోసారి ఇవ్వాలి.

కలుపు నివారణ: పెండిమిథాలిన్(30 శాతం) ఎకరాకు 1.0-1.5 లీటర్లు లేక అలాక్లోర్(50 శాతం) ఎకరాకు లీటరు చొప్పున విత్తిన వెంటనే గాని మరుసటి రోజు కాని పిచికారి చేయాలి. విత్తిన 30, 60 రోజులప్పుడు గుంటకతో గాని, గొర్రుతో కాని అంతరకృషి చేయాలి.



ఆకుచుట్టు పురుగు ఆశించిన మొక్క

సస్యరక్షణ: కంది పెరిగే దశలో ఆకుచుట్టు పురుగు ఆశిస్తుంది. ఆకులను, పూతను చుట్టగా చుట్టుకుని లోపల ఉండి గీరి తింటాయి. దీని ఉధృతి ఎక్కువగా ఉంటే, 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. క్వినాల్‌ఫాస్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

కాయతొలుచు పురుగు: ఈ పురుగు పూత, పిందె దశల్లో కాయలకు రంధ్రాలు చేసి గింజలను తింటూ ఒక కాయ నుంచి మరో కాయను ఆశిస్తుంది. దీని నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు తప్పక పాటించాలి.

మరుకా మచ్చల పురుగు: దీని నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి మందులను మార్చుతూ వారానికొకసారి పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు సోకిన మొక్కలు పూర్తిగా కాని మొక్కలో కొంతభాగం గాని ఎండిపోతాయి. ఎండిన మొక్కలను పీకి కాండం మొదలు భాగం చీల్చి పరిశీలిస్తే గోధుమ వర్ణపు చారలు కనిపిస్తాయి. ఈ తెగులు నివారణకు ఎలాంటి మందులు లేనందున, పొగాకు లేదా జొన్నతో పంట మార్పిడి చేసుకోవాలి.

వెర్రితెగులు: ఈ తెగులు నల్లి ద్వారా వ్యాపిస్తుంది. నల్లి నివారణకు లీటరు నీటికి 3 గ్రాములు నీటిలో కరిగే గంధకపు పొడి కలిపి వారినికొకసారి చొప్పున రెండు దఫాలుగా పిచికారి చేయాలి.

మాక్రోఫోమినా తెగులు: ఈ తెగులు సోకిన మొక్కలు ఎండిపోతాయి. ఈ పంటను ఎక్కువ కాలం ఒకే పొలంలో వేయకుండా పంటమార్పిడి చేయాలి.

– న్యూస్‌టుడే, అనంతపురం (వ్యవసాయం)

వరిలో జింకు లోపం

వివిధ ప్రాంతాల్లో సాగుచేస్తున్న పైర్లలో ప్రస్తుతం జింకు ధాతు లోపం కనపడుతోంది. రాష్ట్రంలో దాదాపు 65-70 శాతం నేలల్లో జింకులోపం ఉన్నట్లు మచిలీపట్నం వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు తెలిపారు. నల్లరేగడి నేలలు, క్షారభూములు, సున్నం అధికంగా ఉన్ననేలలు, మురుగునీరు నిల్వఉండే భూములు, వరుసగా వరిపంట సాగుచేసే నేలల్లో జింకు లోపాలు ఉంటాయన్నారు. ఈ లోపాన్ని సకాలంలో గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు.

లక్షణాలు: జింకులోపం ఉన్న వరిలో పైనుంచి 3 లేదా 4 ఆకులో స్పష్టంగా కనిపిస్తుంది. మధ్యఈనె ఆకుపచ్చ రంగును కోల్పోయి పసుపు వర్ణంగా మారి ఆకు చివర్లు మామూలు ఆకుపచ్చ రంగులోనే ఉంటాయి. ఒకోసారి ఈ లక్షణాలు నాటిన 2-4 వారాల మధ్య కనిపిస్తాయి. ఆకు చివర్లలో మధ్య ఈనెకు ఇరుపక్కల తుప్పు లేక ముదురు ఇటుక రంగులాంటి చిన్న మచ్చలు కనిపించవచ్చు. ఈ మచ్చలన్నీ కలిసిపోయి ఆకంతా వ్యాపించవచ్చు. ఈ లక్షణం దుబ్బుల మొదళ్లలోని ముదురు ఆకులమీద సాధారణంగా కనిపిస్తుంది. మురుగునీరు పారుదల లేని భూముల్లో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. జింకులోపం ఉన్న ఆకులు చిన్నవిగా, నూలు కండెల ఆకారం కలిగి పెళుసుగా ఉండి, వంచగానే శబ్దంచేస్తూ విరిగిపోతాయి.

నివారణ: ప్రతి మూడు పైర్లకు ఎకరానికి 20 కిలోల జింకు సల్ఫేటును నాటేముందు వేసి జింకులోపాన్ని నివారించవచ్చు. చవుడు భూముల్లో ఎకరానికి 40 కిలోల జింకు సల్ఫేటు వేయాలి. జింకు లోపం పైరుమీద గమనించగానే 2 గ్రా. జింకు సల్ఫేట్‌ను లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు, మూడుసార్లు పిచికారీ చేయాలి.

– న్యూస్‌టుడే, గొడుగుపేట

పెట్టుబడి రాయితీ రూ.90.20 కోట్లు విడుదల



మాట్లాడుతున్న జేడీఏ కృపాదాస్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, తెగుళ్ల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు పెట్టుబడి రాయితీ రూ.90.20 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందని జేడీఏ వి.డి.వి.కృపాదాస్ తెలిపారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2016, సెప్టెంబరులో కురిసిన భారీ వర్షాలకు పత్తి, వరి, కంది తదితర పంటలు దెబ్బతినటంతో 48,921 మందికి రైతులకు రూ.43.43 కోట్లను, ఈ సంవత్సరం ఫిబ్రవరిలో అపరాల పంటలకు తలమాడు తెగులు సోకటంతో నష్టపోయిన 65,893 మంది రైతులకు రూ.46.77 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. భారీ వర్షాలకు అపరాలు 33 శాతం కంటే ఎక్కువ నష్టపోయిన రైతుల పొలాలను సందర్శించి వెబ్‌ల్యాండ్ ఆధారంగా అర్హులైన రైతులను గుర్తించారన్నారు. రైతుల ఆధార్‌తో అనుసంధానం చేసిన బ్యాంకు ఖాతాలో నగదును జమ చేస్తామని వివరించారు. ఐఎంపీఎస్, ఈఎఫ్‌టీ ద్వారా నగదు బదిలీ చేస్తారని వెల్లడించారు.

వ్యాపారులూ జీఎస్టీ ఇన్‌వాయిస్‌లు ఇవ్వాలి

గుంటూరు, న్యూస్‌టుడే: వినియోగదారులు సరకులు కొనుగోలు చేసే సందర్భాల్లో విధిగా సంబంధిత వ్యాపారి నుంచి జీఎస్టీ ఇన్‌వాయిస్‌ను తీసుకోవాలని వాణిజ్యపన్నులశాఖ గుంటూరు-1 డిప్యూటీ కమిషనర్ రాజాబాబు తెలిపారు. జీఎస్టీ ట్యాక్స్ విధానం అమలులోకి వచ్చిన నాటి నుంచి కొందరు వ్యాపారులు జీఎస్టీ ఇన్‌వాయిస్‌ను ఇవ్వటం లేదని తమ దృష్టికి వచ్చినట్లు ఆయన చెప్పారు. నిబంధన పాటించని వ్యాపారుల నుంచి రూ.1,000 అపరాధ వసూలు చేస్తామన్నారు. నిత్యం సీటీవో స్థాయి అధికారులు షాపులను తనిఖీ చేసి జీఎస్టీ ఇన్‌వాయిస్ ఇస్తున్నారా, లేదా అని పర్యవేక్షిస్తారని వెల్లడించారు.

ఐక్యతతో మత సామరస్యం పరిరక్షణ



గణనాథునికి పూజలు చేస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ షేక్ జానీమూన్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ప్రజలు పరస్పరం మత సంప్రదాయాలను గౌరవించినపుడే మత సామరస్యం పరిరక్షించగలమని జిల్లాపరిషత్తు ఛైర్‌పర్సన్ షేక్ జానీమూన్ తెలిపారు. ఏపీ పంచాయతీరాజ్ మంత్రాంగ ఉద్యోగుల జిల్లా సంఘం ఆధ్వర్యంలో జడ్పీ ప్రాంగణంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించారు. బుధవారం అన్న సమారాధన చేశారు. జానీమూన్ కుటుంబ సమేతంగా గణనాథుడికి పూజలు నిర్వహించారు. నిమజ్జనానికి వెళ్లే ట్రాక్టరు ఎక్కి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఉద్యోగులు అమరావతి వెళ్లి గణనాథుడిని నిమజ్జనం చేశారు. జడ్పీ సీఈవో వెంకటసుబ్బయ్య, ఏపీ పంచాయతీ రాజ్ మంత్రాంగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, కార్యనిర్వాహక కార్యదర్శి మోహనరావు, జిల్లా అధ్యక్షుడు చంద్రమోహన్, జడ్పీ యూనిట్ అధ్యక్షుడు కిశోర్‌కుమార్, జడ్పీ, పంచాయతీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.



ఆధునిక జీవనశైలి నేపథ్యంలో చిన్నారుల ఆహారపు అలవాట్లలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఇంట్లో తయారు చేసిన వాటి కంటే బయట దొరుకుతున్న తినుబండారాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. జంక్ ఫుడ్స్, ఫ్రాస్డ్ ఫుడ్స్‌ను అధికంగా తీసుకుంటున్నారు. ఇదే అక్రమార్కులకు కాసుల పంట పండిస్తోంది. సున్నండలు, చాక్లెట్లు, బిస్కెట్లు, శీతల పానీయాలు, రంగు రంగుల మిఠాయిలు.. కావేవీ కల్తీకి అనర్హం అన్నట్లు తయారైంది రాజధానిలో పరిస్థితి. చిన్నారులను ఆకట్టుకునేలా వీటిని తయారు చేసి పాఠశాలల వద్ద, చిల్లర దుకాణాల్లో విక్రయిస్తున్నారు. ఇవన్నీ తెలియక ఇష్టంగా తింటూ ఆరోగ్యానికి చేజేతులా చేటు తెచ్చుకుంటున్నారు. పిల్లలు మారాం చేస్తున్నారని తల్లిదండ్రులు కూడా కొనిస్తున్నారు. ఇటువంటి తయారీ కేంద్రాలపై నిఘా లేకపోవటంతో మార్కెట్లో విక్రయాలు సాగుతున్నాయి.

తల్లిదండ్రులూ జాగ్రత్త

మార్కెట్లో చిన్నారుల నకిలీ తినుబండారాలు విజయవాడ, గుంటూరు, తెనాలిలో తయారీ

ఈనాడు - అమరావతి

రాజధాని ప్రాంతమైన కృష్ణా, గుంటూరు జిల్లాల్లోనే ఎక్కువగా ఇటువంటి వాటిని తయారు చేస్తున్నారు. గుట్టుచప్పుడు కాకుండా తమ వ్యాపారాన్ని నడుతుపుతున్నారు. వీటికి మార్కెట్‌లో భారీగా డిమాండ్ ఉండటంతో ప్రమాణాలకు విరుద్ధంగా కానిస్తున్నారు. విజయవాడ నగరంలోని దేవీనగర్, చిట్టినగర్, రాజరాజేశ్వరిపేట, అజిత్‌సింగ్ నగర్, పాయకాపురం, గొల్లపూడి కండ్రిగ, తదితర చోట్ల నాసిరకం పదార్థాలతో తినుబండారాలను తయారు చేస్తున్నారు. అయిదు జిల్లాలకు వ్యాపార కేంద్రం కావడంతో ఇక్కడి పలు జిల్లాలకు రవాణా అవుతున్నాయి. గుంటూరు నగరంతో పాటు తెనాలిలోనూ ఇటువంటి కేంద్రాలు పెద్ద ఎత్తున నడుస్తున్నాయి.



నాసిరకం పదార్థాలే పెట్టుబడి..

నాసిరకం ముడిపదార్థాలతో తినుబండారాలను తయారు చేసి రూ.కోట్లు ఆర్జిస్తున్నారు. దీని వల్ల చిన్నారుల ఆరోగ్యం ప్రమాదంలో పడుతున్నా లెక్క చేయడం లేదు. డబ్బు సంపాదనే లక్ష్యంగా కల్తీరాయుళ్లు చెలరేగిపోతున్నారు. ప్రముఖ చిప్స్ బ్రాండ్లకు నకిలీ పేర్లతో వీటిని తయారు చేస్తున్నారు. నిషేధిత రంగులు, టమోటా, పైనాపిల్, తదితర ఫ్లేవర్ల పేరిట రసాయనాలను వాడుతున్నారు.



చిన్న ప్యాకెట్లలో మిఠాయిలను కూడా తయారు చేస్తూ విక్రయిస్తున్నారు. రసగుల్లా, గులాబ్‌జామ్, బాదుషా, జాంగ్రీ, వంటివి అపరిశుభ్ర, నాసిరకం పదార్థాలతో రూపొందిస్తున్నారు. వీటికి వాడే నూనె నాసిరకం. చకోడీలు, చెక్కలు, మైసూర్‌పాక్‌లు కూడా ఇలాగే తయారు చేస్తున్నారు.

చాక్లెట్లు, బిస్కెట్లను అపరిశుభ్ర వాతావరణంలో, బిస్కెట్లను పనికిరాని గోధుమ పిండితో తయారు చేస్తున్నారు. ప్యాకెట్లలో రంగు రంగుల పానీయాల తయారీలో కృత్రిమ తీపిని అందించే నిషేధిత చాక్రిన్‌ను వాడుతున్నారు.

శక్తిని అందించే సున్నండల్లో పశువులకు వాడే ఎందుకూ పనికిరాని మినపప్పును వాడుతున్నారు. నెయ్యికి బదులు పామాయిల్‌ను వినియోగిస్తున్నారు. మినప పిండి బదులు గోధుమ పిండిని వాడుతున్నారు.

ఆరోగ్యానికి హానికరం

జంక్ ఫుడ్స్ కావడంతో ఇవి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. వీటిలో పోషకాలు ఏవీ లేకపోగా ఎక్కువ కేలరీల ఉండటం వల్ల పిల్లల్లో త్వరగా ఊబకాయం వచ్చే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు చెబుతున్నారు. చదువు, ఆటల్లో చురుగ్గా ఉండలేరంటున్నారు.

ఆకర్షణీయ రంగుల వినియోగం..

తినుబండారాల్లో రసాయన రంగుల వినియోగం చట్టప్రకారం నిషేధితం. కానీ టార్టాజిన్, లెమన్ ఎల్లో, మెటానిల్ ఎల్లో రకాలు వాడుతున్నారు. ఇవి నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతాయి. చక్కెర బదులు తక్కువ ధరకు లభించే చాక్రిన్‌ను ఎక్కువ మోతాదులో వినియోగిస్తున్నారు. చాక్లెట్లు, లాలీపాప్‌లలో వాడుతున్నారు. చిన్న ప్యాకెట్లలో రంగునీటిని నింపి విక్రయిస్తున్నారు.

సున్నుండల్లో నాసిరకగం, పురుగులు పట్టిన మినపప్పు, గోధుమ పిండి వాడటంతో ఆరోగ్యంపై ప్రభావం పడుతోంది.

మిఠాయిల తయారీలో వినియోగించే కల్తీ నూనెతో క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉందంటున్నారు.

అనుమతులు లేకుండానే..

తినుబండారాల తయారీ, విక్రయాలకు ప్రభుత్వ లైసెన్సుతో పాటు వాణిజ్యపన్నులు, ఆహార తనిఖీ శాఖ, స్థానిక సంస్థ నుంచి అనుమతులు అవసరం. తూనికలు, కొలతలు, కార్మిక శాఖ, జిల్లా పరిశ్రమల కేంద్రం నుంచి ధ్రువీకరణ ఉండాలి. ఇవేవి లేకుండానే ప్రారంభిస్తున్నారు. ప్యాకెట్లపై ఎక్కడా ఉండాల్సిన వివరాలు కనిపించడం లేదు. వస్తువుల బ్యాచ్ నెంబరు, తయారీదారు చిరునామా, తయారీ తేదీ, గడువు తేదీ, అందులో వాడిన పదార్థాల పేర్లు, వాటి మోతాదు వంటివి ఎక్కడా కనిపించవు.

సమాచారం ఇస్తే దాడులు చేస్తున్నాం

ఎటువంటి లైసెన్సులు లేకుండా పలువురు కల్తీ, నాసిరకం పదార్థాలతో చిన్నారులు తినేవి తయారు చేస్తున్నారు. ఇవి ఆరోగ్యానికి హానికరం. పిల్లల ఆరోగ్యంపై వివిధ రకాల దుష్పరిణామాలు చూపిస్తాయి. తల్లిదండ్రులు ఇటువంటి వాటి విషయంలో జాగ్రత్తగా ఉండాలి. జిల్లాలో మాకు సమాచారం అందిన వెంటనే తనిఖీలు చేస్తున్నాం. కేసులు పెడుతున్నాం. ప్యాకెట్లపై కనీస సమాచారం కూడా ఉండటం లేదు. తయారీదారుడి చిరునామా కూడా ముద్రించడం లేదు. వాటిల్లో ఏయే పదార్థాలను వాడుతోంది వెల్లడించడం లేదు. ఇవన్నీ చట్ట ఉల్లంఘనలే.

- పూర్ణచంద్రరావు, సహాయ ఆహార నియంత్రణాధికారి, కృష్ణా

నగరవాసుల కన్నెర్ర

భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ గుత్తేదారు కార్యాలయానికి తాళం
యూజీడీ పనుల్లో నాణ్యతా లోపం, అలసత్వంపై నిరసన
'ఈనాడు' కథనానికి స్పందన

పట్టాభిపురం(గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరు నగరంలో జరుగుతున్న భూగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థ పనుల్లో నాణ్యతా లోపం, గుత్తేదారు ఇష్టారాజ్యంగా పనులు చేస్తుండటంపై ఇబ్బందులు పడుతున్న ప్రజల కన్నెర్ర చేశారు. జేకేసీ కళాశాల రోడ్డులోని కె.ఎల్.పి పబ్లిక్ పాఠశాల ఎదురుగా ఉన్న గుత్తేదారు కార్యాలయానికి రెండు వైపులా తాళాలు వేసి సిబ్బందిని నిర్బంధించి అక్కడే బైఠాయించారు. యూజీడీ పనుల నిమిత్తం రోడ్లను ఇష్టారాజ్యంగా పగులగొట్టి తర్వాత సక్రమంగా పూడ్చకుండా... చేతులు దులుపుకుని వెళ్లిపోవడం వల్ల తాము పడరాని పాట్లు పడుతున్నామని ఆక్రోశం వెళ్లగక్కారు. మాజీ కార్పొరేటర్ వేములపల్లి శ్రీరాం ప్రసాద్(బుజ్జి) ఆధ్వర్యంలో పలువురు పార్టీ నాయకులు, విద్యానగర్, వికాస్‌నగర్, నవభారత్‌నగర్‌కు చెందిన స్థానికులు అక్కడకు చేరుకుని ఆందోళన చేశారు. ముందు వెళ్లే వెళ్లడంతోనే కార్యాలయానికి రెండు గ్రిల్లు గేట్లు ఉండగా రెండు వైపులా రెండు తాళాలు వేశారు. కార్యాలయం సిబ్బందిని బయటకు రానివ్వకుండా రెండు గంటల పాటు నిర్బంధించారు. తాళాలు తీయకుండా రావడంతో గుత్తేదారు కార్యాలయం సిబ్బంది చేసేది లేక తాళాలు తొలగించుకుని ఆ తర్వాత ఎప్పటికో బయటపడ్డారు.

ఇంట్లో నుంచి బయటకు ఏవిధంగా రావాలి..?

యూజీడీ పనులు కోసం రోడ్లన్నింటినీ మధ్యలోకి పగులగొడుతున్నారు.. పని ముగిశాక మట్టి చదును చేసి డస్ట్ పోయకుండా వదిలేశారని స్థానికులు ధ్వజమెత్తారు. వర్షాలు పడుతుండటం వల్ల గతంలో చక్కగా ఉన్న సిమెంట్ రోడ్లు బురదమయంగా తయారవుతున్నాయన్నారు. ఇళ్లలో నుంచి బయటకు రావడానికి కూడా ఇబ్బందిగా ఉంటుందని, కనీసం పాల ప్యాకెట్లు తెచ్చుకోవాలన్నా నానా యాతన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు బురదలో పడిపోతున్నారని, పాఠశాలలకు పిల్లలు ఏవిధంగా వెళ్లాలని భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ గుత్తేదారు కార్యాలయం సీనియర్ మేనేజర్ శ్రీనివాసరెడ్డితో వాగ్వాదానికి దిగారు. గుంతల్లో వర్షపు నీరు నిలబడి కనిపించక పోవడం వల్ల గుంతల్లో పడి గాయాలు బారిన పడుతున్నామని మండిపడ్డారు. రెండు, మూడు నెలలుగా మేము పడుతున్న బాధలు అన్నీ ఇన్నీ కావని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీనివాసరెడ్డి సర్ది చెప్పినా వినిపించకోకుండా మీరు వచ్చి అక్కడే ఉంటే తెలుస్తుందని గట్టిగా బదులిచ్చారు.

ప్రభుత్వ లక్ష్యానికి గుత్తేదారు తూట్లు


రాజధాని నగరాల్లో ఒకటైన గుంటూరును అన్నివిధాలా సుందరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంచి లక్ష్యంతో యూజీడీ పనులను ప్రారంభిస్తే గుత్తేదారులు దానికి తూట్లు పొడుస్తున్నారని మాజీ కార్పొరేటర్ వేములపల్లి శ్రీరాంప్రసాద్ విమర్శించారు. గుత్తేదారు ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందన్నారు. ఎస్వీఎన్ కాలనీ, విద్యానగర్, ఉద్యోగనర్, నవభారత్‌నగర్‌తో పాటు ప్రధాన రహదారులను ఇష్టం వచ్చిన విధంగా ధ్వంసం చేసి పనులు ముగిశాక సక్రమంగా పూడ్చలేదన్నారు. జనం ఇబ్బందులు పడుతున్నామని మంత్రి పుల్లారావు, ఎంపీ జయదేవ్, ఎమ్మెల్యే వేణుగోపాలరెడ్డి, కలెక్టర్ శశిధర్, కమిషనర్ అనురాధ అందరి దృష్టికి తీసుకుని వెళ్లామని, వారు కూడా మందలించినా గుత్తేదారులో మార్పు రాలేదన్నారు. దీంతో కార్యాలయానికి తాళాలు వేశామని, ఇప్పటికీ మార్పు రాకపోతే నగరంలో యూజీడీ పనులు చేయకుండా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. నవంత్ అనే విద్యానగర్‌కు చెందిన విద్యార్థి వారం రోజులు క్రితం ద్విచక్రవాహనంపై నుంచి పడి గాయపడ్డాడని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు లంకా ఉదయ్‌కుమార్, పోపూరి నరేంద్ర, మురళి, శేఖర్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



గుత్తేదారు సంస్థ సీనియర్ మేనేజర్ శ్రీనివాసరెడ్డితో స్థానికుల వాగ్వాదం




జీవితం అంటేనే
పోరాటం, అది ఎప్పుడూ
ధర్మం వైపునే ఉండాలి
- గౌతమ బుద్ధుడు





వడ్రంగి పిట్ట దాని ముక్కుతో చాలా వేగంగా చెట్టుకు రంధ్రం చేసేయగలదు. ఒక్క సెకెనులో అది ఏకంగా 20 సార్లు చెట్టుని పొడిచేయగలదంటే నమ్మగలరా?

కవలలేరి?


a


b


c


d



పదమూడేళ్ల పిల్లాడు... యోగా గురువయ్యాడు!

■ ఎవరీ పిల్లాడు? మన పేజీలోకి ఎందుకొచ్చాడు?

బోలెడు ఆసనాలు నేర్పించే యోగా గురువు. ఇంత వరకే అయితే చెప్పక్కర్లేదు. మన దగ్గర చిన్నారులు యోగా నేర్చుకోవడం మామూలే కావచ్చు. కానీ ఈ అబ్బాయిది మనదేశమే కాదు. అందుకే మన పేజీలోకి వచ్చాడు మరి.

■ మరి పేరేంటీ? ఊరేంటీ?

ఈ అబ్బాయి పేరు అడమ్ అవిన్. వయసు పదమూడేళ్లు. ఉండేది అమెరికా ఫ్లోరిడాలోని ఫోర్ట్ లాడెర్‌డేల్.

■ అసలీ అబ్బాయి యోగా ఎక్కడ నేర్పిస్తాడు?

పొద్దున్నే టీవీలో యోగా నేర్పించడం చూసే ఉంటారుగా. అలా ఈ పిల్లాడు కూడా ఇక్కడి 'చిల్డ్రన్స్ టెలివిజన్ నెట్‌వర్క్'లో చిన్నారులకు యోగాసనాలు చెబుతుంటాడు. ఈ కార్యక్రమానికి 'వుఫ్ శాంతి' అని పేరు కూడా పెట్టారు. పిల్లలకు బొమ్మలంటే తెగ ఇష్టం కదా... అందుకే అడమ్... పెద్ద కుక్కబొమ్మలాంటి దుస్తులు వేసుకుని టెడ్డీబేర్‌లా వస్తాడు. కెమెరా ముందు అక్కడున్న చిన్నారులకు రకరకాల ఆసనాలు నేర్పిస్తాడు. మంచి మంచి విషయాలు చెబుతుంటాడు. ప్రస్తుతం అక్కడ ప్రసారమయ్యే ఈ యోగా కార్యక్రమానికి ఆదరణ బాగా పెరిగిపోయిందట. అందుకే త్వరలో అమెరికా మొత్తం ప్రసారాలు చేయనున్నారు. ఫ్లోరిడాలో 'అతి చిన్న యోగా గురువు'గా పేరు తెచ్చేసుకుని ఫేస్‌బుక్‌లాంటి వాటిల్లో వేల మంది అభిమానుల్ని తెచ్చేసుకున్నాడీ బుల్లి గురువు. అంతేకాదూ... చిన్నారుల ఆసుపత్రులకు వెళ్లి వాళ్లు సంతోషంగా ఉండటానికి సరదాగా యోగాసనాలు నేర్పిస్తున్నాడట.

■ ఇంతకీ అడమ్‌కీ యోగాపై ఆసక్తి ఎలా వచ్చింది?

అడమ్ వాళ్ల తాతయ్య 'నువ్వు నవ్వితే ప్రపంచమూ నవ్వుతుంది', 'నవ్వుతూ కృతజ్ఞతలు చెప్పాలి', 'మంచిగా ఆలోచిస్తే మంచే జరుగుతుంది' అనే మూడు మంత్రాలు చెప్పాడట. వాటి ప్రాముఖ్యతను అందరికీ చెప్పడానికి ఈ అబ్బాయి యోగా నేర్చుకుని పిల్లలకు చెప్పడం మొదలుపెట్టాడట. అడమ్ వాళ్ల అమ్మ రాసిన 'మై గ్రాండ్-డాగ్ వజ్ ఎ యోగా ఇన్‌స్ట్రక్టర్' పుస్తకానికి ఈ బుల్లి గురువు బొమ్మ కూడా వేశాడు. అచ్చం ఆ బొమ్మ వేషంలోనే తయారై టీవీలో యోగా చెప్పేస్తున్నాడన్నమాట.

■ మరి మనం చూడలేమా?

చక్కగా చూడొచ్చు. యూట్యూబ్‌లో ఈ కార్యక్రమానికి చెందిన వీడియోలున్నాయి. ఇంకా... త్వరలోనే యాపిల్ టీవీ, అమెజాన్ ఫైర్ టీవీ స్టిక్, సామ్‌సంగ్ స్మార్ట్ టెలివిజన్లల్లో ఈ యోగా గురువు కనిపించబోతున్నాడట.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quip = ఎగతాళి
- మాతృక = అసలు గ్రంథం

నవ్వుల జల్లులు!

బిట్టు: అక్కా! కంచంలో భోజనంతో పాటు రెండు స్పూన్లు కూడా వేశావెందుకు?

అక్క: నువ్వే కదరా రెండు స్పూన్లు నెయ్యి వెయ్యమన్నావు!

- *డి. శ్రీలత,* హైదరాబాద్

తల్లి: చింటూ! బొంబాయి రవ్వ తీసుకురా ఉప్మా చేసి పెడతా...

చింటు: ఇప్పుడు నేనొక్కడినే బొంబాయి వరకూ ఎలా వెళతానమ్మా!


- *మా.శ్రీ. రాజు,* పాల్వంచ

చిలిపి ప్రశ్న

తెల్లకోడిపుంజు గుడ్డు ఏ రంగులో ఉంటుంది?

- *ఆర్. శ్యామల,* హైదరాబాద్

దారేది?




సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.


2			4					
		6			7			3
	7	3	8	6		4		
4	2				1		3	
3				9				7
	6		2				9	8
		4		2	5	3	1	
6			3			5		
					4			2

రాయగలరా?



ఆధారాలతో ఆంగ్ల పదాలు రాసి రంగు గదుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ పదం వస్తుంది

ఆధారాలు:
1. హంస 2. కోతి
3. ఎలుక 4. పాము
5. గుడ్లగూబ 6. గాడిద



ప్రశ్న : హరికేన్, టైఫూన్, సైక్లోన్, తుపాన్‌ల మధ్య తేడాలేమైనా ఉన్నాయా?
- *టి. రజని, దేవరపల్లి*

హరికేన్, తుపాన్‌ల మధ్య తేడాలేంటి?

జవాబు: ఇవన్నీ కూడా... మెల్లగా వీచే గాలిలో ఒక్కసారిగా మార్పులు రావడం ద్వారా గాలి వేగం మోతాదు పెరిగిపోవటం వల్ల తలెత్తే భారీ ప్రకృతి వైపరిత్యాలే. ఇవి పరిసరాల్ని నాగరిక జీవనాన్ని అతలాకుతలం చేస్తాయి. అయితే హరికేన్‌లు, టైఫూన్‌ల మధ్య తేడాని సాధారణంగా గాలి వేగాన్ని బట్టి విడమరుస్తారు. గాలివేగం గంటకు వంద కిలోమీటర్లను మించితే అది హరికేన్. గాలివేగం అంతకన్నా తక్కువగా ఉన్నట్లయితే టైఫూన్లు అంటారు. సైక్లోన్లు అంటే సముద్ర ఉపరితలంలో అల్పపీడన ద్రోణులు ఏర్పడ్డప్పుడు.... గాలి భూభాగం నుంచి సముద్రంలోకి వెళ్లి అక్కడ నీటి ఆవిరిని నింపుకుని తిరిగి తీర ప్రాంతాలకు చేరి ఉద్ధృతమైన వర్షపాతానికి దారి తీస్తుంది. బంగాళాఖాతం, హిందూ మహా సముద్రాల్లో ఇలాంటి ద్రోణులు ఎక్కువగా ఏర్పడుతుంటాయి. గాలిలో పీడనాలు మారినా లేదా సైక్లోన్ల ద్వారా పెనుగాలులు వీచినట్లయితే వాటిని తుపాన్లు అంటుంటారు. శాస్త్రీయంగా ఈ నాల్గింటి మధ్య కచ్చితమైన వ్యత్యాసం లేదు. అమెరికా, మధ్య అమెరికా ప్రజలు అన్ని రకాల గాలి దుమారాల్నీ హరికేన్‌లు, టైఫూన్లు అంటుంటారు. ఆసియాలోని మనం వీటిని తుపానులు, సైక్లోన్‌లు అంటాం.

- *ప్రొ॥ ఎ. రామచంద్రయ్య,* నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

జవాబులు: **రాయగలరా:** 1.Swan 2. Monkey 3. Rat 4. Snake 5. Owl 6. Donkey దాగిన పదం: Season **కవలలేరి:** a, c **చిలిపిప్రశ్న:** అసలు కోడి పుంజు గుడ్డే పెట్టదుగా!

సుడోకు:

2	5	1	4	3	9	7	8	6
8	4	6	1	5	7	9	2	3
9	7	3	8	6	2	4	5	1
4	2	9	7	8	1	6	3	5
3	1	8	5	9	6	2	4	7
5	6	7	2	4	3	1	9	8
7	8	4	6	2	5	3	1	9
6	9	2	3	1	8	5	7	4
1	3	5	9	7	4	8	6	2

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

ఖజానాకు ఆర్టీసీ కుచ్చుటోపీ!

మొదటిపేజీ తరువాయి

ముడుపులు ముట్టజెప్పారన్న ఆరోపణలు లేకపోలేదు. నాలుగు నెలలపాటు పాఠశాలల విద్యార్థులకు మంజూరు చేస్తున్న ఉచిత పాసుల విషయంలో ఈ అక్రమాలు నడుస్తుండగా ఉన్నతాధికారులు రంగంలోకి విచారణ జరిపితే అసలు విషయాలు వెలుగుచూసే అవకాశం ఉంది.

పాసుల పేరిట బురిడీ: మాచర్ల డిపో పరిధిలోని మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, రెంటచింతల, గురజాల మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పిల్లలకు ఉచిత పాసుల పంపిణీకి అధికారికంగా 14 మందిని నియమించారు. వారిలో డ్రైవర్లు, కండక్టర్లు ఉండగా జూన్ నుంచి సెప్టెంబరు మాసాంతం వరకు పాఠశాలలకు తిరుగుతూ ఉచిత పాసులు విద్యార్థులకు ఇవ్వాలి. ఇందుకోసం ఒక్కో దానికి ఒక్కొక్క విద్యార్థి రూ.40 చెల్లించాలి. ఇలా ఉచిత పాసులు ఇచ్చినందుకు ప్రభుత్వం ఏటా ఒక్కో దానికి రూ.2500 వంతున డిపోకు చెల్లిస్తుంది. ఇప్పటికే అధికారుల సమాచారం మేరకు 8 వేల పాసులు జారీ కాగా రూ.2 కోట్ల సొమ్ము డిపోకు రానుంది. మరోవైపు 13 వేల పాసుల జారీ లక్ష్యంగా అధికారులు పెట్టుకున్నారు. అర్హులైన విద్యార్థులుంటే పాసుల జారీ సబబే. అయితే వారి ఔదార్యం చూస్తే ముక్కుమీద వేలేసుకోవాల్సిందే. ఎందుకంటే అవసరం లేకపోయినా ప్రభుత్వం నుంచి డబ్బులు రాబట్టుకునేందుకు ఎత్తుగడ వేశారు. ఇందుకోసం వసతి గృహంలో ఉండి చదువుకునే వారినీ ఎంపిక చేసుకున్నారు. బస్సుల రాకపోకలు లేని రహదారుల్లో కూడా పాసులు జారీ చేయడం వారికే చెల్లింది. పట్టణంలోని పీడబ్ల్యూడీ కాలనీలోని ఒక ప్రైవేటు పాఠశాలలో 70 మంది విద్యార్థులకు పాసులు ఇచ్చారు. వీరంతా వసతి గృహంలో ఉంటున్నారు. పాఠశాలలోనే ఉండే వసతిగృహంలో ఉంటూ పండుగలకు పాఠశాల బస్సులోనే తమ గ్రామాలకు వెళ్తారు. అయితే ఇక్కడ 70 మంది పిల్లల చిరునామాలు తీసుకెళ్లి పాసులు జారీ చేసి వారికి మాత్రం వాటిని ఇవ్వలేదు. పాసుకు వసూలు చేయాల్సిన రూ.40 తీసుకోలేదు. ఈ విధంగానే పట్టణంలోని 13వ వార్డు, నెహ్రూనగర్, దుర్గిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల నుంచి చిరునామాలు సేకరించారు. ప్రభుత్వం దృష్టిలో మాత్రం వీరంతా నిత్యం బస్సుల్లో రాకపోకలు సాగిస్తున్నట్లు అంతర్జాలంలో గణాంకాలు పెట్టేశారు. గమనించాల్సిన అంశం ఏమిటంటే అసలు డిపో పరిధిలో జారీ చేసిన 8 వేల పాసులు అవసరమా అంటే అందుకు సమాధానం మాత్రం రాదు. వీటిలో 25 శాతం కూడా వాస్తవంగా విద్యార్థులకు ఉపయోగపడటం లేదంటే ఆశ్చర్యపోవాల్సిందే.

పేరుకే పాసుల జారీ పని: పాసులు జారీ చేసే విధులు నిర్వర్తిస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు ఆయా పనుల్లో నిమగ్నం అయ్యారా అంటే లేదనే వాదన వినవస్తోంది. కొందరు సొంత పనులు చక్కబెట్టుకునేందుకు ఈ విధులను వాడుకుంటున్నారని వినికిడి. జూన్ నెల నుంచి పాసులు జారీ చేసేందుకు బయటకు వచ్చిన వారిలో కొందరు ఇందుకు ప్రతి నెలా కొంత డబ్బును అధికారులకు ముట్టజెబుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రెంటచింతల మండలానికి చెందిన ఒక ఉద్యోగి ఆర్థికంగా బలమైన వ్యక్తి. ఆయనకు వ్యవసాయం ఉంది. రెండు నెలలుగా డిపోకు ముఖం చూపించకుండా, ఆయా పనుల్లో బిజీగా మారినట్లు తెలుస్తుంది. మరో ఉద్యోగి విజయనగరంలో సొంత పనులు చక్కబెట్టుకుంటున్నాడు. కుటుంబసభ్యులు అక్కడ ఉద్యోగం చేస్తుండటంతో అక్కడే ఉండిపోయాడు. అందుకుగాను ఉద్యోగులు ఇస్తున్న డబ్బుల్లో కొంత ఉచిత పాసుల కోసం వ్యయం చేస్తున్నారు. ఒకరిద్దరు ప్రతిరోజూ బస్టాండ్‌లోనే ఏ పనులూ చేయకుండా కాలం గడపడంలో ఆంతర్యం అధికారులకే తెలియాలి.

అవసరం మేరకే పాసులు



అవసరమైన వారికే పాసులు జారీ చేశాం. ప్రస్తుతం బస్సులు అన్ని గ్రామాలకు వెళ్తున్నాయి. విద్యార్థులు రాకపోకలు సాగిస్తున్నారు. తమకు 13 వేల పాసులు జారీ చేయాలన్నది లక్ష్యంగా ఉంది. అయితే అవసరమైన 8 వేలు మాత్రం ఇచ్చాం. 14 మంది ఉద్యోగులు పాసుల జారీలో ఉన్నారు. కొంతమంది కావాలని అనవసర ఆరోపణలు చేస్తున్నారు. డిపోను అభివృద్ధి చేయాలనే ప్రతి ఒక్కరం పని చేస్తున్నాం. డబ్బుల వసూళ్లు అనేది అవాస్తవం. **- శివశంకర్, డిపో మేనేజర్**

రచ్చకెక్కిన ఉపాధ్యాయ పదోన్నతుల కౌన్సెలింగ్

బంధువుల కోసం ప్యానల్ జాబితా మార్చాలని పట్టుబట్టిన జడ్పీ ఛైర్‌పర్సన్ జానీమూన్

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: ప్రశాంతంగా జరగాల్సిన ఉపాధ్యాయుల పదోన్నతి కౌన్సెలింగ్ జడ్పీ ఛైర్‌పర్సన్ జానీమూన్ జోక్యంతో రచ్చకెక్కింది. వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా పరిషత్తు పాఠశాలల్లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్‌లకు ప్యానల్ జాబితా ప్రకారం గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులుగా నియామకానికి బుధవారం జరగాల్సిన పదోన్నతుల కౌన్సెలింగ్ నిలిచిపోయింది. గందరగోళం నడుమ కౌన్సెలింగ్ రాత్రి 9గంటల వరకు కూడా ప్రారంభం కాలేదు. ముందుగా జడ్పీ సమావేశ మందిరంలో ఛైర్‌పర్సన్ జానీమూన్ సమక్షంలోనే పదోన్నతులు నిర్వహించాలని అధికారులు ప్రకటించారు. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేసుకునేందుకు ఆమె అనుమతి కోరారు. ప్యానల్ జాబితాలో తమ బంధువైన పిడుగురాళ్లలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న హలీం బాషాను చేర్చాలని జానీమూన్ అధికారులకు సూచించారు. దీనికి నిబంధనలు ఒప్పుకోవని వారు స్పష్టం చేయగా ప్యానల్ జాబితాలో తాము సూచించిన పేరు పెడితేనే జడ్పీ సమావేశ మందిరంలో కౌన్సెలింగ్ నిర్వహించేందుకు అనుమతి ఉంటుందని ఆమె తేల్చిచెప్పారు. దీనితో అధికారులు గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయుల కౌన్సెలింగ్‌ను పాతబస్టాండ్ వద్ద ఉర్దూ ఉన్నత పాఠశాలలో నిర్వహించాలని నిర్ణయించారు. ఈ గందరగోళ పరిస్థితుల నడుమ అధికారులు కౌన్సెలింగ్‌ను నిర్వహించక పోవడంతో జాక్టో, ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాలు కౌన్సెలింగ్ హాల్ లోనే భైఠాయించి ఆందోళన చేపట్టారు. కౌన్సెలింగ్ నిర్వహించే వరకు ఆందోళన వీడేది లేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆందోళనను ఉద్దేశించి ఫ్యాప్టో రాష్ట్ర కోఛైర్మన్ జోసఫ్ సుధీర్‌బాబు మాట్లాడుతూ తమకు అనుకూలమైన వారి పేరు నిబంధనలకు విరుద్ధంగా ప్యానల్ జాబితాలో చేర్చాలనడం తగదని పేర్కొన్నారు. గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయుల ఖాళీలను కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయాల్సిందేనని, లేనిపక్షంలో ఉపాధ్యాయులు సర్వీసు నష్టపోయే అవకాశం ఉందని చెప్పారు. జిల్లాపరిషత్తు ఛైర్‌పర్సన్ నిర్వాకంపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఆందోళనలో ఫ్యాప్టో, జాక్టో ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎం.హనుమంతరావు, వి.శ్రీనివాసరావు, రామచంద్రయ్య, సీవీఎస్.మణి, వెంకటేశ్వర్లు, ప్రేమ్‌కుమార్, బసవలింగారావు, సాంబయ్య, పినాకపాణి తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతున్న సుధీర్‌బాబు

నేటి సాయంత్రం గ్రేడ్-2 హెచ్‌ఎం ఖాళీలకు కౌన్సెలింగ్ : జిల్లా పరిషత్తు యాజమాన్యం పరిధిలోని పాఠశాలలో గ్రేడ్-2 హెచ్‌ఎం ఖాళీలకు జరగాల్సిన కౌన్సెలింగ్ నిలిచిపోవడంతో విషయాన్ని జిల్లా విద్యాశాఖాధికారులు జిల్లా పాలనాధికారి కోన శశిధర్ దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వ నిబంధనల ప్రకారమే కౌన్సెలింగ్ నిర్వహించాలని సూచించారు. ఈ విషయమై డీఈవో రఘుకుమార్‌కు ఆదేశాలు ఇచ్చారు. కౌన్సెలింగ్ జడ్పీ సమావేశ మందిరంలో గురువారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నట్లు అధికారులు ఉపాధ్యాయ సంఘాలకు తెలియజేయడంతో ఆందోళన విరమించారు.

డీఈవో పూల్‌లో ఉపాధ్యాయుల సర్దుబాటు.. : డీఈవో పూల్‌లో ఉన్న ఉపాధ్యాయులను జిల్లాలో ఖాళీలను అనుసరించి కౌన్సెలింగ్ ద్వారా సర్దుబాటు చేశారు. ఎస్జీటీ (తెలుగు) 18, పీఈటీ 18, ఎల్‌పీ (తెలుగు) 11, ఎల్‌పీ(హిందీ) 10, ఎల్‌పీ(ఉర్దూ) 03 పోస్టులను సర్దుబాటు పూర్తిచేశారు.

మొదటిపేజీ తరువాయి

సంబంధించి రూ.3వేలు పన్ను ఇన్‌పుట్ రావాల్సి ఉండగా రిటర్ను దాఖలులో చేసిన తప్పిదంతో రూ.1.10లక్షల సొమ్ము ఇన్‌పుట్‌గా వచ్చింది. ఈ తప్పిదాన్ని సరిచేసుకోవడానికి జీఎస్‌టీలో వెసులుబాటు లేదు. ఈ విషయాన్ని అధికారులకు తెలియజేసినా తప్పిదాన్ని సరిదిద్దే వెసులుబాటు లేనందున వెంటనే రూ.1.10 లక్షలు చెల్లిస్తే రిటర్ను ఆమోదం పొందుతుందని చెప్పడంతో ఆ సొమ్ము చెల్లించారు. సొమ్ము చెల్లించినా సెప్టెంబరు నెలలో జీఎస్‌టీ కింద రిటర్ను దాఖలు చేసినప్పుడు ఎవరి వద్ద నుంచి కొన్నానని చూపాలో తెలియక తల పట్టుకుంటున్నారు. ఇదీ ఒక్క సురేష్‌కు వచ్చిన సమస్య కాదు... గుంటూరు పలువురు వ్యాపారులు ఈసమస్యతో సతమతమవుతున్నారు. దేశవ్యాప్తంగా జూలై ఒకటి నుంచి ఒకే దేశం... ఒకేపన్ను విధానం వస్తు సేవల పన్ను(జీఎస్‌టీ) అమలులోకి వచ్చింది. అప్పటివరకు అమలులో ఉన్న అనేక పన్నులను రద్దుచేసిన ప్రభుత్వం జీఎస్‌టీని ప్రవేశపెట్టింది. ప్రారంభంలో వ్యాపారులకు అవగాహన లేక కలిగే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని జూలై, ఆగస్టు నెల రిటర్నులను సెప్టెంబరు 5వతేదీ తర్వాత దాఖలు చేసే వెసులుబాటు కల్పించింది. జూలై నెలలో నిర్వహించిన లావాదేవీలకు సంబంధించి సెప్టెంబరు నెల 5 నుంచి 15వతేదీ వరకు ఆగస్టు నెలకు సంబంధించి సెప్టెంబరు 16 నుంచి 31 వరకు చేయాలి. సెప్టెంబరు నెలకు అక్టోబరు 10వతేదీ నుంచి 20వతేదీలోపు వేయాలి. ఇక అక్కడి నుంచి రెగ్యులర్‌గా ఏనెలకు ఆనెల దాఖలు పరచాలి. జీఎస్‌టీ అమలులోకి వచ్చిన కొన్నాళ్లకే ప్రభుత్వాదాయం తగ్గిపోతోందని తాత్కాలికంగా రిటర్ను దాఖలుచేయడానికి ఫారం-3బీని అందుబాటులోకి తెచ్చింది.

అవగాహన కార్యక్రమాలు పెంచాలి



జిల్లాలో వివిధ వస్తువులు, సరుకులకు సంబంధించి వ్యాపారవర్గాల్లో జీఎస్‌టీ విషయమై స్పష్టత కొరవడింది. కొన్ని వస్తువులు, సామగ్రి విషయంలో పన్నుశాతంపై స్పష్టత లేక కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఎక్కడా సరైన పరిష్కారం లభించక ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కొక్కసారి సరుకు లోడ్ చేసిన తర్వాత కూడా ఆగిపోతున్న పరిస్థితులు ఉన్నాయి. ఈక్రమంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలతోపాటు మరిన్ని సహాయ కేంద్రాలు ఏర్పాటుచేయాలి. అక్కడ సందేహాలు నివృత్తి చేయాలి. కొన్ని వస్తువులకు ప్రభుత్వం పన్ను పూర్తిగా తొలగించింది. అలాంటి వస్తువులు గతంలో పోలిస్తే తక్కువ ధరకే వినియోగదారులకు అందేలా చర్యలు తీసుకోవాలి. పన్ను మినహాయింపు లబ్ధి వినియోగదారులకు చెందాలి. **- కేవీ బ్రహ్మాం, ఆడిటర్, గుంటూరు**

ఈ సందేహం తీరనిది

దీనికింద గడువు తక్కువగా ఉండటం రిటర్ను దాఖలు చేయడానికి వ్యాపారులకు సరైన అవగాహన లేక తప్పిదాలు చేసి అదనంగా పన్ను చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది. ఉదాహరణకు జూలై నెలలో రూ.10000లు విలువైన వస్తువులు కొనుగోలు చేసి నిల్వ ఉన్న సరుకుతో కలిపి రూ.20వేలు అమ్మకాలు చేస్తే రూ.10వేలకు పన్ను చెల్లిస్తూ రిటర్ను దాఖలు చేయడానకి ఫారం-3బీని ఉపయోగించుకోవాలి. ఆగస్టు రెండోవారంలో ఫారం-3బీ ప్రవేశపెట్టడం, వ్యాపారులకు నామమాత్రంగా అవగాహన కల్పించి 25వతేదీ తుదిగడువు విధించడంతో హడావుడిలో వ్యాపారులు తప్పిదాలు చేశారు. అదేవిధంగా వ్యాపారుల వద్ద ఉన్న నిల్వ ఉన్న సరకులకు సంబంధించి ఆగస్టు 31వతేదీలోపు ఫారం ట్రాన్స్-1 వేయాలి. దీనిద్వారా సెప్టెంబరు 5వతేదీ వేసే రిటర్నులో దీనిని ఇన్‌పుట్‌గా చూపించాలి. ఈ గందరగోళంలో తప్పులు నమోదుచేసిన వ్యాపారులు అధికంగా పన్ను చెల్లించి నష్టపోయారు. ఫారం-3బీ దాఖలు చేసే సమయంలో ఒకసారి తప్పుచేస్తే దానిని తిరిగి సరిదిద్దుకునే వెసులుబాటు లేకపోవడం వ్యాపారులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. దీనికితోడు ఫారం-3బీలో దాఖలు చేసిన వివరాలతో సెప్టెంబరు 5 నుంచి జీఎస్‌టీ రిటర్ను దాఖలు చేసేటప్పుడు సరిపోవాల్సి ఉంది. ఆటోమొబైల్ పరికరాలపై పన్ను విధానంలో స్పష్టత లేక విక్రయాలు తగ్గిపోయాయని వ్యాపారులు వాపోతున్నారు. వ్యవసాయానికి ఉపయోగించే ట్రాక్టరు విడిభాగాలు, పరికరాలపై 5శాతం మాత్రమే పన్ను విధిస్తున్నట్లు కేంద్రమంత్రి ప్రకటించారు. అయితే చట్టంలో మాత్రం 12శాతం పన్ను ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో కంపెనీలు 5శాతం పన్ను చొప్పున వసూలుచేయాలా? 12శాతం విధించాలా? అన్న విషయమై స్పష్టత లేక బిల్లులు వేయడం లేదు. దీంతో వ్యాపారులు వారి వద్ద ఉన్న సామగ్రిని ఏశాతం పన్నుకు విక్రయించాలన్న విషయమై స్పష్టత లేదు. ప్రస్తుతం 12శాతం పన్నుతోనే విక్రయిస్తున్నారు. హోటళ్లలో శీతలగది సౌకర్యం ఉన్నట్లయితే జీఎస్‌టీ ప్రకారం 28శాతం పన్ను వసూలుచేయాలి. అదే హోటల్‌లో ఏసీ సౌకర్యం లేని గదులలో 12శాతం పన్ను వసూలుచేయాలి. అయితే ఒకే హోటల్‌లో రెండురకాల పన్నులు విధించే వెసులుబాటు లేదు. దీంతో నాన్ ఏసీ, పార్శిల్‌కు అధికశాతం ఉన్న పన్నునే వసూలుచేస్తున్నారు. దీంతో గందరగోళం నెలకొంటోంది. వ్యాపారుల పాన్‌కార్డులో ఉన్న వివరాలు ఆధారంగా జీఎస్‌టీలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ప్రారంభంలో ఈవివరాలతో రిజిస్ట్రేషన్ చేసి పాస్‌వర్డ్, యూజర్‌ఐడీ కేటాయించారు. ప్రస్తుతం జీఎస్‌టీ విభాగాన్ని ఆదాయపన్నుశాఖ వద్ద ఉన్న వివరాలతో అనుసంధానం చేశారు. ఈక్రమంలో ఇంటిపేర్లు పేరు వెనుక, ముందు వచ్చినా వివరాలు సరిపోలలేదని జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ రద్దవుతోంది. ఇప్పటివరకు జీఎస్‌టీ రిజిస్ట్రేషన్‌తో వ్యాపారం చేసి రిటర్ను దాఖలు చేసే సమయంలో రద్దుకావడంతో ఏంచేయాలో తెలియక, పరిష్కారం చూపేవారు లేకపోవడంతో సతమతమవుతున్నారు. సహాయకేంద్రాలకు వెళ్లి అడిగితే చేసేదేమీ లేదు కొత్తగా మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోమని సలహా ఇస్తున్నారు. ప్రారంభంలో మూడురోజుల్లో రిజిస్ట్రేషన్ కాగా ప్రస్తుతం మూడువారాల సమయం పడుతోంది. ఈక్రమంలో ఇప్పటివరకు చేసిన వ్యాపారం, నిల్వ ఉన్న సరుకు ఎలా చూపాలన్న విషయమై ఆందోళన మొదలైంది.

సహాయకేంద్రాల్లోనూ లభించని పరిష్కారం: జిల్లాలో వ్యాపారులకు రిటర్ను దాఖలు చేసే క్రమంలో వచ్చే సందేహాలను నివృతి చేయడానికి జిల్లా కేంద్రంలో సహాయకేంద్రం ఏర్పాటుచేశారు. జిల్లా వ్యాప్తంగా వాణిజ్యపన్నులశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. ఇందులో ప్రభుత్వం నుంచి వచ్చిన మార్గదర్శకాలను వ్యాపారులకు చెబుతున్నారే కానీ వ్యాపారుల నుంచి వచ్చే సందేహాలను తీర్చడంలో అధికారులు సఫలీకృతం కాలేకపోతున్నారు. శిక్షణ ఇచ్చేవారు కూడా అంతర్జాలంపై ఆధారపడుతున్నారు. కిందిస్థాయి అధికారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించకపోవడంతో తాము సందేహాలు తీర్చలేకపోతున్నామన్నారు. గుంటూరు నగరంలో కొంతవరకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడుతున్నా మిగిలిన పట్టణాల్లో నామమాత్రపు అవగాహనతోనే సరిపెట్టారు. దీంతో అక్కడి డీలర్లు, అకౌంటెంట్లుకు గుంటూరుకు వచ్చి సందేహాలు నివృత్తి చేసుకునే పరిస్థితి నెలకొంది.

డీలరు సేవాకేంద్రం ఏర్పాటు



డీలర్ల సందేహాల నివృత్తికి సేవాకేంద్రం జిన్నాటవర్‌లోని వాణిజ్యపన్నులశాఖ కార్యాలయంలో ఏర్పాటుచేశాం. ఇక్కడ సీనియర్ అధికారులు అందుబాటులో ఉంటూ వ్యాపారుల సందేహాలు నివృత్తి చేస్తున్నారు. సంబంధిత వ్యాపారులు వారి పరిధిలో సీటీవో స్థాయి అధికారులను సంప్రదించి సందేహాలు తీర్చుకోవచ్చు. అక్కడ కూడా పరిష్కారం లభించని పక్షంలో డీసీ కార్యాలయంలో సంప్రదించవచ్చు. అదనంగా పన్ను చెల్లించిన వ్యాపారులకు రెగ్యులర్ రిటర్నులో సర్దుబాటు చేసుకునే వెసులుబాటు ఉంది. **- రాజాబాబు, డిప్యూటీ కమిషనర్, గుంటూరు-I, వాణిజ్యపన్నులశాఖ**

స్థలం కేటాయించరేం?

మొదటిపేజీ తరువాయి

ఉన్నామని చెబుతున్నారు. అయితే రెవెన్యూ శాఖ ఇద్దామనుకున్న స్థలం ఏపీఐఐసీ ఆధీనంలో ఉండగా దానిని జేఎన్టీయూకు కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించాల్సివుంది. ఇప్పటికి అనేక సార్లు మంత్రివర్గ సమావేశాలు జరిగాయి. అనేక సంస్థలకు ప్రభుత్వం స్థలాలు ఇచ్చింది. ఇటీవల రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ కూడా ఏపీఐఐసీ అధికారులతో సమావేశం నిర్వహించి అనేక సంస్థలకు సంబంధించిన స్థలాల అంశంపై చర్చ కూడా నిర్వహించారు. అయితే జేఎన్టీయూ కళాశాల స్థల విషయం మాత్రం ఎక్కడా ప్రస్తావనకు రాకపోవడం గమనార్హం. ఈ సమస్య తీరిపోతుందని గతంలోనే శాసన సభాపతి డాక్టర్ కోడెల చెప్పినా ఇంతవరకు తీరలేదు.

పెరుగుతున్న విద్యార్థులు: తొలి సంవత్సరం 330 మంది విద్యార్థులతో కళాశాల అప్పటికప్పుడు పెల్లూరివారిపాలెం సమీపంలోని ఏఎం రెడ్డి కళాశాలలో ప్రారంభమైంది. రూ.లక్షల్లో అద్దె చెల్లించాల్సివస్తుండడంతో ఖాళీ చేసి నరసరావుపేట పట్టణంలోని పూర్వపు ఎస్.ఎన్.బి.టి.ఆర్.కళాశాలకు మార్చారు. ఇప్పటికీ కొన్ని ప్రయోగశాలల అవసరం దృష్ట్యా ఏఎం రెడ్డి కళాశాలకు విద్యార్థులను తీసుకెళ్తున్నారు. విశ్వవిద్యాలయం నిబంధనల మేరకు డబ్బులు చెల్లిస్తున్నారు. అయితే వచ్చే ఏడాది నాటికి ఇప్పుడున్న భవనాలు సరిపోవని కళాశాల అధికారులు చెబుతుండగా అప్పుడేమి చేయాలనేది చర్చనీయాంశంగానే ఉంది. తాజాగా ఎంసెట్ కౌన్సెలింగ్ పూర్తయిన నేపథ్యంలో 280 మంది కొత్తగా చేరగా ప్రస్తుతం 610 మంది ఉన్నారు. స్థలం విషయమై నరసరావుపేట తహశీల్దార్ విజయజ్యోతికుమారిని ప్రశ్నించగా అన్ని రకాల సమస్యలు పరిష్కరించి పూర్తి నివేదికను జిల్లా పాలనాధికారికి పంపామని తెలిపారు. ఏది ఏమైనా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ తీసుకుంటేగానీ ఈ సమస్యకు మోక్షం కలిగేలా లేదు. మరి ఆయన ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

ప్రియురాలు.. ఓ చరవాణి.. ముగ్గురు దొంగలు

దారి దోపిడీలు చేస్తున్న యువకుల అరెస్టు

రూ. 43 వేల నగదు, చరవాణి స్వాధీనం



నిందితుల వివరాలు తెలుపుతున్న అర్బన్ ఎస్పీ విజయరావు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకుని.. తల్లిదండ్రులకు పేరు, ప్రతిష్ఠలు తీసుకురావడంతోపాటు సమాజానికి ఉపయోగపడేలా ఉండాల్సిన ముగ్గురు యువకులు.. దొంగలుగా మారారు. దారి దోపీడీలు.. అందులోనూ ఏటీఎం కార్డులు దోచుకుని చంపేస్తామని బయపెట్టి నెంబర్లు తీసుకుని నగదు దోచేసుకున్నారు. ఆ నగదుతో చెడు వ్యసనాలు, ప్రియురాళ్లకు ఖరీదైన బహూమతులుగా ఇచ్చే వారు. అయితే దొంగతనం చేసిన చరవాణినిని కూడా వారు ఆమెకే ఇచ్చారు. అదే చరవాణి వారిని పోలీసులకు పట్టించింది. ఈ నిందితులు ముగ్గురు 19 సంవత్సరాలలోపు యువకులు కావడం పోలీసులను విస్మయాన్ని కలిగించింది. బుధవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నిందితుల వివరాలను ఎస్పీ విజయరావు తెలిపారు.

గుంటూరు గ్రామీణ మండలం వెంగళాయపాలెంకు చెందిన రాయుడు వెంకట సుబ్బారావు ఈ నెల 14వ తేదీ రాత్రివేళ ద్విచక్రవాహనంపై నల్లపాడు రోడ్డులో వెళుతున్న క్రమంలో ఫోన్ రావడంతో వాహనాన్ని రోడ్డుపై ఆపాడు. ఫోన్ మాట్లాడుతున్న సమయంలో ఆయనను ముగ్గురు యువకులు చుట్టుముట్టి బెదిరించి నగదు, బంగారు వస్తువులు ఇవ్వాలన్నారు. నగదు లేదని చెప్పడంతో చితకబాది సోదా చేసి జేబులో ఉన్న నాలుగు ఏటీఎం కార్డులు ఎత్తుకెళ్లారు. దానితోపాటు సుబ్బారావు నుంచి తస్కరించిన చరవాణీకూడా తీసుకెళ్లారు.

మెడపై కత్తిపెట్టి..బెదిరిస్తూ... సుబ్బారావు ఈనెల 15వ తేదీ ఈ సంఘటనపై నల్లపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనను ముగ్గురు యువకులు దాడి చేసి చరవాణి తస్కరించడంతోపాటు నగదు లేవని చెపితే ఏటీఎం కార్డులు తీసుకువెళ్లారని తెలిపారు. ముగ్గురిలో ఒకరు ఆ కార్డులను తీసుకొని ఏటీఎం కేంద్రానికి వెళ్లగా మిగిలిన ఇద్దరు తనను నల్లపాడురోడ్డు సమీపంలోని ఓ చెట్లపొదల్లోకు తీసుకువెళ్లి మెడపై కత్తిపెట్టి ఏటీఎం కార్డుల రహస్య నెంబర్ చెప్పాలని బెదిరించి చెప్పించారని ఆయన చెప్పారు. ఆ తర్వాత పోలీసులకు ఈ విషయం చెప్పవద్దని బెదిరించి పరారయ్యారని తెలిపాడు. ఈ ఘటనపై ఎస్పీ విజయరావు సీరియస్‌గా తీసుకొని కేసు త్వరగా ఛేదించాలని అధికారులను ఆదేశించారు. దక్షిణ విభాగ డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ శ్రీనివాసరావు, ఎస్సై రాంబాబు, అమీరాలు తమ బృందాలతో గాలింపులు చేపట్టారు.

చోరీ చేసిన చరవాణి ప్రియురాలికి బహుమానం.. తస్కరించిన ఏటీఎం కార్డుల నుంచి నగదు ఏమైనా తీసుకున్నారా అనే కోణంలో విచారించారు. దోపిడి జరిగిన రోజు రాత్రి మూడు విడతలుగా రూ. 24 వేలు, రూ. 25వేలు, రూ. 25 వేలు అలా మొత్తం రూ. 79,500 తీసుకున్నట్లు గుర్తించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టిన క్రమంలో బాధితుడి నుంచి తస్కరించిన చరవాణి నెంబర్ ఆధారంగా విచారించారు. నిందితులు తెలివిగా ఆ చరవాణి తస్కరించిన వెంటనే అందులోని సిమ్ కార్డులను తీసేచి ప్రియురాలికి ఇచ్చారు. ఈ క్రమంలో ఆ చరవాణిలోని సిమ్‌కార్డులు తొలగించినా ఆ ఫోన్‌కు సంబంధించిన ఈఎంఐ నెంబర్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఓ వ్యక్తికి ఆ ఫోన్ నుంచి అధిక సంఖ్యలో కాల్స్‌రావడంపై దృష్టిసారించారు. ఆ నెంబర్ కలిగిన వ్యక్తికి ఫోన్ చేసి మీ చరవాణికి బహుమానం వచ్చింది తీసుకువెళ్లాలని ఓ ప్రాంతానికి పిలిచారు. అలా వచ్చిన వ్యక్తిని తనకు వస్తున్న ఫోన్ ఎవరిదని విచారిస్తే ఓ మహిళ నుంచి అని తేలింది. ఆ మహిళను విచారిస్తే తనకు ప్రియుడు బహుమానంగా ఇచ్చాడని తెలిపింది. ఆ ప్రేమికుడు నిందితుల్లో ఒక వ్యక్తిగా పోలీసుల విచారణలో తేలింది.

ప్రియురాలు సమాచారం మేరకే.. పోలీసులు కొంతమందిని అనుమానించి వారిని అదుపులోకి తీసుకొని విచారించారు. వారిలో గుంటూరు శ్రీకృష్ణదేవరాయనగర్‌కు చెందిన ఫైజుల్లా, ఎస్‌కె అన్వర్, అంగళకుర్తి పుల్లయ్యలుగా తేలింది. ఈ ముగ్గురు నిందితులను పోలీసులు తమదైనశైలిలో విచారిస్తే నేరం తామే చేశామని ఒప్పుకున్నట్లు ఎస్పీ తెలిపారు. నిందితులు 19 ఏళ్లలోపు వారుకావడంతో అంత చిన్నవయసులో ఇంత తెలివిగా నేరాలు చేయడంపై విస్మయం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఈ ముగ్గురు నిందితులపై గతంలోను కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. వృద్ధుడిని బెదిరించి దోపిడీ చేసే సమయంలో ఉపయోగించిన ద్విచక్రవాహనంపై నల్లపాడు పరిధిలోనే తస్కరించి ఆ బైక్‌తో నేరాలు చేస్తున్నట్లు తేలిందన్నారు. సమావేశంలో ఏఎస్పీ సుబ్బరాయుడు, డీఎస్పీ శ్రీనివాసరావు, ఎస్సైలు రాంబాబు, అమీరాలు పాల్గొన్నారు.

రహదారుల నిర్మాణానికి భూసేకరణకు చర్యలు

రాజధాని రైతులతో ఏపీసీఆర్‌డీఏ కార్యశాల

వెంకటపాలెం (తుళ్ళూరు), న్యూస్‌టుడే: నవ్యాంధ్రప్రదేశ్ నూతన రాజధానిలో నగర సంస్థల సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయం అందించనుందని ఏపీసీఆర్‌డీఏ స్ట్రాటజీ డైరెక్టర్ జి. ఎస్. ఆర్. కె. శాస్త్రి పేర్కొన్నారు. తుళ్ళూరు మండలం వెంకటపాలెం గ్రామంలో బుధవారం ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు, రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులతో ఒక రోజు కార్యశాలను నిర్వహించారు. వెంకటపాలెం కాంపిటెంట్ అథారిటీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన సమావేశానికి ఏపీసీఆర్‌డీఏ ల్యాండ్ డైరెక్టరు బి. ఎల్. చెన్నకేశవరావు అధ్యక్షత వహించారు. స్ట్రాటజీ డైరెక్టర్ శాస్త్రి మాట్లాడుతూ అమరావతిలో నిర్మిస్తున్న 10 ప్రతిపాదిత రహదారుల నిర్మాణానికి రూ. 3,200 కోట్ల రుణాలను ప్రపంచ బ్యాంకు అందించేందుకు ముందుకు వచ్చిందన్నారు. రహదారులకు అవసరమైన భూమిని మూడు విధానాల్లో సేకరించనున్నట్లు తెలిపారు. రైతులు తమ సందేహాలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.

నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగంలో ఉపాధి



మాట్లాడుతున్న పీడీ హబీబ్‌బాషా

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగంలో ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించటంతో ఆయా సంస్థలతో కలిసి పని చేస్తున్నామని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టరు హబీబ్‌బాషా తెలిపారు. నగరంలోని జిల్లా సమాఖ్య కార్యాలయంలో బుధవారం ఉపాధి మేళా నిర్వహించారు. డాక్టరు రెడ్డీస్ ల్యాబరేటరీస్‌లో ఉద్యోగాలకు నిరుద్యోగ యువత హాజరయ్యారు. ఇంటర్వ్యూలు నిర్వహించి పలువురిని ఎంపిక చేశారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఏడాదికి రూ. 1. 45 లక్షలు వేతనం చెల్లిస్తారన్నారు. సమావేశంలో వెలుగు ఉద్యోగాల విభాగం జిల్లా మేనేజరు జి. నాగమల్లేశ్వరమ్మ, రెడ్డీస్ ల్యాబరేటరీస్ ప్రతినిధులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ పురస్కారాలు

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో ఈనెల 16వ తేదీ నుంచి 30 వరకు జరిగిన స్వచ్ఛ రైల్ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఉత్తమ సేవలందించినందుకు గుర్తింపుగా ముగ్గురు ఉద్యోగులకు పురస్కారాలు దక్కాయి. వీరిలో జి. కోటేశ్వరరావు(హెల్త్ ఇన్‌స్పెక్టరు), రామునాయుడు(కమర్షియల్ ఇన్‌స్పెక్టరు), ఉమామహేశ్వరరావు(ట్రాఫిక్ ఇన్‌స్పెక్టరు) ఉన్నారు. సికింద్రాబాద్‌లో బుధవారం సాయంత్రం జరిగిన ఓ కార్యక్రమంలో అదనపు జనరల్ మేనేజర్ జాన్ థామస్ వీరికి పురస్కారాలను అందజేశారు. అదేవిధంగా బృంద పురస్కారాల్లో మెడికల్, కమర్షియల్; ఆపరేటింగ్ విభాగాలకు మొదటి స్థానం, మెకానికల్, ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ విభాగాలకు ద్వితీయ స్థానం దక్కింది.

అగ్రిగోల్డు బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం



మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు

మాచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే : అగ్రిగోల్డు సంస్థ బాధితులకు చివరి రూపాయి వచ్చేవరకు అండగా ఉండి పోరాడుతామని కస్టమర్లు, ఏజెంట్ల సంక్షేమ సమితి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బాధితుల చైతన్యయాత్ర బుధవారం మాచర్లకు చేరుకుంది. యాత్ర వాహనానికి రాయవరం కూడలి స్థానిక నేతలు, అగ్రిగోల్డు బాధితులు స్వాగతం పలికారు. పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కోదండ రామాలయంలో జరిగిన సభలో ముప్పాళ్ల మాట్లాడారు. అగ్రిగోల్డు సంస్థకు గత సీఎంల నుంచి ప్రస్తుత సీఎం వరకు అప్పట్లో అండగా ఉన్నారని, వారిని చూసే సంస్థలో కొందరు డబ్బు దాచుకున్నారన్నారు. రోజుకూలి చేసే పేదలను నమ్మ బలికించి డబ్బులను డిపాజిట్ చేయించారన్నారు. ప్రస్తుత రాజకీయ నాయకుల్లో అధికార, ప్రతిపక్ష నేతలు బాధితుల తరపున న్యాయం చేసేందుకు ముందుకు రాలేదని చెప్పారు. అగ్రిగోల్డులో 13 లక్షల మంది వరకు పేదలు డబ్బును దాచుకున్నారని, వీరి పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ఎందరో గుండెపోటుకు గురై, ఆత్మహత్యలు చేసుకొని మరణించారన్నారు. బాధితులకు మనోధైర్యం కల్పించడంతో పాటు సమస్య పరిష్కారమయ్యే వరకు తాము అండగా ఉంటామని చెప్పారు. బాధితుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఇ. వి. నాయుడు, కార్యదర్శి తిరపత్య, జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ మాట్లాడారు. ఏరియా కార్యదర్శి చవ్వా బాలస్వామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో వెంకటేశ్వర్లు, మిద్దెపోగు బాబురావు పాల్గొన్నారు.

పొలం వివాదంలో ఘర్షణ.. పలువురికి గాయాలు



ఘర్షణ పడుతున్న ఇరువర్గాలు

గుండ్లపాడు (వెల్దుర్తి), న్యూస్‌టుడే : పొలం వివాదంలో రెండు వర్గాలు ఘర్షణకు పాల్పడి దాడులు చేసుకున్న సంఘటన మండల పరిధిలోని గుండ్లపాడులో బుధవారం జరిగింది. స్థానిక పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహిస్తుంచారు. ఇక్కడ రెండు వర్గాల వారు సర్వే నంబర్ 351లో ఉన్న 8. 48 ఎకరాల భూమి సాగు చేసుకుంటున్నారు. ఇందులో 95 సెంట్ల భూమిపై వివాదం కొన్నేళ్లుగా ఉంది. వారిలో ఒక వర్గానికి చెందిన వారు గురజాల ఆర్డీవో మురళికి ఫిర్యాదు చేశారు. ఈ భూమిని మరొక వర్గానికి చెందిన వారు నాలుగు తరాలుగా సాగు చేసుకుంటున్నారని, గురజాల ఆర్డీవో పరిష్కారం చూపమని వెల్దుర్తి తహశీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు. అది బుధవారం గ్రామసభలో పరిష్కారానికి వచ్చింది. ఆయన పరిష్కారం చేస్తుండగానే ఇరువర్గాలు ఆ భూమి తమదే అంటూ అక్కడికి వెళ్లి వాగ్వాదానికి దిగారు. మాటా మాటా పెరిగి ఒకరిపై ఒకరు కర్రలు, ఇటుక రాళ్లతో దాడి చేసుకునే స్థాయికి వెళ్లింది. ఈ ఘర్షణలో ఒకరి తలకు గాయమైంది. ఈ దాడుల నేపథ్యంలో రెండు వర్గాలు ఒకరిపై ఒకరు వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకున్నారు. దీనిపై విచారించి చర్యలు తీసుకుంటామని వెల్దుర్తి ఎస్సై గల్లా రవికృష్ణ తెలిపారు.